సమావేశము – IV
వాల్యూం – I
నెం. 3

వెల : రూ. 60–00
17 డిసెంబర్, 2024
మంగళవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

I. సభా సమక్షంలో పెట్టే పత్రం ... 01

II. సభా సమక్షంలో ఉంచే పత్రం ... 01

III. ప్రశ్నోత్తరాలు ... 01

IV. ప్రభుత్వ బిల్లులు : ... 46

1. 2024, తెలంగాణ యువ భారత వ్యాయామ విద్య మరియు క్రీడా విశ్వవిద్యాలయ బిల్లు (2024 సం.పు. ఎల్.ఎ.బిల్లు నెం. 9)– పరిశీలన మరియు ఆమోదం.

2. 2024, తెలంగాణ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు (2024 సం.పు. ఎల్.ఎ.బిల్లు నెం. 10) – పరిశీలన మరియు ఆమోదం.

3. 2024, తెలంగాణ వస్తువుల మరియు సేవల పన్ను (సవరణ) బిల్లు – ప్రవేశపెట్టుట, పరిశీలన మరియు ఆమోదం.

V. స్వల్పకాలిక చర్చ : ... 50

"తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక విధానం" పై స్వల్పకాలిక చర్చ కొనసాగింపు

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎన్.ప్రసన్నకుమారి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎన్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె.వినోద్‌కుమార్ శ్రీమతి బి. ప్రమీల శ్రీ ఆర్.రమణయ్య శ్రీ సిహెచ్.నాగరాజు శ్రీ పి.వెంకటేశం శ్రీ మహమ్మద్ హమీదుద్దీన్ శ్రీ పి.వి.సునీల్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వరరెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(నాలుగవ సమావేశం – మూడవ రోజు)

మంగళవారము, డిసెంబర్ 17, 2024

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(బీ.ఆర్.ఎస్ సభ్యులు నల్ల రంగు చొక్కాలు ధరించి సభకు వచ్చారు. సభ ప్రారంభం అయిన వెంటనే రైతులకు బేడీలా – సిగ్గు సిగ్గు., ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం – లాఠీ రాజ్యం లూటీ రాజ్యం అంటూ సభ్యులు తమ తమ స్థానాల నుంచి నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్:- ఇది మంచి సాంప్రదాయం కాదు, మీరంతా సీనియర్ సభ్యులు, కూర్చుని సభకు సహకరించండి ప్లీజ్.

శ్రీ టి. హరీష్ రావు:- మిమ్మల్ని గౌరవిస్తాం సార్.

MR.SPEAKER:- All the papers are deemed to have been placed /laid on the Table of the House.

PAPER PLACED ON THE TABLE

"A copy of the '**Report on the 'Decisions of the Business Advisory Committee'** taken at its meeting held on 16th December, 2024."

PAPER LAID ON THE TABLE

"A copy of **the 7th Annual Report of the Telangana Trade Promotion Corporation Limited (TGTPC) (Formerly TSTPC Ltd.), for the year, 2020-21,** as required under Section 395 (1) (b) of the Companies Act, 2013."

ANNOUNCEMENT

MR.SPEAKER:- I am to announce to the House that the following Bills will be taken up for consideration and passing by the Assembly today the 17th December, 2024 and the Amendments to the Bills will be received up to 11:30 A.M. today.

"The Young India Physical Education and Sports University of Telangana Bill, 2024."

"The Telangana Universities (Amendment) Bill, 2024."

Now, we will take up the Question Hour.

ప్రశ్న సంఖ్య. 422 (11)

రాష్ట్రంలో నూతన రెవెన్యూ డివిజన్లు

శ్రీ బీర్ల ఐలయ్య:- గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ఏవేని కొత్త రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా; అయితే, ఎన్ని రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయడమవుతున్నది;

ఆ) ఆలేరు నియోజకవర్గానికి కొత్త రెవెన్యూ డివిజన్ ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఇ)అయితే, ఎప్పటిలోగా ఏర్పాటు చేయడమవుతుంది ?

గౌరవ రెవెన్యూ మరియు గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖామాత్యులు (శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి):- (అ) అవునండీ. ప్రతిపాదించిన కొత్త రెవెన్యూ డివిజన్ల మొత్తం సంఖ్య -11, జారీచేసిన ప్రాథమిక ప్రకటన -04, ప్రభుత్వానికి అందిన ప్రతిపాదన పరిశీలనలో ఉన్నది - 01, జిల్లా కలెక్టరు నుంచి అందిన ప్రతిపాదన - 06.

ఆ & ఇ) అవునండీ, పరిశీలనలో ఉంది.

శ్రీ బీర్ల ఐలయ్య:- అధ్యక్షా, రెవెన్యూ డివిజన్ల మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మన రాష్ట్రంలో 42 రెవెన్యూ డివిజన్లు ఏర్పడినప్పుడు గత ప్రభుత్వం వాటిని 76 రెవెన్యూ డివిజన్లకు పెంచింది కానీ, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు శాస్త్రీయబద్ధంగా జరగలేదు. జనాభా విస్తీర్ణం, పరిపాలనా సౌలభ్యం కోసం రెవెన్యూ డివిజన్లు ఏర్పడాలి. కానీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్త డివిజన్లు, కొత్త మండలాలు రైతులకు ఇబ్బంది కలిగించిన పరిస్థితులు ఉన్నాయి. చాలా చోట్ల రెవెన్యూ డివిజన్ల సమస్యలు, ధరణి సమస్యల వల్ల భూ సమస్యలు ఎక్కువగా తలెత్తాయి. అందుకోసమే అన్ని చోట్ల రెవెన్యూ డివిజన్లు కావాలని డిమాండ్ ఉంది అధ్యక్షా.

కొత్త డివిజన్లు ఏర్పడితే రైతులకు, ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు వస్తాయి. ప్రస్తుతం ఉన్నటువంటి రెవెన్యూ డివిజన్లు సుమారు 50 నుంచి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. రైతులు, ప్రజలు ఆర్.డి.ఓ ఆఫీసులకు పోవాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. మా యాదాద్రి భువనగిరి జిల్లాలో 15 మండలాలు ఉన్నాయి. 15 మండలాలకు గానూ రెండే రెండు డివిజన్లు ఉన్నాయి.

గత 20 సంవత్సరాలుగా మా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా మార్చాలని ఎన్నో పోరాటాలు, ఎన్నో ఉద్యమాలు చేసినా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా చేయడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడన్నా మన ప్రజాపాలన గౌరవ ముఖ్యమంత్రి చొరవతో, మా రెవెన్యూ శాఖ మాత్యులు మా పెద్దన్న పొంగులేటి శ్రీనన్న గారి ఆధ్వర్యంలో ఆలేరును రెవెన్యూ డివిజన్ చేయాలి అధ్యక్షా. ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తే ఎనిమిది మండలాలకు పరిపాలన సౌలభ్యంగానీ, అక్కడ వున్నటువంటి భూ సమస్యలు గానీ పరిష్కారం అవుతాయి.

అదేవిధంగా గతంలో కొన్ని మండలాలు ఏర్పాటుచేసినప్పటికీ అక్కడ స్థానికంగా ఉన్నటువంటి అన్ని గ్రామాలను పరిగణనలోనికి తీసుకోకుండా 30,40 కిలోమీటర్లు దూరంలో ఉన్న గ్రామాలను మండలాలను కలిపి దగ్గరున్న గ్రామాలను తీసి మండలాలుగా ఏర్పాటు చేశారు. ఉదాహరణకు మోటకొండూరు మండలంలో దాని పక్కనే ఉన్న నాలుగైదు గ్రామాలను కలపకుండా 30 కిలోమీటర్లు దూరంలో ఉన్న మండలాలలో కలపడంతో ఆ మండలాలకు ఇబ్బంది వచ్చింది అధ్యక్షా.

గత 20 సంవత్సరాలుగా రాజాపేట పెద్ద మండలం, దాంట్లో రఘునాథపురంకి మండలంగా చేయడానికి కావలసిన అన్ని అర్హతలు ఉన్నా కానీ ఆ రఘునాథపురాన్ని మండలంగా ఏర్పాటు చేయలేదు అధ్యక్షా. ఇప్పుడున్న మన ప్రజాప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి సహకారం, ఇక్కడ రెవెన్యూ మంత్రి సహకారంతోటి రాజపేటలోని రఘునాథపురాన్ని మండలంగా చేస్తే అక్కడ పరిపాలనా సౌలభ్యం కూడా సులువుగా జరుగుతుంది అధ్యక్షా.

ఈ రెవెన్యూ డివిజన్లు చాలా అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఇప్పుడు మన ప్రభుత్వంలోనైనా కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసి అక్కడ ప్రజలకు, రైతులకు లబ్ధి జరిగేలా ఉండాలి. ఎక్కువగా భూ సమస్యలు, ధరణి సమస్యలు ఉన్నాయి. ఆ ధరణి సమస్యల వల్ల రోజూ రైతులు ఇక్కడ ఆర్.డి.ఓ ఆఫీసులకు తిరగాల్సి వస్తుంది. ఈ ధరణి పోర్టల్‌ను భూమాతగా చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రెవెన్యూ మంత్రిగారు కూడా చొరవ చూపి ఈ ధరణి సమస్యలకు తొందరలోనే

చరమగీతం పాడినందుకు కూడా ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా చేయాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తూ, అదేవిధంగా రాజపేటలోని రఘునాథపురాన్ని మండలంగా చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా. ధన్యవాదాలు.

10.10 ఉ. శ్రీ వాకిటి శ్రీహరి:- ధన్యవాదాలు అధ్యక్షా. రాష్ట్రంలో నూతన రెవెన్యూ డివిజన్ల గురించి ప్రశ్నోత్తరాల సమయంలో నాకు అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. వాస్తవంగా చెప్పాలంటే రాష్ట్రంలో అనేక చోట్ల, ముఖ్యంగా మా నియోజకవర్గమైన మక్తల్‌లో అస్తవ్యస్తంగా ఉంది పరిస్థితి. సగం నియోజకవర్గాన్ని వనపర్తి జిల్లాలో కలిపితే, మరో సగం నియోజకవర్గాన్ని నారాయణ్‌పేట జిల్లాలో ఉంచారు. గత కొన్ని సంవత్సరాల నుండి స్పష్టంగా మక్తల్ నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్‌గా చేద్దామని, చేస్తామని గతంలో ఎన్నికల సమయంలో ప్రతి మీటింగ్‌లో మాటిచ్చారు. అదే మాదిరిగా వనపర్తి జిల్లాలో ఉండే ఆత్మకూరుని కూడా రెవెన్యూ డివిజన్ చేస్తామని గతంలో ఎన్నికల సందర్భంగా మాటిచ్చారు కాని ఎక్కడా కూడా దాని ఊసే లేదు. ఈ రెండు రెవెన్యూ డివిజన్లు మక్తల్ నియోజకవర్గంలో రెండు జిల్లాల్లో ఉన్నాయి కాబట్టి మాకు రెవెన్యూ డివిజన్ల అనివార్యం అధ్యక్షా. నారాయణ్‌పేట జిల్లా చేసేటప్పుడే దాంతోపాటు మక్తల్ రెవెన్యూ డివిజన్ చెయమని ఎన్నో ప్రతిపాదనలు పంపి, రాస్తా రోకోలు చేసినా కూడా, నిరసన కార్యక్రమాలు చేపట్టినా కూడా చేయలేదు. ఇక్కడ మక్తల్‌లోగాని, ఆత్మకూరులోగాని వంద,వంద రోజులకు పైబడి నిరాహార దీక్షలు కూడా చేశారు. రెవెన్యూ డివిజన్ల ప్రతిపాదన ఎలక్షన్లలో ఓటుగా మార్చుకోవడానికి మాత్రమే ఉపయోగించుకున్నారు తప్ప రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటుచేసి, ఆ ప్రాంత ప్రజల అవసరాలు తీరుద్దామనే ఆలోచన రాలేదు కాబట్టి, ఇప్పుడైనా మన ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా ఉన్న రెవెన్యూ డివిజన్లుగాని, మండలాలుగాని సరిదిద్దాలి.

మా దగ్గర ఐదువేల జనాభా కలిగి ఉన్న మండలాలు ఉన్నాయి. 45 వేల జనాభాకి కూడా ఒక మండలం ఉన్నది. ఇలా కాకుండా రెవెన్యూ డివిజన్లు చేసేటప్పుడు నారాయణ్‌పేట జిల్లాలో ఉన్న మక్తల్‌ని, అదే మాదిరిగా వనపర్తి జిల్లాలో ఉన్న ఆత్మకూరుని రెవెన్యూ డివిజన్లుగా చేయాలని, ఈ దిశగా మన ప్రభుత్వం ముందుకు పోవాలని నా తరఫునుండి హృదయపూర్వకంగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను, ధన్యవాదాలు.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. నిన్న తమరు అవకాశం ఇస్తామన్నారు, నేను కూడా చాలాసార్లు అడిగాను. ఎందుకంటే సర్పంచులకు సంబంధించిన బిల్స్ పెద్ద ఇష్యూ ఉంది. దాని పైన మాట్లాడే అవకాశం నాకివ్వండి అంటే ఇవ్వలేదు. కాబట్టి నేను అనేది ఏమంటే మా నియోజకవర్గానికి సంబంధించి కొన్ని సమస్యలు వస్తుంటాయి. ఇక్కడ కొశ్చెన్ వేసినప్పుడు, చర్చ సందర్భంగా గాని మేము హ్యాండ్ రైజ్ చేసినప్పుడు వాళ్లకి ఎట్లయితే అవకాశం కల్పిస్తున్నారో మాకు కూడా అటువంటి అవకాశం కల్పించమని కోరుతున్నాము. ఎందుకంటే అందరం కూడా ఈ సభకు గౌరవ సభ్యులమే. కాబట్టి ప్రతిపక్షమయినా, అధికార పార్టీ అయినా, రూల్ ఉండాలని మాత్రమే నేను అడుగుతా ఉన్నా.

మిస్టర్ స్పీకర్:- ఈ ఛైర్ ఎవరికి పర్మిషనిస్తే వాళ్లు మాట్లాడాలి. ఇప్పుడు మీకు ఇవ్వడానికి కారణం ఏందంటే ప్రశ్నకి సంబంధించి మీరు అడుగుతారని. మీరు ఉపన్యాసం మొదలుపెడుతున్నారు.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి:- అలాగే అడుగుతాను అధ్యక్షా. కొత్త రెవెన్యూ డివిజన్లకి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నదేమిటంటే కొత్త రెవెన్యూ డివిజన్లు వద్దు, కొత్త మండలాలు వద్దు, కొత్త జిల్లాలు వద్దు, తీసేస్తున్నామంటున్నారు. మరి వాళ్లకి సంబంధించిన సభ్యులే కొత్త డివిజన్ల గురించి అడుగుతా ఉన్నారు. అలా ఇచ్చేదుంటే మా జిల్లాకి కూడా కొన్ని ఉన్నాయి. వాటిని కూడా ప్రతిపాదిస్తావని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(గౌరవ రెవెన్యూ శాఖామాత్యులు) శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి:- అధ్యక్షా, తమరి ద్వారా సహచర ఎమ్మెల్యే ఐలయ్యగారికి, ఏదైతే ఇందాక తమరికి వివరించిన దాంట్లో

ప్రభుత్వానికి అందిన ప్రతిపాదనల్లో పరిశీలనలో ఆలేరుకి సంబంధించినది కూడా ఉన్నది. తప్పకుండా, వీలైనంత తొందరలో దాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పాజిటివ్‌గా నిర్ణయం తీసుకుంటుంది. అదేరకంగా ఐలయ్యగారు ఒక మండలం గురించి కూడా అడిగారు. దాన్నికూడా కలెక్టర్‌గారి దగ్గర నుండి ఫీజిబిలిటీ రిపోర్టు తెప్పిస్తాం, దానిని కూడా పూర్తిగా పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

అదేరకంగా మరొక శాసనసభ్యుడు, మిత్రులు వాకిటి శ్రీహరిగారు అడిగినట్లు మక్తల్, ఆత్మకూరుకి సంబంధించి వారు రెవెన్యూ డివిజన్ కావాలని అడగడం జరిగింది. తప్పకుండా గౌరవ కలెక్టర్‌గారికి ఆదేశాలిచ్చి, ఫీజిబిలిటి ఏమిటో ఒకసారి వెరిఫికేషన్ చేసిన తరువాత, ఫీజిబిలిటి ఉంటే కనుక తప్పకుండా దానిని పరిశీలించడం జరుగుతుంది.

ఇందాక సోదరీమణి చెప్పారు జిల్లాలేవో మారుస్తామనో, కొన్ని జిల్లాలను తీసివేస్తామని. ఏదైతే గోబెల్స్ ప్రచారం జరుగుతుందో, దాని గురించి నిన్న పెద్దల సభలో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. మళ్లీ ఈ సభలో కూడా గౌరవ సభ్యులందరికి ప్రభుత్వ పక్షాన చెప్పదలచుకున్నది ఏమిటంటే ఏ జిల్లాని ఈ ప్రభుత్వం తీసేయాలని గాని, కొత్తగా ఏదో ఒక జిల్లాను ఇవ్వాలని గాని ఈ ప్రభుత్వానికి లేదు. ఉన్న జిల్లాలలో ఏ ఒక్కదానిని కూడా తీసివేసే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు ఉన్న 33 జిల్లాలు కానివ్వండి, 621 మండలాలు కానివ్వండి, 76 డివిజన్లు కానివ్వండి అవన్నీ కూడా as it isగా కంటిన్యూ అవుతాయి. రాష్ట్రంలో ఉండే ప్రజలుగాని, ప్రజా ప్రతినిధులు గాని ఈ డివిజన్ తీసేస్తున్నామనో, ఆ మండలం తీసేస్తున్నామనో, ఈ జిల్లా మారుస్తున్నామనో ఏవైతే అపోహలున్నాయో ఆ అపోహలకి ఫుల్‌స్టాప్ పెట్టాలని ఈ శాసనసభ ద్వారా యావత్ తెలంగాణ ప్రజలకి, అదే రకంగా ప్రజా ప్రతినిధులకి రాష్ట్ర ప్రభుత్వం తరఫున చెబుతున్నాను అధ్యక్షా.

అదే రకంగా ఇందాక చెప్పినట్లు ఏవైతే 11 రెవెన్యూ డివిజన్స్‌కి సంబంధించిన ప్రపోజల్స్ వివిధ స్థాయిల్లో ఉన్నాయో వాటిని కూడా ఫీజిబిలిటిని బట్టి, ఇప్పటికే నాలుగింటికి ప్రాథమికంగా నోటిఫికేషన్ ఇచ్చాము, ఒకటి కలెక్టర్‌గారి దగ్గర నుండి రిపోర్టు కూడా వచ్చింది, మిగిలిన ఆరు కూడా కలెక్టర్‌గారి పరిధిలో పరిశీలనలో ఉన్నాయి. వాటి మీద కూడా తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న నెం. 477. డెప్యూటీ సి.ఎం.గారు ఇంకా రాలేదు.

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) మీకు అధికారం ఉన్నది, వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి. మంత్రి అయినా, సభ్యుడైనా సభకు సమానమే. అలా రాకపోవడమేంది అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్:- తప్పకుండా వస్తారు, చెబుతాను. రాగానే తీసుకుంటారు.

(సభను వాయిదా వేసి, గౌరవ ఉప ముఖ్యమంత్రిని పిలిపించాలంటూ బీఆర్ఎస్ పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

హరీష్‌రావు గారూ, ప్రతిదానికి మీరు ఈ విధంగా చేయకండి. వారిని పిలిపిస్తున్నా. మీరు కూర్చోండి.

శ్రీ పొన్నం ప్రభాకర్:- (గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు) అధ్యక్షా, గౌరవ సభ్యులకి వినవి చేస్తున్నా. ఉద్దేశపూర్వకంగా చేసేది కాదు. గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయలేదు. వారు దారిలో ఉన్నారు, వస్తారు, తప్పకుండా మీకు జవాబు చెబుతారు. ఇంత చిన్న విషయానికి మీరు సీరియస్ కానవసరం లేదు. రెండు నిమిషాల కోసం మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేయడం మంచిది కాదు.

(ఈ తరుణంలో గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టివిక్రమార్క సభలోకి ప్రవేశించడం జరిగింది)

10.20 ఉ. **మిస్టర్ స్పీకర్**:- ప్రశ్న నెం. 477(12)

ప్రశ్న నెం. 477(12)

రాష్ట్రంలో ఎఫ్.ఆర్.బి.ఎమ్ మరియు ఎఫ్.ఆర్.బి.ఎమ్ క్రిందికి రాని రుణాల స్థితి

సర్వశ్రీ తన్నీరు హరీష్‌రావు, డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, కె.పి.వివేకానంద్,కల్వకుంట్ల సంజయ్, మర్రి రాజశేఖర్ రెడ్డి:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖలు) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 2023 డిసెంబర్ 7వ తేదీ నుండి ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాలకు ఇచ్చిన గ్యారెంటీలేమిటి, ఇప్పటి వరకు డ్రా చేసిన మొత్తం ఎంత; ఆ వివరాలేమిటి;

ఆ) 2023 నుండి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన రుణాలు, ఎఫ్ఆర్‌బిఎం యేతర రుణాల పరిమాణం ఎంత ; ఆ వివరాలేమిటి;

ఇ) ప్రభుత్వం గ్యారెంటి ఇచ్చిన ఎఫ్ఆర్‌బిఎం యేతర రుణాల పరిమాణం ఎంత ;

ఈ) ప్రభుత్వ గారెంటి లేకుండా ప్రభుత్వరంగ సంస్థలు తీసుకున్న రుణాలు మొత్తం ఎంత;

ఉ) ఆ వివరాలేమిటి ?

గౌరవఉప ముఖ్యమంత్రి-(ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖలు) (శ్రీ మల్లు భట్టి విక్రమార్క):-

అధ్యక్షా, 2023 డిసెంబర్ 7వ తేదీ నుండి ఇప్పటి వరకు ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాలకు ఇచ్చిన గ్యారెంటీలు ఏమిటని వారు అడిగిన ప్రశ్నలకు నేను నిర్దిష్టమైన సమాధానాలు మీ ద్వారా సభకు, ఈ రాష్ట్రానికి కూడా తెలియజెప్పాలనుకుంటున్నాను.

అ) 2024 నవంబరు వరకు

గ్యారెంటి ఇచ్చినవి	–	రూ.51,277.71 కోట్లు.
డ్రా చేసిన మొత్తం	–	రూ.51,891.44 కోట్లు.

ఆ) 2024 నవంబరు వరకు

1) 2023 డిసెంబరు నుండి 2024 నవంబరు 30 వరకు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బిఎం రుణాలు	–	రూ.52,118 కోట్లు
2) 2023 డిసెంబరు నుండి 2024 నవంబరు 30 వరకు కార్పొరేషన్లు/ఎస్‌పివిలు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బిఎం యేతర రుణాలు	–	రూ. 61,991.14 కోట్లు
ఇ) 2024 నవంబరు 30 వరకు ఎఫ్ఆర్‌బిఎం యేతర రుణాలు	–	రూ.51,277.71 కోట్లు
ఈ) 2024 నవంబరు 30 వరకు	–	రూ.10,099.70 కోట్లు

ఉ) పై విధంగా.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు శ్రీ టి. హరీష్ రావు గారు

శ్రీ టి. హరీష్ రావు:- స్పీకర్ సార్, నేను 21 సంవత్సరాల నుండి ఈ సభలో ఉన్నాను. మంత్రిగా పని చేశాను. ప్రతిపక్ష సభ్యుడిగా కూడా పని చేసాను. నా 21 సంవత్సరాల్లో ప్రశ్న మీరు చదివినప్పుడు మంత్రిగారు సీటులో లేనటువంటి మొదటి సందర్భం ఈరోజు 21 సంవత్సరాల చరిత్రలో చూసాను. కొన్ని సందర్భాల్లో ఏమైనా, ప్రత్యేక కారణం వల్ల సభ్యుడు రాకపోతే, మంత్రిగారికి ఏదన్నా అర్జంట్ ఉంటే సమాచారాన్ని అందించి ప్రశ్నను పోస్ట్‌పోన్ చేసి తరువాత తీసుకుంటారు. But, when the Hon'ble Speaker calls.. తప్పకుండా మినిస్టర్ గారు అక్కడ ఉన్న సందర్భం ఉంది. అయినా సభ గౌరవాన్ని, హుందాతనాన్ని దృష్టిలో పెట్టుకొని నేను వదిలేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు గౌరవనీయులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారు నేను అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. రాష్ట్రప్రభుత్వం ఎఫ్ఆర్‌బిఎమ్ క్రింద

తీసుకున్న అప్పులు రూ. 51,277 కోట్లు అని చెప్పారు. ఈ రోజు ఉదయం నేను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి నెట్ ద్వారా రిపోర్ట్ తీసుకోవడం జరిగింది. ఈరోజుతో కలిపితే ఇంకో రూ.3 వేల కోట్లు పెరిగింది. ఇంతకుముందే 3 మరియు 5 వతేదీలలో తీసుకోవడం జరిగింది. మొత్తం కలిపితే ఇంకో వెయ్యి పెరిగింది. దాదాపు రూ.55,277 కోట్లను ఎఫ్ఆర్బిఎమ్ క్రింద తీసుకున్నారు. కార్పొరేషన్ గ్యారంటీల క్రింద రూ.61,991 కోట్లు తీసుకున్నారు. రూ.10,099 కోట్లను గ్యారెంటీ లేకుండా తీసుకున్నారు. మొత్తంగా కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో చేసిన అప్పు ఎంత అంటే రూ.1,27,208 కోట్లు తీసుకోవడం జరిగింది. ఒక్క ఏడాదిలో మీరు చేసిన అప్పు రూ.1,27,208 కోట్లు చేశారు. 5 సంవత్సరాలకు లెక్క కడితే ఎంత అవుతుందంటే రూ.6,36,040 కోట్లు చేయబోయే అప్పుగా దీనిని బట్టి మనకు స్పష్టంగా కనపడుతుంది.

ఇకపోతే ఈ మధ్య కాలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెట్టిన వైట్ పేపర్ బుక్‌ను కూడా తీసుకొచ్చాను (సభలో చూపుతూ). అదే విధంగా భట్టి విక్రమార్క గారు సభలో పెట్టిన పేపర్. దీని ఆధారంగా గత బడ్జెట్ సమావేశాల్లో కూడా చాలా స్పష్టంగా చెప్పాను. మీరు గతంలో బీఆర్ఎస్‌పార్టీ పది ఏండ్ల కాలంలో ఆరు లక్షల డెబ్భై ఒక్క కోట్లు అని ఒకరు, ఏడు లక్షల కోట్లు అని ఒకరంటారు, ఏడు లక్షల పదకొండు కోట్లు అని ఒకరు, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. I challenge in this House ఒకరోజు స్పెషల్‌గా డిబేట్ పెడతారా పెట్టండి. లేదా ఆడిటర్లను పిలిచి పెడతారా, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారిని పిలుస్తారా పిలవండి. I want to prove పది సంవత్సరాల బీఆర్ఎస్‌కాలంలో జరిగిన అప్పు మొత్తం కేవలం రూ. 4,17,496 కోట్లు మాత్రమే. కానీ, దీనిని గోరంతలు కొండంతలు చేసి గోబెల్స్ ప్రచారం చేసే ప్రయత్నాన్ని ఈ సభ ద్వారా నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

గతంలో గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు చెప్పారు. ఎన్నికల ముందు ఆదాయాన్ని సమకూర్చడంలో కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉంది, హామీలన్నింటిని నెరవేర్చడం మాకు పెద్ద సమస్యే కాదని ఎన్నికల ముందు చెప్పారు. వీడియో కూడా ఉంది కావాలంటే పంపిస్తాను. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాది అయ్యింది. హామీలు ఎప్పుడు అమలు చేస్తారంటే అప్పుల పేరు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒక అబద్ధాన్ని వంద సార్లు చెబితే నిజమవుతుంది అనే విధంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. అందుకే ఈ శాసనసభ వేదికగా సభ్యులకు, రాష్ట్రప్రజలకు కూడా ఈ ఏడు లక్షల కోట్ల అప్పు అని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారం తప్పు అని తెలియజేయదలుచుకున్నాను. అధ్యక్షా, ఆర్‌బిఐ కంటే గొప్ప వాళ్లు అయితే ఉండరు. రూ.4,17,496 కోట్లలో కూడా పది సంవత్సరాల బీఆర్ఎస్‌పాలనలో నాలుగైదు ప్రత్యేకమైన విషయాలున్నాయి. రెండు వరుస కరోనా సంవత్సరాలు రావడం వల్ల దేశం యొక్క ఎకానామీ మొత్తం అతలాకుతలమయ్యిందని, మీరు రాష్ట్రాలు 1.75 శాతం అదనంగా అప్పులు తీసుకోండి. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ చేయండని కేంద్ర ప్రభుత్వం చెప్పడం వల్ల మనం తీసుకున్న అప్పులు కూడా ఉన్నాయి. ఇవే కాకుండా ఉదయ్ స్కీమ్ ద్వారా Sir, let me complete. తరువాత వారిని చెప్పమనండి. Sir, let me complete.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- స్పీకర్ సార్, హరీష్‌రావుగారు సభలో చాలా సంవత్సరాల నుండి ఉన్నారని చెబుతున్నారు. వారికి అన్ని నిబంధనలు తెలుసు. ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నలు అడిగితే సమాధానాలు చెబుతాము. ప్రశ్ననే ఉంటుంది కానీ, వారు షార్ట్ డిస్కషన్ లాగా ఉపన్యాసం చెప్పుకుంటూ పోతున్నారు. మరి వారికి అనుభవం లేకనా, కావాలని సభను తప్పు దోవ పట్టించే ప్రయత్నమా? ఈ అప్పుల పైన తప్పు దోవ పట్టిస్తున్నారు, గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, ఏదన్నా ఉంటే చర్చ పెట్టండని మీరు అడిగారు. ఎస్. మేము రాగానే మీరు చేసిన తప్పులన్నింటిపై చర్చ ఉండాలని సభలో వైట్ పేపర్ పెట్టాము. మళ్లీ కావాలని అడుగుతుంటే మాకేం అభ్యంతరం లేదు. మేము పూర్తిగా ఈ సభకు, రాష్ట్ర ప్రజలకు వాస్తవాలన్ని

తెలియాలనే ఆలోచనతో స్పష్టంగా, ట్రాన్స్‌పరెంట్‌గా ఉన్న ప్రభుత్వం ఇది. ఏది దాచుకోనే ప్రయత్నం చేయలేదు మీలాగా. మీరు ఒకవేళ చర్చ పెడదామంటే ఫైన్. షార్ట్ డిస్కషన్‌కు మేము సిద్ధము. మీరు గౌరవ సభాపతికి ఏ ఫామ్‌లో ఇస్తారో ఇవ్వండి, వారి అనుమతితో వారు సమయం ఇస్తే మేము డిబెట్స్‌కు సిద్ధంగా ఉంటాము. అంతేగానీ ప్రశ్నలన్ని వదిలిపెట్టి పాత కథలు చెప్పుకుంటూ, వారి చరిత్ర అంతా చెప్పుకోవడానికి ప్రయత్నం చేస్తే మేము వినడానికి సిద్ధంగా లేము, ప్రశ్నోత్తరాల సమయం వృధా చేయవద్దని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- రెండు విషయాలు సార్. ఎవరు భుజాలు తడుముకున్నారో స్పష్టంగా అర్థమయ్యింది. ప్రజలైతే చూస్తున్నారు. గౌరవ డెప్యూటీ చీఫ్ మినిస్టర్ గారి సవాలును నేను స్వీకరిస్తున్నాను. ఇప్పటికే బీఆర్ఎస్‌పార్టీ తరఫున ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడం జరిగింది. We have already given the privilege Motion on the Hon'ble Deputy Chief Minster and that privilege Motion is pending.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సభను మళ్లీ తప్పుదోవ పట్టిస్తున్నారు. లేస్తే సత్యదూరమైన మాటలు మాట్లాడడం తప్ప వాస్తవాలు మాట్లాడితే తల పగిలిపోతుందనే శాపం ఉందేమో అధ్యక్షా వీరికి. అస్సలు వాస్తవాలు మాట్లాడరు, అన్ని సత్యదూరమైన మాటలే మాట్లాడుతారు. ఏంది ప్రివిలేజ్ మోషన్? మీరా ప్రివిలేజ్ మోషన్ ఇచ్చేది? అధ్యక్షా, వీరు ప్రివిలేజ్ మోషన్ ఇస్తారా, సభ నియమాల గురించి, దేనికి ప్రివిలేజ్ మోషన్ అధ్యక్షా, దేనికి? నేను నిన్న చూపించాను. రూల్స్ బుక్‌ను వారి హయాంలోనే తయారు చేసిందే. పాత రూల్స్ బుక్ అన్నింటిని కూడా మార్చివేసి వాళ్లకు అనుకూలంగా ఉండేటట్లుగా రూల్స్‌బుక్‌ను తయారు చేసి దానిని సభలో పెట్టి....., ఆ రూల్స్ బుక్‌లో ఏం చూపించారు అధ్యక్షా. స్పష్టంగా ప్లకార్డు తీసుకొని రావద్దు, స్లోగన్స్ ఇవ్వవద్దు, పొరపాటున అట్లా చేస్తే వారి మీద చర్యలు తీసుకోవాలని స్పష్టంగా రూల్స్ బుక్‌లో పెట్టి, నిన్న వారు చేసిందేమిటి అధ్యక్షా? ఏం చేశారు మీరు? సభలో మీరు గానీ, మీ నాయకుడు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న కె.చంద్రశేఖర్ రావు గారు సభలో చెప్పినటువంటి ఏ ఒక్క అంశానైనా అమలు చేశారా అధ్యక్షా? సభ నిబంధనలను పూర్తిగా ఉల్లంఘించారు వాళ్లు. హౌస్ ప్రివిలేజ్ మొత్తాన్ని పక్కదోవ పట్టించింది వాళ్లు. ఒకటి కాదు, రెండు కాదు, మూడెకరాల భూమిని బరాబర్‌గా దళిత గిరిజనులకు ఇస్తామని చెప్పారు. ఇచ్చారా వాళ్లు? ఈ సభలోనేగా చెప్పింది వాళ్లు. ఈ సభలోనేగా అధ్యక్షా, చెప్పింది. డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పారు, ఇచ్చారా? ఉద్యోగాల ఖాళీలన్నీ బరాబర్ పూర్తి చేస్తామన్నారు? చేశారా? రెండు భిన్నమైన డైలాగ్స్ నేను వినిపించగలను అధ్యక్షా. బరాబర్ ఉద్యోగాలు ఇస్తామన్నారు ఒకటి. ప్రభుత్వంలో యాడున్నాయి ఉద్యోగాలు? ఎక్కడ నుండి తీసుకొని ఇస్తారని అడిగింది ఇక్కడ నుంచే. సభ నిబంధనలు, నియమాల గురించి, ప్రివిలేజెస్ గురించి వారు మాట్లాడితే ఎట్లా అధ్యక్షా.

10.30 ఉ. వారు ఏమన్నారంటే, నేను ప్రివిలేజ్ ఇచ్చానట. ఎందుకు? సభ జరిగేటప్పుడు సభలో ప్రభుత్వాలకు సంబంధించిన అంశాలన్నీ బయట మాట్లాడకూడదు కదా? మీరు ఎట్లా మాట్లాడతారు.., ఏం అధ్యక్షా నేను మాట్లాడింది ఏంటి? మీరు తప్పుడు సమాచారం ఇచ్చి రాష్ట్రానికి అప్పుల పాలు చేస్తుంటే, ఆ అప్పులకు సంబంధించి ప్రజలకు తెలియాలని చెప్పి రూ.7లక్షల 11 వేల కోట్ల పై చిలుకు అప్పుల లెక్కల గురించి బరాబర్‌గా చెప్తూ, ఆ అప్పులను తీర్చే క్రమంలో మీరు చేసిన రూ.66 వేల కోట్ల అప్పులను మేము తీర్చామని చెప్తూ, అలాగే రైతులకు ఇంకొక రూ.21 వేల కోట్ల రుణమాఫీ క్రింద అప్పు ఇచ్చామని అన్నప్పుడు ఒక జర్నలిస్టు అడిగాడు. అయ్యా! భూములున్న రైతులందరికీ ఇస్తున్నారు బాగానే ఉంది, భూమిలేని నిరుపేద కూలీలకు కూడా రూ.12 వేలు ఇస్తామని మీరు అప్పుడు హామీ ఇచ్చారు అని ఒక జర్నలిస్టు అడిగితే, yes అవి కూడా ఇస్తామని అన్నాము. దాన్ని కూడా ప్రివిలేజ్ మోషన్ అని అంటున్నారు. నిరుపేద కూలీలకు రూ.12 వేలు ఇస్తామని అంటే, మీకు ఏమైనా

ఇబ్బందిగా ఉందా? కూలీలకు ఇయ్యెద్దా? ఎందుకు ఈ భూస్వాముల మనస్తత్వం ఇలా ఉంది? ఏంటి ఈ ఇబ్బంది? దానికి ప్రివిలేజ్ మోషన్ ఇస్తారట. రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తారా అని ఒక జర్నలిస్టు అడిగితే ఇస్తామని అన్నాము, అది ప్రివిలేజ్ మోషన్. రైతు కూలీలకు ఇస్తామని అంటే అది ప్రివిలేజ్ మోషనా? ఇదెక్కడి ప్రివిలేజ్ మోషన్ అధ్యక్షా? ఇదెక్కడి ఉల్లంఘన? ఇంకొకటి చెప్పారు, రూ.7లక్షల 11వేల కోట్ల పైచిలుకు రుణం ఉందని అన్నీ తప్పుడు లెక్కలు చెప్తున్నారని అన్నారు. మొత్తం తప్పులు చెప్పిందే మీరు కదా. పది సంవత్సరాల పాలనలో తప్పు చెప్పినందుకే... వీరికి ఆరు నెలలకొకసారి మతి పోతోంది అధ్యక్షా. వీరికి ఆరు నెలలకొకసారి ఎందుకు మతి పోతుందో నాకర్థం కావట్లేదు.

(ఈ సందర్భంగా పలువురు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు.)

సాధారణ ఎన్నికలప్పుడు ప్రజలు డిసెంబర్ 2023లో మిమ్మల్ని మొత్తంగా పంపిచేశారు. అది పూర్తైన ఆరు నెలలకు ప్రజలు డిపాజిటే గల్లంతు చేశారు. (ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ సభ్యులచే అంతరాయం) అసలు వారికి ఆ ఆలోచనే పోయిందేమో. రాష్ట్రప్రజలను తప్పుదోవ పట్టించారు. ఈ విధంగా ప్రజలు వారిని తిరస్కరిస్తుంటే, ప్రజల కోసం పనిచేసే మాపైన ప్రివిలేజ్ మోషనట. ఎట్లా అధ్యక్షా? అప్పులు ఎన్ని ఉన్నాయని మీరు అడిగితే.. మేము ఏమి దాచుకోలేదు. అధ్యక్షా, అప్పులు తీసుకొనే ప్రతీది ఆర్బీఐ ద్వారా, బ్యాంకు ద్వారా నిక్కచ్చిగా, స్పష్టంగా ఉంటుంది. ఆ స్పష్టంగా ఉన్న కాగితాన్ని వాళ్ళలాగా మేము దాచుకోలేదు. వాళ్ళు ప్రతి సందర్భంలో రూ.7లక్షల 11 వేల కోట్ల పైచిలుకు అప్పు ఉన్నదనేది కార్పోరేషన్స్, గ్యారంటీలు వాటిని ఎప్పుడు కలిపి చెప్పలేదు. కాని, మేము చెప్పాము మీలాగా దాచుకోలేదు. సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. రూ.7లక్షల 11 వేల కోట్ల పైచిలుకు అప్పు ఉన్నదనే మాట మీరు ఎప్పుడు చెప్పలేదు. మీరు దాచిపెట్టారు, మేము దాయలేదు. నువ్వు ప్రశ్న అడిగితే, స్పష్టంగా ప్రశ్నకు సమాధానం చెప్పాము. దీనిపైన చర్చ కావాలని అన్నావు. అలాగే మేము సిద్ధంగా ఉన్నాము.

శ్రీ టి. హరీష్ రావు:- (మైకు లేకుండా) స్పీకర్ సార్. ఇది షార్ట్ డిస్కషనా?

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిమిషం, ఒక్క నిమిషం. హరీష్ రావు గారూ, మీరు అడిగిన ప్రశ్నను సరిగ్గా అడిగితే ఈ డైవర్షన్స్ రావు. ఈ విధంగా అయితే గంటలోపు 10 ప్రశ్నలు ఎట్లా పూర్తి అవుతాయి? దయచేసి ప్లీజ్ హరీష్ రావు గారూ, మీరు వేరే దానికి వెళ్ళకుండా, క్వశ్చన్‌కి సంబంధించిన ప్రశ్నలే అడగండి.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, మాకు మాత్రమే నీతులు చెప్తారు, అటువైపు ఎందుకు చెప్పరు సార్? ఇప్పుడు వారు మొత్తం రాజకీయ ఉపన్యాసం చేయవచ్చు. రాజకీయం అంతా మాట్లాడవచ్చు. I confined to the subject Sir. నేను డీవియేట్ కాలేదు. దయచేసి మీరు కూడా మా అందరీ హక్కులను కాపాడండి సార్. వికారాబాద్ ప్రజలు చూస్తున్నారు సార్, మీరు మా హక్కులను కాపాడాలి సార్.

మిస్టర్ స్పీకర్:- ఇక్కడ స్టార్ట్ అయితే, అక్కడ కూడా స్టార్ట్ అవుతుంది.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, మీరు ఒక విషయాన్ని క్లారిఫై చేయాలి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- (మైక్ లేకుండా) మళ్ళీ ఏంటి సార్ ఇది?

శ్రీ వంల్లు భట్టి విక్రమార్క:- ఆ విధంగా శాసించడం కరెక్ట్ కాదు. నాకు హరీష్ రావు గారి మీద చాలా గౌరవం ఉంది. వారు సీనియర్ సభ్యులు. గతంలో పదేళ్ళు పాలనలో ఉన్నారు. అంతకు ముందు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నారు. ఇప్పుడు కూడా ఉన్నారు. వారు మాట్లాడితే పదే పదే.. అసలు సభాపతి అన్నా, సభాస్థానం అన్నా గౌరవం లేకుండా వారు మాట్లాడుతుంటే ఎట్లా? నిన్నటికి నిన్న నేను చూశాను. నిన్న బీఏసీ సమావేశం జరిగేటప్పుడు కూడా నిరసన తెలిపారు. నిన్న బీఏసీ సమావేశం జరిగింది. వారి పది సంవత్సరాల ప్రభుత్వ కాలంలో ఏం చేశారు అధ్యక్షా? ఈ విషయాన్ని మీకు,

సభకు మరియు ఈ రాష్ట్ర ప్రజలకు కూడా తెలపాలి. సభలో ఏం బిజినెస్ జరగాలి, ఎన్ని రోజులు జరగాలి అనే దానిపై సభాపతి స్థానంలో ఉన్న సభాపతి పోచారం శ్రీనివాస్ గారు అక్కడ కూర్చునేవారు. అవతల నుండి మీరు(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు) వచ్చేవాళ్ళు. ఇక్కడ నుండి సీఎల్పీ/ ప్రతిపక్ష నాయకుడిగా నేను కూడా ఆ బీఏసీ సమావేశంలో ఉన్నాను. ప్రతి సందర్భంలో ప్రభుత్వపరంగా ముందుగా ప్రతిపక్షం వారిని అడుగుతారు. మీరు ఏం చెప్పాలని అనుకుంటున్నారు, సభను ఎన్ని రోజుల వరకు నడిపించాలని వారు అడుగుతారు. మేము చెప్పే వాళ్లము. మేము చెప్పిన అంశాలన్నీ తీసుకొని ఇన్ని రోజులు కావాలని వేమంటే, అప్పుడున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు గారు గాని, లేకపోతే వారి తరఫున హరీష్ రావు గారు గాని వచ్చేవారు. వారు వచ్చి ఏం చెప్పే వారంటే, చాలా సంతోషం, మీరు ప్రతిపక్ష పార్టీగా మీరు ఏ ఏ అంశాలు తీసుకోవాలని అనుకుంటున్నారో ఆ అంశాలన్నింటిని గౌరవ సభాపతి గారికి ఇవ్వండి. ఎన్ని రోజులు సభను నడపాలని అనుకుంటున్నారో అన్ని కూడా రాసివ్వండి. మేము కూడా ఆ అంశాలన్ని రాసిస్తాము. మీ అంశాలు, మా అంశాలు మరియు మిగతా ప్రతిపక్ష సభ్యుల అంశాలన్నింటిని కలిపి వారికి ఇచ్చిన తరువాత పరిశీలన చేసి ఏ అంశాలు తీసుకోవాలి, ఎన్ని రోజులు నడపాలనే నిర్ణయం తీసుకుంటారు. మేము సభాపతి గారికి అప్పజెప్పి లేచి వచ్చేవాళ్ళము. లేదు ఇక్కడే ఇప్పుడే చెప్పాలంటే అది కరెక్టు కాదు. సభాపతి గారికి రాసి ఇచ్చావు వారే నిర్ణయిస్తారు వారు చెప్పినట్లే జరుగుతుందంటే మేము వినేవాళ్ళము. పది సంవత్సరాలు కూడా ఇదే జరిగింది. కాని, నిన్న మాత్రం ప్రసాద్ కుమార్ గారు సభాపతి స్థానంలో ఉన్నారు. మేము కూడా అదే ప్రొసీజర్ను ఫాలో అవుతాము మీరు రాసివ్వండి మేము కూడా రాసిస్తామని అంటే, సభాపతి ప్రసాద్ కుమార్ గారు నిర్ణయించడానికి వీలు లేదు మీరు ఇప్పుడే చెప్పాలన్నారు. అధ్యక్షా, సభాపతి స్థానం అప్పుడు అదే, ఇప్పుడు కూడా అదే. అప్పుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు, ఇప్పుడు ప్రసాద్ కుమార్ గారు ఉన్నారు. సభాపతి స్థానం ఏమీ మారలేదు. మనుషులు మాత్రమే మారారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు ఉన్నప్పుడు ఏ నిబంధనలు పాటిస్తున్నామో, ప్రసాద్ కుమార్ గారు ఉన్నప్పుడు కూడా అవే నిబంధనలు పాటించాలి కదా. ఎందుకు మీరు బీఏసీ మీటింగ్లో సభాపతి గారిని, మిగతా వారందరిని అవమానించేటట్లు కాగితాలు పడేసి, బయటికి వెళ్తారా అధ్యక్షా? ఇదేనా సభాపతి స్థానానికి మీరిచ్చే గౌరవం? ప్రసాద్ కుమార్ గారు స్పీకర్ కాదా? వారి పదేళ్ళ పదవీ కాలంలో మనం పాటించాము. వారెందుకు పాటించరు? మాట్లాడితే సభాపతి గారిపై అటాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు. దయచేసి కూర్చోండని మీరు పదే పదే బ్రతిమిలాడారు. ఆ ప్లకార్డులు పట్టుకోని రావడం కరెక్ట్ కాదు, ఇవన్నీ మా మార్షల్స్కి హ్యాండోవర్ చేయండి. నా దగ్గరికి తీసుకొని వస్తారు అని అంటే హ్యాండోవర్ చేయకపోగా, ఆ కాగితాలన్నీ పట్టుకొని వచ్చి సభాపతి స్థానంపై ఎగరడానికి హరీష్ రావు గారు వెళుతున్నారు. ఇదెక్కడి న్యాయం? ఇది కరెక్ట్ కాదు. సభాపతి స్థానాన్ని, ఆ స్థానంలో ఉన్న మిమ్మల్ని, సభలో ఉన్న వారందరిని గౌరవించాల్సిందే. సభ నియమ నింబధనల ప్రకారం నడవాల్సిందే. వేము ఈ నిబంధనలకు అతీతంగా రాచరిక వ్యవస్థలో పోతాము, మేము శాసించినట్టే సభ నడవాలంటే కుదరదు. అది కరెక్ట్ కాదు. దీనికి ఒక రూల్స్ బుక్ ఉంది. ఆ బుక్ ప్రకారం నడవాల్సిందేనని తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారూ, మీరు మాట్లాడుతూ, వికారాబాద్ ప్రజలు చూస్తున్నారని అన్నారు. వికారాబాద్ ప్రజలే కాదు రాష్ట్ర, దేశ, ప్రపంచ ప్రజలంతా చూస్తున్నారు.

శ్రీ జారె ఆదినారాయణ (మైక్ లేకుండా):- ఆ మాటను వాపస్ తీసుకోవాలి.

10.40 ఉ. **శ్రీ టి.హరీష్ రావు**:- అధ్యక్షా, ఈ సభ జరుగుతున్న తీరును రాష్ట్ర ప్రజలు, వికారాబాద్ ప్రజలు, సిద్ధిపేట ప్రజలందరూ చూస్తున్నారు. సభలో జరుగుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారు. గౌరవ

డెప్యూటీ స్పీకర్ గారు గతంలో సభ ఎట్లా జరిగింది, ఇప్పుడు ఎలా జరిగింది అన్నారు.

మిస్టర్ స్పీకర్:- డెప్యూటీ సి.యం..

శ్రీ టి.హరీష్ రావు:- సారీ, ఫ్యూచర్‌లో సియం అవుతారేమో, మంచిదే కదా.

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారు మీరు మాట్లాడుతూ, డెప్యూటీ స్పీకర్ అని అన్నారు. డెప్యూటీ స్పీకర్ కాదు, డెప్యూటీ సి.యం అని చెబుతున్నాను.

శ్రీ టి.హరీష్ రావు:- ఓకే, గౌరవ డెప్యూటీ సి.యం గారు. ఇంతకు ముందు వారు డెప్యూటీ స్పీకర్‌గా పని చేశారు. వారికి, నాకు పాత బంధముంది. అధ్యక్షా, గౌరవ డెప్యూటీ సియం గారు గతంలో ఉన్న రూల్స్ గురించి మాట్లాడారు. Sir, I am quoting the Assembly Rules Book at page No. 86, para No. 232(2) it says "The Committee shall have the power to indicate in the proposed time table the different hours at which the various stages of the Bill and other business shall be completed." అంటే బిఏసీ కమిటికీ పవర్ ఉన్నది. అక్కడ ఏమని ఉన్నది, shall have the power అని స్పష్టంగా చెప్పారు. బిఏసీలో ఏ బిల్లులు పెట్టాలి, ఎప్పుడు పెట్టాలని చర్చించిన తరువాతనే పెట్టాలని రూల్స్ బుక్ చెబుతుంది. నిన్న నేను రూమ్‌లో కూడా చెప్పింది.., సార్, బిఏసీలో చర్చించకుండానే రెండు బిల్లులు సభలో ప్రవేశపెట్టారు. ఇది తప్పని నేను రూల్స్ బుక్ ఆధారంగా మాట్లాడాను. నేను రూల్ మాట్లాడాను కానీ, భట్టి గారేమో లేని ఆవేశం తెచ్చుకొని, కాంగ్రెస్ పార్టీ చేసిన అప్పులు బయట పడుతున్నాయని చెప్పి సభను తప్పుదోవ పట్టించడానికి వారు ఉపన్యాసం చేశారు. నేను ఉపన్యాసంలోకి పోను, నేను అప్పుల గురించే మాట్లాడుతాను. కానీ గౌరవ భట్టి విక్రమార్కగారు చెప్పిన లెక్క ప్రకారం 1లక్ష, 27వేల 208 కోట్ల రూపాయలను ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అప్పు చేసింది. 1లక్ష, 27వేల 208 కోట్ల రూపాయలంటే ఇది ఐదు సంవత్సరాలకు లెక్క పెడితే 6లక్షల 36వేల కోట్ల రూపాయలవుతుంది. పది సంవత్సరాల బీఆర్ఎస్‌పాలనలో రూ.4లక్షల17వేల కోట్లైతే, మీరు ఐదు సంవత్సరాల్లోనే 6లక్షల 36వేల కోట్ల రూపాయల అప్పు చేయబోతున్నారు.

ఇంకొక విషయం వారికి క్లారిఫై చేయాలనుకుంటున్నాను. మేము ప్రివిలేజ్ మోషన్ దేని మీద ఇచ్చామో గౌరవనీయులు భట్టి విక్రమార్కగారు క్లారిఫై చేయాలి. దాదాపు 20 మంది బీఆర్ఎస్ఎమ్మెల్యేలం మీ దగ్గరకు వచ్చి మేమిచ్చిన ప్రివిలేజ్ మోషన్ దేని మీదనో మీరే చెప్పాలి అధ్యక్షా. వారేదో మధిరలో మాట్లాడిన దాని మీద ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామని సభను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేశారు. మేము ప్రివిలేజ్ మోషన్ ఇచ్చింది.. వాస్తవ అప్పులు 4లక్షల 17వేల కోట్ల రూపాయలైతే 7లక్షల కోట్ల రూపాయలని చెప్పి సభను తప్పు దోవ పట్టించారు. పోయిన బడ్జెట్ స్పీచ్‌లో తప్పుడు స్పీచ్ ఇచ్చారని చెప్పి గౌరవ ఉప ముఖ్యమంత్రి గారి మీద మీకు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. కానీ వారు ఇప్పటి దాకా ఏమి మాట్లాడారు? లేని ఆవేశం తెచ్చుకొని వ్యవసాయ కూలీలకు ఇవ్వద్దా, మీరు దాని మీద ప్రివిలేజ్ మోషన్ ఇస్తారా అని అన్నారు. తొందరగా ఇవ్వమనే మేము అడుగుతున్నాము. వ్యవసాయ కూలీలే కాదు ఆరు గ్యారంటీల అమలుకు మొదటి శాసన సభలో చట్టబద్ధత తెస్తామని అన్నారు. చట్టబద్ధత తెమ్మని మేము అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్‌కు రండి.

శ్రీ టి.హరీష్ రావు:- అధ్యక్షా, నేను భట్టి గారి సవాలు స్వీకరిస్తున్నాను. అప్పుల మీద, తప్పుడు ప్రచారం మీద మీకు ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. దాన్ని ఈ శాసనసభలోనే ఎలా చేయండి. వీలైతే సభా కార్యక్రమాలు సస్పెండ్ చేసి ఇప్పుడే దాని మీద చర్చ పెట్టినా మాట్లాడటానికి మేము సిద్ధంగా ఉన్నాము. లేదు మీ కన్వీయన్స్ ప్రకారం ఈ సమావేశాలు ముగిసే లోపు అప్పుల మీద మీరు చర్చ పెట్టండి. రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరమున్నది. దయచేసి మా ప్రివిలేజ్ మోషన్‌ను మీరు ఎలా చేయాలని మిమ్మల్ని కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- తప్పకుండా., గౌరవ సభ్యులు కల్వకుంట్ల సంజయ్ గారూ..

(ఈ సమయంలో శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి మరియు శ్రీ పల్లా రాజేశ్వర రెడ్డిలు.. తాము సిగ్నేటరీస్ అంటూ మైకు ఇవ్వవలసిందిగా కోరారు.)

ప్రశాంత్ రెడ్డి గారూ, మీరు ఎప్పుడూ మాట్లాడుతానే ఉంటారు కదా, వారిని మాట్లాడనివ్వండి. వారు మాట్లాడిన తరువాత మీకు ఇస్తాను.

డా. కల్వకుంట్ల సంజయ్:- స్పీకర్ సార్, ఒక చిన్న రిక్వెస్ట్. నాకు మాట్లాడే అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు. నాకు తెలుసు this is at your discretion అని, కానీ, నా ధర్మంగా నా సీనియర్స్ ఇద్దరు ఉన్నప్పుడు వారు మాట్లాడతామన్నప్పుడు నాకు ధర్మం కాదు సార్. నాకంటే సీనియర్ సభ్యులు, మాజీ మంత్రులున్నప్పుడు నా ధర్మంగా పార్టీ సీనియర్ శాసనసభ్యులున్నప్పుడు వారికి మాట్లాడటానికి అవకాశమివ్వాలని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి గారికి మైకు ఇవ్వవలసిందిగా బీఆర్ఎస్‌సభ్యులు సభకు అంతరాయం కలిగించారు)

మిస్టర్ స్పీకర్:- వివేకనంద్ గారూ, మీరు మీ సీట్లోకి పోయి కూర్చోండి. ప్లీజ్ మీ సీట్లోకి పోయి కూర్చోండి . ఏమైంది? కూర్చోండి. వివేకనంద్‌గారూ, ఇది మంచి ప్రాక్టీస్ కాదు, సీనియర్ శాసన సభ్యులు మీరు. మాటకు ముందు వెల్ వద్దకు వస్తున్నారు. కూర్చోండి. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు, ఆర్థిక శాఖా మంత్రి గారు వారి ఆన్సర్‌లో ఈ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 2023 నుంచి నవంబర్ 30, 2024 వరకు ఎఫ్ఆర్‌బియం లోపల, ఎఫ్ఆర్‌బియం బయట గ్యారెంటీలు, ఎస్‌పివిలు అన్నీ కలుపుకొని లేటెస్ట్‌గా హరీశ్ రావు గారు చెప్పినట్లుగా ఈ రోజు వరకు చూస్తే 1లక్ష, 27వేల 218కోట్ల రూపాయలు అప్పు తీసుకున్నావనే మాట చెప్పారు. సార్, ఒక సంవత్సరంలోనే 1లక్ష, 27వేల కోట్ల రూపాయల అప్పు చేసినా ఇంకా ఈ రోజు రాష్ట్రంలో అనేక బిల్స్ పెండింగ్‌లో ఉన్నాయి. ఒక్క కొత్త పథకం కూడా మొదలు కాలేదు. ఈ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, పదమూడు హామీల విషయంలో కూడా వైఫల్యం చెందారు. అవి ఏవి కూడా సక్రమంగా అమలవ్వడం లేదు. సార్ ముఖ్యంగా మా ప్రభుత్వంలో ఉన్నప్పుడు చాలా గ్రామాల్లో అన్ని పార్టీల ఎమ్మెల్యేలు సిడిపి ద్వారా కావచ్చు, ఎస్‌డిఎఫ్ ద్వారా కావచ్చు చిన్న చిన్న వర్క్స్, కమ్యూనిటీ హాల్స్, మహిళా భవనాలు కావచ్చు, కళ్యాణ మండపాలు వంటి వాటికి చిన్న చిన్న పనులు చేసి ఉన్నాయి. వాటికి ఇంకా ఇప్పటికీ సంవత్సరమైంది కానీ బిల్స్ రావడం లేదు. పాపం కులాల వాళ్ళు, సొసైటీ వాళ్ళు కట్టుకున్న హాల్స్ ఉన్నాయి. 5 లక్షలు, 10 లక్షలు, 20 లక్షలు వంటి చిన్న చిన్న బిల్స్ ఉన్నాయి. అట్లా సార్ నా నియోజకవర్గంలోనే 143 వర్క్స్‌కి దాదాపు 6కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే గుళ్ళకు ఆ రోజు మంజూరయ్యాయి. గుళ్ళు కట్టారు. కొన్ని సగంలో ఉన్నాయి. అవి కూడా చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయి. నా నియోజకవర్గంలోనే ఇంకా 33 గుళ్ళకు ఇంకా 3కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవన్నీ నేను ఎందుకు చెబుతున్నానంటే...,

మిస్టర్ స్పీకర్:- ఈ పది క్వశ్చన్స్ కంప్లీట్ కావాలి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- పది క్వశ్చన్స్ కాదు సార్ , సేమ్ వర్క్స్ ఇవి. నేను బిల్స్ మీదనే మాట్లాడుతున్నాను. నేను అప్పులు, ఆదాయం, చెల్లింపుల మీదనే మాట్లాడుతున్నాను. అలాగే మన ఊరు మన బడి కింద ఆ రోజు School Management Committees (ఎస్.ఎమ్.సీస్)పని చేశాయి. వాళ్ళు కాంట్రాక్టర్లు కూడా కాదు. ఆ బిల్స్ కూడా మొత్తం పెండింగ్‌లో ఉన్నాయి. ఇది అందరూ ఎమ్మెల్యేలకు సంబంధించిన విషయం. మిమ్మల్ని కూడా గ్రామాల్లో, ఎక్కడికి వెళ్ళినా కానీ అడుగుతుండవచ్చు. 1లక్ష 27వేల కోట్ల రూపాయలు అప్పు చేసినా, సంవత్సరం ఆదాయం వచ్చినా, మళ్ళీ ఈ చిన్న చిన్న బిల్స్ ఎందుకు చేయడం లేదు. డబ్బులు ఎటుపోతున్నాయి? ఈ చిన్న

చిన్న బిల్స్ అన్నీ కూడా కుల సంఘాలు కావచ్చు, టెంపుల్స్ కావచ్చు, మహిళా భవనాలు కావచ్చు వంటివి ఏవైతే ఉన్నాయో వాటన్నింటికీ త్వరలోనే బిల్స్ చెల్లించాలని, ఎప్పటి లోపు చెల్లిస్తారో నేను మీ ద్వారా ఆర్థిక శాఖా మంత్రిగారిని చెప్పాలని మనవి చేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, గౌరవ సభ్యులు పదే పదే సభను తప్పు దోవ పట్టించడానికే ప్రయత్నం చేస్తున్నారు. సరే, హరీష్‌రావు గారు చెప్పారంటే రాజకీయం కోసం చెప్పారని అనుకోవచ్చు. మరి వారి వెనక ఉన్న వారు అంతకు ముందు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగా చేశారు. వారైతే సత్యదూరమైన మాటలు మాట్లాడరని నేను అనుకున్నాను. కానీ వారు కూడా అలాగే చెబుతున్నారు. చాలా పెండింగ్ ఉన్నాయి, మీరు 1లక్ష కోట్ల రూపాయల అప్పు చేశారు కానీ బిల్లులు క్లియర్ చేయడం లేదంటున్నారు. మేము 1లక్ష కోట్లు అప్పు చేయలేదు.

(బీఆర్ఎస్‌సభ్యులచే అంతరాయం)

చెప్పేది వినండి. నేను మీ మీద గౌరవంతోనే చెబుతున్నాను. మీరు అడిగారు కాబట్టి నేను చెబుతున్నాను, లేకపోతే చెప్పేవాడిని కూడా కాదు. మేము 1లక్ష కోట్ల రూపాయల అప్పు చేయలేదు. నేను మరొకసారి క్లియర్‌గా చెబుతున్నాను. 52 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఈ ప్రభుత్వం అప్పు చేసింది. దానిలో 66 వేల కోట్ల రూపాయలు మీరు చేసిన అప్పు, వడ్డీ కట్టడానికే తీర్చాము అధ్యక్షా.

(బీఆర్ఎస్‌సభ్యులచే అంతరాయం)

వారు చేసిన అప్పు ప్రిన్సిపల్ అమౌంట్‌కు, ఆ వడ్డీకి కలిపి 66 వేల కోట్ల రూపాయలు మేము ఈ పదకొండు నెలల కాలంలో కట్టాము. ఒక్కసారి ఆలోచన చేయండి. ఈ రాష్ట్ర విభజన జరిగినప్పుడు సంవత్సరం మొత్తానికి అప్పులు, ప్రిన్సిపల్ అమౌంట్, వడ్డీ అన్ని కలిపి సంవత్సరం మొత్తానికి దాదాపు 6వేల 4వందల కోట్ల రూపాయలు ఉండేది. అటువంటిది ఈ పది సంవత్సరాల వీరి పరిపాలన వలన సంవత్సరానికి 6వేల 4వందల కోట్ల రూపాయలు కట్టేదాన్ని మేము 66వేల కోట్ల రూపాయలు బ్యాంక్‌కు కట్టాల్సిన దుస్థితికి తీసుకొచ్చారు అధ్యక్షా. వీళ్ళు మళ్ళీ నీతి సూత్రాలు మాట్లాడుతున్నారు. ఇంకా ఏమి చేయాలి? ఇన్ని సత్యదూరమైన మాటలు మాట్లాడితే ఎట్లా? వాళ్ళు ఇంకొక మాట చెబుతున్నారు.

10.50 ఉ. చాలా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. yes .. బిల్లులు ఎవరు పెండింగ్ పెట్టిపోయారు? ఒకటా, రెండా నలభై వేలకోట్ల రూపాయలు... 40 వేల కోట్ల రూపాయలు పెండింగ్ పెట్టిపోతే, మేము గత ప్రభుత్వం చేసిన 66 వేలకోట్ల రూపాయల అప్పుకు, అసలు, వడ్డీ, కడుతూ, మీరు పెండింగ్ పెట్టిపోయిన 40వేల కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలు కూడా తీర్చుకుంటూ వచ్చాం. 66వేలకోట్ల రూపాయలు బ్యాంకులో కట్టాము,పెండింగ్ పెట్టిన 40 వేల కోట్ల రూపాయల బకాయిలో ఇప్పటికి పద్నాలుగు వేలకోట్ల రూపాయలను ఒకదాని తరువాత ఒకటి కట్టుకుంటూ వచ్చాము. 40 వేలకోట్ల రూపాయల నుండి పెండింగ్ బకాయిలను 20వేలకోట్ల రూపాయలకు తీసుకువచ్చాము. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లుగా అప్పులను, బకాయిలను మురుగుపెట్టి పోతే మా కాంగ్రెస్ ప్రభుత్వం గత పదకొండు నెలలుగా క్లియర్ చేసుకుంటూ వస్తున్నాము. రాష్ట్ర ప్రయోజనాలను గురించి ఆలోచించేవారు వారు ఎవరైనా ఈవిధంగానే ఆలోచించే చేస్తారు.

పౌర సరఫరా శాఖలో కూడా చివరికి ప్రతీ గింజ మేము డబ్బులు పెట్టి కొన్నామని చెప్పుకుంటూ వచ్చారు. పౌర సరఫరా శాఖలో కూడా 18 వేలకోట్ల రూపాయలు బకాయి పెట్టి వెళ్లారు. పాపం మా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి గారు పదవిలోకి వచ్చినప్పటి నుండి ఆ సివిల్ సప్లయ్స్‌లో ఉన్న బకాయిలను ఎలా తీర్చాలని చూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బ్యాంకు గ్యారంటీ కూడ తీసుకోకుండా ప్రజలకు సంబంధించిన కొన్ని వేల కోట్ల రూపాయల ప్యాడీని మిల్లర్ల దగ్గర, ఎక్కడపడితే అక్కడ పెట్టి పోయారు. ఆ ప్యాడీని క్లియర్ చేయలేదు, అమ్మలేదు, లేకపోతే ఎఫ్.సి.ఐకి కూడా ఇవ్వలేదు, సివిల్ సప్లయ్స్ ద్వారా

ఆ డబ్బులు రియలైజ్ చేసి కూడా ఇవ్వలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు వచ్చినప్పటి నుండి దాని మీద కంటిన్యూగా రివ్యూ చేసుకుంటూ ఇప్పటికి దాంట్లో బకాయిలు అక్కడి నుండి, ఇక్కడి నుండి రావలసిన 11వేలకోట్ల రూపాయిలను రియలైజేషన్ చేయడం జరిగింది. గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిన ప్యాడీని ఆక్షన్ చేసి రాష్ట్రానికి ఆదాయం తీసుకువస్తున్నారు. ఆ సివిల్ సప్లైస్‌ను కూడా గాలికి వదిలేసి వెళ్లిపోతే దానిని ప్రక్షాళన చేసి స్ట్రీమ్‌లైన్ చేసి ఈ రాష్ట్రంలో పండిన ప్రతి గింజను కొనడమే కాకుండా, కొన్న ధాన్యానికి మూడు రోజులలోనే డబ్బులు ఇస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి హయాంలో ఎప్పుడైనా ఇచ్చిందా గత పదేండ్లలో?

(బీర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, వారు చెప్పిన లెక్కలే, కార్పోరేషన్ గురించి కూడా చెప్పారు అందుకే అన్నాను, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో ఎప్పుడైనా మూడు రోజులలో డబ్బులు ఇచ్చిందా? కల్లంలో గింజలు కొనుగోలు చేసి మిల్లుకు పోతే పాపం రైతులు నెలల తరబడి తిరగడం మేమే స్వయంగా చూశాము. మా కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసి వారికి మూడు రోజులలో డబ్బులు ఇవ్వడమే కాదు చివరికి సన్నాలకు క్వింటాకు ఐదొందల రూపాయలను బోనస్‌గా ఇస్తున్నాము. ఆ ఐదొందల రూపాయలను మూడు రోజులలో రైతులకు ఇస్తున్నాము. మా ఊరి నుండి చిట్టిబాబు అనే రైతు నిన్న నాకు ఒక మెసేజ్ పెట్టాడు సివిల్ సప్లయ్స్ శాఖ ద్వారా సన్నాలు అమ్ముకుంటే నాకు ఎకరానికి పదిహేను వేల రూపాయలు అదనంగా వచ్చాయని ఆ రైతు మెసేజ్ పెట్టడం జరిగింది. నిజంగా రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయ్స్ శాఖ ద్వారా 500 రూపాయల బోనస్ ఇస్తుంటే రైతులందరూ ఆనంద పడుతున్నారు. కానీ గత మీ బీర్ఎస్ ప్రభుత్వం మాత్రం సివిల్ సప్లయ్స్ ద్వారా అప్పులు చేసి, బకాయిలు పెట్టి, ఎవరికి డబ్బులు ఇవ్వకుండా ప్రభుత్వం మీద పెండింగ్ పెట్టి పోయారు.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, point of order... point of order ....

మిస్టర్ స్పీకర్:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎందుకు? నా అనుమతితోనే గౌరవ డిప్యూటీ సీ.ఎం మాట్లాడుతున్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎందుకు, నా అనుమతితోనే మాట్లాడుతున్నారు. వారిని మాట్లాడనీయండి, తరువాత మీకు అవకాశం ఇస్తాను దయచేసి డిప్యూటీ సీఎం గారిని మాట్లాడనీయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఉచితంగా ఇచ్చే ఎనర్జీ గురించి మాట్లాడితే.. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో రైతులందరికి ఉచితంగా కరెంటు ఇవ్వాలనే ఉద్దేశంతో 2024వ సంవత్సరంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత కరెంటు ఇచ్చి పేటెంట్‌తో ఎప్పటికప్పుడు డబ్బులు కట్టుకుంటూ వస్తున్నాము. మరి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసింది? ఉచిత కరెంటు మేము ఇస్తున్నామని వారేదో డాంభికాలకు పోయి ఏమైనా డిస్కంకి కట్టారా ? అంటే డబ్బులు కట్టలేదు వారికి 18వేలకోట్ల రూపాయలు బకాయిలు పెట్టి పోయారు. కానీ ఇప్పుడు మేము చేస్తున్నాము. ప్రతి నెలా అటెన్షన్‌గా 11వేల కోట్ల రూపాయలను డిస్కమ్స్‌కి, ఎనర్జీ శాఖకు సంబంధించి రైతులుకు ఇచ్చే సబ్సీడి డబ్బులు మేము కట్టాము, అంతేకాదు బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఉచితంగా రైతులకు కరెంటు ఇచ్చామని అన్నారు ఎక్కడ ఇచ్చారు మీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇచ్చిందా ? అసలు ప్రభుత్వం నుండి డబ్బులు కడితే కదా? ఇవ్వలేదు. పైగా మా కాంగ్రెస్ ప్రభుత్వం మీద పెండింగ్ పెట్టి పోయారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మేమే కట్టాము. మీ బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు ఉచితం అని చెప్పిన దానికి కూడా మా ప్రభుత్వమే బిల్లులు కడుతుంది అంటే అది కూడా మేము ఇచ్చినట్లే. ఇప్పటికి కూడాప్రతి నెలా ఎక్కడ పెండింగ్ పెట్టకుండా మేము డబ్బులు కడుతున్నాము. అంతేకాదు రైతులకు 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తామని చెప్పి వారికి ప్రతినెల డబ్బులు కట్టకుండా వెళ్లిపోయారు.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- హరీష్ రావు గారూ, క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉంటుందా ? ఉండదు. మీరు సీనియర్ శాసనసభ్యులు, ఉండదు. మీరు వారిని మాట్లాడనీయండి. క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదు, ఉండదు.

(బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, అంతేకాదు ఇండస్ట్రీస్‌కి 13 వేలకోట్ల రూపాయలు బకాయిలు పెట్టారు, బకాయిలు అన్నారు కదా? నేను చెబుతాను బకాయిల గురించి... చివరికి విద్యార్థుల రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులు తిన్న హాస్టల్స్ భోజనాల బిల్లులు కూడా బకాయిలు పెట్టి వెళ్లారు. పోనీ ఏమైనా డబ్బులు పెంచి భారం పెరిగి ఇవ్వలేక పోయారా అంటే అదీ లేదు. పదేండ్లు రాష్ట్రంలో అన్ని రకాల ధరలు పెరిగినప్పటికి కూడా కాంట్రాక్టర్లకు మాత్రం ప్రతి సంవత్సరం లెక్కకట్టి ఎస్కలేషన్ రేట్లు కట్టి ఇచ్చారు, కానీ మధ్యాహ్నం పెట్టే భోజనానికి అయ్యే ఖర్చుకు మాత్రం ఈ పదేండ్లల్లో ఎప్పుడూ లెక్కలు కట్టలేదు. ఆ ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచకుండా వదిలేసి పోతే బీఆర్ఎస్ ప్రభుత్వం వారు ఇచ్చే ధరలకు సరియైన సరకులు రాక, డబ్బులు సరిపోక ఆ కాంట్రాక్టరు ఏదో ఒకటి పెట్టాలి కాబట్టి వారు ఇచ్చిన డబ్బులకు సరుకులు రాక ఏవో వదిలేసిన కూరగాయలు, పాడైపోయిన గుడ్లు, ఏదో ఒకటి తీసుకువచ్చి వండిపెడితే ఆ దెబ్బకి పేద విద్యార్థులు అనారోగ్యానికి గురై ఇబ్బంది పడుతుంటే మా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసింది. ఎందుకు ఈ సమస్యకు మూలం అంటే డబ్బులు సరిపోక కూరగాయలు సరిగా తేవడం లేదని, రేటు ఒకటేసారి 40శాతం పెంచడమే కాదు, 200 శాతం కాస్మాటిక్ చార్జీలు కూడా పెంచాము. పెంచడమే కాదు, మీ బీఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టిన వేల బకాయిలన్నింటిని కూడా అణాపైసాతో సహా లెక్కకట్టి ఆ బిల్లులు అన్ని క్లియర్ చేసి పెంచిన బిల్లులను కూడా కట్టుకుంటూ పోతున్నాము. ఇది అధ్యక్షా రాష్ట్రం మీద మాకున్న నిబద్ధత. పెండింగ్ బిల్లులంటా వారు చెబుతా ఉన్నారు ఎట్లా అధ్యక్షా? 40వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులుగా బకాయి పెట్టిపోయి మళ్లీ తిరిగి వచ్చి తగదునమ్మా అని అక్కడ కూర్చోని మాట్లాడుతున్నారు.

సరే, హరీష్‌రావు గారు మాట్లాడారంటే నేను అర్థం చేసుకుంటాను ఎందుకంటే వారికి ఎప్పుడూ నిజం చెప్పే అలవాటు లేదు. వారు అవాస్తవాలను, ప్రజలకు సత్యదూరమైన విషయాలు మాట్లాడుతారు. వారు రాజకీయాల కోసం, రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతారని అనుకుందాం. కానీ లెజిస్లేటివ్ మినిష్టరుగా గౌరవ ప్రశాంత్‌రెడ్డి గారు పనిచేశారు. వారు ఎప్పుడు అలా మాట్లాడరు, కానీ వారు కూడా వారి వెనుకాల కూర్చోని అలాగే తయారయ్యారు. దయచేసి అలా మాట్లాడకండి, వాస్తవాలు మాట్లాడుకోవాలి. ప్రజలకు వాస్తవాలు తెలియాలి.

11.00 ఉ. అధ్యక్షా, వాస్తవాలు మాట్లాడుకోవాలి. ప్రజలకు వాస్తవాలు తెలియాలి. రూ.7,11,000కోట్లు మేము అప్పు చేయలేదు, మీరు అబద్ధం చెబుతున్నారు. దానిపైన వాస్తవాలు చెప్పాలంటే. ఎస్, ఆరోజు మేము వైట్ పేపర్ పెట్టి చూపించాము. అయినా సరిపోలేదు, మళ్లీ చూపించాలంటే మళ్లీ చూపిస్తాము మాకు అభ్యంతరం ఏమీ లేదు. రూపాయి, రూపాయితో సహా లెక్కకట్టి దానిని సభకి తెలియజేస్తాము. మాకు కూడా చెప్పాలనే ఉంది. వారు అడిగారు చాలా సంతోషం. వారిని మళ్లీ ఏదైనా ఇతర ఫామ్‌లో రమ్మని చెప్పండి. వంద శాతం తీసుకొని వస్తాము.

మిస్టర్ స్పీకర్:- పల్లా రాజేశ్వర్ రెడ్డి గారూ మాట్లాడండి.

SRI T. HARISH RAO (without mike) :- Sir, I want quote the rule on point of order.

MR. SPEAKER :- No, point of order in Question Hour.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, అసలు ప్రశ్న ఒకటి, భట్టి విక్రమార్కగారు మాట్లాడింది ఒకటి. ప్రశ్నకు సమాధానం ఇవ్వమంటే, వడ్లు మేమే కొన్నామని వారు మాట్లాడుతున్నారు. సార్, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో వడ్లు కొనలేదు, పైసలు ఇవ్వలేదా? సార్. వారు

మాట్లాడుతూ, వ్యవసాయం కొరకు ఉచిత విద్యుత్‌కు బీఆర్ఎస్ హయాంలో డబ్బులు ఇవ్వలేదని అన్నారు. I am challenging, బీఆర్ఎస్ హయాంలో ఉచిత విద్యుత్ కొరకు విద్యుత్ శాఖకు రూ.65,000కోట్లు చెల్లించాము. వారు మాట్లాడుతూ, మిత్తీలకు ఇంత కడుతున్నామని చెప్పారు. ఆర్‌బిఐ నివేదిక ప్రకారంగా రూ.2,900కోట్లు మాత్రమే మిత్తి. రూ.2,100కోట్లు మిత్తి కడుతున్నట్లుగా కాగ్ రిపోర్ట్ చెబుతుంది. కాగ్, ఆర్‌బిఐ చెబుతున్నది ఒకటైతే, భట్టిగారు సభలో తప్పు విషయాన్ని చెబుతూ, సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. అధ్యక్షా, రూ.1,25,000కోట్లు అప్పు తెస్తే ఏదైనా ఒక్క ప్రాజెక్ట్ కట్టారా? మా బీఆర్ఎస్‌హయాంలో మిషన్ భగీరథ, మల్లన్నసాగర్, రంగనాయక సాగర్ లాంటి ఎన్నో ప్రాజెక్టులు కట్టి ఆస్తుల కల్పన చేసింది బీఆర్ఎస్‌పార్టీ అయితే, అప్పులు చేసి వీరు కేవలం కమీషన్ల కోసం పంచుకోని తిన్నారు తప్ప, వాస్తవానికి జరిగింది ఏమీ లేదు. నేను మీద్వారా కోరుతున్నాను. దయచేసి ఈ అంశం మీద చర్చ పెట్టండి. ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉంది. మీరు ప్రివిలేజ్ మోషన్‌ను కన్సిడర్ చేసి చర్చ పెట్టాలని కోరుతూ, సభను తప్పుదోవ పట్టిస్తూ భట్టిగారు చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :- చెన్నూరులో ఆర్టిసీ బస్ డిపో, రవాణా శాఖా మాత్యులు.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (మైకు లేకుండా):- సార్ మైక్ ఇవ్వండి, సార్ ఒక్కసారి మైక్ ఇవ్వండి.

శ్రీ పాయల్ శంకర్(మైకు లేకుండా) :- అధ్యక్షా, మేము సభలో సభ్యులం కాదా?

శ్రీ పొన్నం ప్రభాకర్:- 2022 డిసెంబర్‌లో.....

మిస్టర్ స్పీకర్:- రవాణా మంత్రిగారూ, వన్‌మినెట్.....

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, హరీష్ రావు గారు మాట్లాడుతూ, మేము సబ్సిడీకి డబ్బులు ఇవ్వలేదా? అని మాట్లాడారు. అధ్యక్షా, మీరు పర్మిట్ చేస్తే..... ఒక్కనిమిషం, హరీష్‌రావు గారు మాట్లాడారు.

శ్రీ పాయల్ శంకర్(మైకు లేకుండా) :- అధ్యక్షా, మేము సభలో సభ్యులం కాదా?

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- ఒక్క నిమిషం ఉండండి అన్నా, సభకు తెలియాలి, వారికి కూడా తెలియాలి. I am not interfering.... అధ్యక్షా, మీద్వారా సభ్యులు మహేశ్వర్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. నేనేమి డిస్టర్బ్ చేయదలచుకోలేదు, వారు అడగవచ్చు. ఒకటే సమాధానం వారికి చెప్పి నేను కూర్చుంటాను. హరీష్‌రావు గారు ఏమన్నారంటే, వ్యవసాయానికి రూ.60,000కోట్లు ఏదో ఖర్చు పెట్టామని చెబుతున్నారు. అధ్యక్షా, వారు పాలన చేసింది ఎన్ని సంవత్సరాలు? పదేండ్లు కదా. నెలకు ఎంత అధ్యక్షా? ఎంత కట్టాలి అధ్యక్షా? వారు కట్టారా? నెలకు ఎంత కట్టారో చెప్పారా?

శ్రీ టి. హరీష్ రావు(మైకు లేకుండా) :- మైకు ఇవ్వండి చెబుతాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- నెలకు ఎంత కట్టాలి వారు? ఎట్లా అధ్యక్షా. అధ్యక్షా, సంవత్సరానికి రూ.11,000కోట్లు, రూ.12,000కోట్లు కట్టాలి. పదేండ్లు పని చేసినప్పుడు అంటే, లక్ష కోట్లు కట్టాలి బిల్లులు. రూ.60,000కోట్లు కట్టామని ఆయనే చెబుతున్నాడు. అంటే రూ.40,000కోట్లు అట్లే పెండింగ్ పెట్టి పోయారు. ఎట్లా అధ్యక్షా, ఈయన. ఇంకా అబద్ధాలు చెప్పడానికి ప్రయత్నం చేస్తే ఎట్లా? అదొక్కటి మీద్వారా చెబుదామని మీ అనుమతి తీసుకున్నాను.

శ్రీ టి. హరీష్ రావు (మైకు లేకుండా) :- అధ్యక్షా, వారు నా పేరు తీసుకున్నారు. He has taken my name.

అధ్యక్షా, గౌరవనీయులు భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ, రూ.60,000కోట్లు మీరు కట్టారా? ఇంకా రూ.30,000కోట్లు కట్టాలని అన్నారు. అధ్యక్షా, 2014-15లో మన బడ్జెట్ రూ.68,000కోట్లు. మేము మీకు ఇచ్చిన నాడు మన బడ్జెట్ రూ.3,00,000కోట్లు. మన బడ్జెట్ పెరిగింది కదా. మన ఆస్తులు పెరిగాయి కదా. రూ.68,000కోట్లు ఉన్నప్పుడు రూ.10,000కోట్లు

ఉంటుందా? 2014-15లో పవర్ సబ్సిడీ రూ.2,400 కోట్లు కట్టాం. 2015-16లో రూ.4,000 కోట్లు కట్టాం. 2016-17లో రూ.3,675 కోట్లు కట్టాం. 2017-18లో రూ.4,000 కోట్లు కట్టాం. 2018-19లో రూ.5,000 కోట్లు కట్టాం. 2019-20లో రూ.5,100 కోట్లు కట్టాం. 2020-21లో రూ.10,000 కోట్లు కట్టాం. 2021-22లో రూ.11,000 కోట్లు కట్టాం. 2022-23లో రూ.11,000 కోట్లు కట్టాం. 2023-24లో రూ.12,000 కోట్లు బడ్జెట్‌లో పెట్టాం. మేము చేసినదానిని చెబితే, ఆయన సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. We come fully prepared. వారు ఏది అడిగినా తప్పకుండా సమాధానం చెప్పడానికి ప్రిపేరై వస్తాం. మేము వాస్తవాలే మాట్లాడుతాము తప్ప, అవాస్తవాలు వారిలాగా చెప్పం. వారిలాగా రాజకీయ ఉపాన్యాసాలు ఇవ్వం. స్ట్రెయిట్‌గా చెబుతున్నాం, ఉచిత విద్యుత్‌కు రూ.65,000కోట్లు ఇచ్చాం.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. రూల్ బుక్‌లో... చాలా స్పష్టంగా... Rule No.50(2) "Any member when called by the Speaker may put a supplementary question for the purpose of further elucidating any matter of fact regarding which an answer has been given." దీనిని గౌరవించి మీరు మాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు రూ.2,91,159కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఫిస్కల్ బడ్జెట్ చూసినట్లయితే ఈసారి 12.5శాతం గ్రోత్ ఉన్నది. జిఎస్‌డిపి గ్రోత్ ప్రకారంగా 3శాతాన్ని, 3.5శాతంగా పెంచి రూ.57,750కోట్ల వరకు అప్పు తీసుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం పెంచడం జరిగింది. కానీ, రాష్ట్రప్రభుత్వం ఈరోజు రూ.1,27,000కోట్లు అప్పు చేసి, ఏ రకంగా ఎఫ్ఆర్‌బిఎం పరిధి దాటి ఈ అప్పులు తీసుకుంటున్నదో తెలియజేయాలని కోరుతున్నాను. గ్యారంటీస్ పైన గానీ, నాన్ గ్యారంటీస్ పైన గానీ ఏవిధంగా తీసుకున్నారో తెలియజేయాలని కోరుతున్నాను. రాయదుర్గంలో ఉన్నటువంటి ఎకరం భూమి ఈరోజు రూ50కోట్లు విలువ చేస్తుంది. అటువంటి ప్రాంతంలోని దాదాపు 400 ఎకరాల భూమిని ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలకు తాకట్టు పెట్టుకోవాలని బహిరంగ మార్కెట్‌లో రూ.20,000 కోట్ల భూమిని ఈరోజు తాకట్టు పెట్టి మర్కంటైల్ బ్యాంక్‌ను ఎంపిక చేసి దానికోసం టి జిఐఐసి వాళ్లు ఒక ప్రత్యేకమైనటువంటి ఒక అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చి దానికి వాళ్లను ఐడెంటిఫై చేసి వారికి రెండు, మూడు శాతం కమీషన్ ఇచ్చి మరీ అప్పులు తీసుకునే దుస్థితి వచ్చినందుకు బాధగా ఉంది. గ్యారంటీస్ ఉన్నా, లేకున్నా ఏ రకమైన అప్పులు తీసుకున్నా అవి ఎఫ్ఆర్‌బిఎం పరిధిలోకి రావలసిందే. ఈ రకంగా రాష్ట్రంలో విపరీతమైన అప్పులు చేసి ఈ రాష్ట్రాన్ని ఇంకా దివాళ తీసే పద్ధతిలో ఈ రాష్ట్రప్రభుత్వం నడుస్తోంది. ఇన్ని అప్పులు చేసి పప్పు కూడా తినే దుస్థితి రావడం శోచనీయం. ఎందుకంటే, ఇదే నిండు సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు గత సంవత్సరం ఇదే రోజు డిసెంబర్ 17వ రోజు. ఈరోజుకి కరెక్ట్ సంవత్సరం అయింది. వారిచ్చిన ఆరు గ్యారంటీలకు తొలి సంతకం పెట్టిన తరువాత ఈ సభలో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పారు. కనీసం చట్టబద్ధత కల్పించి, చట్టబద్ధత ప్రకారం ఆరు గ్యారంటీలు అమలు చేసినా కూడా రాష్ట్రప్రజానీకానికి లాభం జరిగి ఉండేది. ఆరు గ్యారంటీలు కానివ్వండీ, ప్రజలకిచ్చిన హామీలు కానివ్వండీ ఏవీ ఇంప్లిమెంట్ చేయకుండా ఈ రకంగా లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి దివాళ రాష్ట్రంగా చేయడం చాలా బాధాకరం.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, మహేశ్వర్ రెడ్డిగారు చెప్పినట్లుగా ఎఫ్ఆర్‌బిఎం లిమిట్స్ దాటి అప్పులు చేయడానికి ప్రయత్నం చేయడం లేదు, చేయం కూడా. మేము చాలా స్పష్టంగా ఎఫ్ఆర్‌బిఎం యాక్ట్‌ని అమలు చేయడమే కాకుండా, అంతవరకూ కాకుండా ఇంకా వీలైతే తగ్గించుకొంటూ పోవాలనేదే మా ఆలోచన. కాకపోతే, 10 సంవత్సరాల్లో చేసిన విధ్వంసాన్ని మొదటి సంవత్సరంలోనే పూర్తిగా సరి చేయలేం. కాబట్టి, కొంత ఆ అప్పు

రూ.66,000 కోట్లు అది కంపల్సరి ఆర్‌బిఐ నుండే డిడెక్ట్ అవుతుంది. కాబట్టి, తప్పనిసరి పరిస్థితుల్లో కొంత అప్పు చేశాం ఆ అప్పు కట్టడానికి.

11.10 ఉ. అధ్యక్షా, చేసిన అప్పూ ఇంకా రాష్ట్రం ఆదాయం కూడా కలిపి కట్టాం. రూ.52 వేల కోట్లు అప్పు తెస్తే, రూ.66 వేల కోట్లు కట్టాం. బ్యాంకు గ్యారెంటీ పెట్టి, ల్యాండ్ తనఖా పెట్టి తీసుకుంటున్నారని మీరంటున్నారు. దాన్ని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కోసం ఐ.ఐ.సి. వాళ్ళు లోన్ తీసుకుని చేస్తున్నారు. రాష్ట్ర ప్రజల యొక్క ఆస్థుల్ని రాష్ట్రప్రజలకే ఉంచాలనేటువంటి ఆలోచనతోనే ఈ ప్రభుత్వం ఉంది.

ఒక పెద్ద ఆస్తిని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం.., అధ్యక్షా, మేము రాష్ట్రానికి ఔటర్ రింగ్ రోడ్డు ఆస్తి తయారు చేసిస్తే, దాన్ని వీళ్ళు 30 సంవత్సరాలకి అమ్మేసుకున్నారు. అధ్యక్షా, ఎట్లా ఉంటుందంటే, వీళ్ళు దానిని 30 సంవత్సరాలకు ఎవరికో లీజుకి ఇచ్చేసి, 30 సంవత్సరాల పాటు వచ్చే పన్నుల్ని మీరు వసూలు చేసుకోండి, ఆ డబ్బంతా మాకు కట్టేసి వెళ్ళిపోండని అన్నారు అధ్యక్షా.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అభ్యంతరం)

కానీ, మేము అట్లా చేయదలచుకోలేదు. మేము రాష్ట్ర ప్రయోజనాలను, రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను కాపాడతాం. వీళ్ళ లాగా చేయాలంటే, హరీష్ రావుగారి లాగా చేయాలంటే.., అధ్యక్షా, మనకొచ్చే ఆదాయమంతా కూడా పన్నుల ద్వారానే... టోల్ గేట్లా, పన్నులా, ఏదో ఒకటి. ఆ పన్నుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని మనం జాగ్రత్తగా లెక్కలేసుకొని ప్రజల కోసం ఖర్చుపెడుతూ ఉంటాం. వాళ్ళు 30 సంవత్సరాలకు ఆ టోల్‌గేట్‌లని లీజుకిచ్చేసి, 30 సంవత్సరాలకు వచ్చే డబ్బులని వీళ్ళు తీసుకున్నారు.

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అంతరాయం)

ఒకవేళ ఈ ప్రభుత్వం.., మేము కూడా రాబోయే 30 సంవత్సరాలకి కమర్షియల్ ట్యాక్స్ ద్వారా, ఎక్సైజ్ ద్వారా, మిగతా జీఎస్టీ ద్వారా వచ్చే ఆదాయమంతా ఏ అదానీ లాంటోళ్ళనో, అంటోనీ లాంటోళ్ళనో పిలిచి, 30 సంవత్సరాలకు వచ్చే టోల్ అంతా మీరు వసూలు చేసుకోండి, మాకు ఈ సంవత్సరమే ఆ 30 సంవత్సరాల డబ్బులిచ్చేయండి, ఆ 30 సంవత్సరాలది మాకు ఇప్పుడే ఇచ్చేయండని మేము కూడా చేస్తే,

(ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అంతరాయం)

రాబోయే ప్రభుత్వాలు ఎట్లా పాలన చేస్తాయి? అసలు అది అర్థవంతమైన ఆలోచనేనా? ప్రజాప్రభుత్వంలో ఎవరైనా బాధ్యత కలిగినటువంటి వాళ్ళు చేసే పనేనా? అధ్యక్షా, అది. ఆ రకంగా మేము చేయదలచుకోలేదు. మేము చేయము కూడా, అధ్యక్షా.

(క్లారిఫికేషన్స్ కోసం మైకివ్వాలంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి. ప్రశ్నోత్తరాలకు సమయం గంట సేపు. కానీ, గంటలో రెండే ప్రశ్నలయ్యాయి. ఇలా అయితే, మిగతా వారికి మనం న్యాయం చేసినట్లుండదు. దయచేసి, ప్రతి దానికీ ఇలా చేయకండి.

ఇప్పుడు ప్రశ్న నెం.588, గౌరవ మంత్రి గారూ...

ప్రశ్న నెం.588(13)

చెన్నూరులో ఆర్టీసీ బస్ డిపో

శ్రీ వివేక్ వెంకటస్వామి :-గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-

అ) చెన్నూరు ఆర్టీసీ డిపోను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా;

ఆ) సదరు డిపో ఏర్పాటుకు ప్రభుత్వ తీసుకున్న చర్యలు ఏమిటి; సదరు ప్రయోజనం కోసం గతంలో ఏదైనా భూమిని సేకరించారా;

ఇ) అయితే, సదరు డిపోను ఎప్పటిలోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమవుతుంది?

గౌరవ రవాణా మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామాత్యులు (శ్రీ పొన్నం ప్రభాకర్):- (అ) అవునండీ.

ఆ) 2022 డిసెంబరులో ప్రభుత్వం జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్ (డి.ఎమ్.ఎఫ్.టి.) క్రింద రూ.4.00 కోట్లను మంజూరు చేసింది. మొదటి విడతగా రూ.1.20 కోట్లను విడుదల చేయడమైనది. బస్ డిపో నిర్మాణం కొరకు ప్రభుత్వ భూమిని టిజిఎస్ఆర్టిసికి అప్పగించడమయింది.

ఇ) చెన్నూరులో బస్ డిపో నిర్మాణానికి టిజిఎస్ఆర్టిసి టెండర్లను పిలిచింది. 29.07.2023వ తేదీన విజయవంతమైన బిడ్డర్‌కు పనిని కూడా అప్పగించినాము. 31.05.2024న నిర్మాణాన్ని పూర్తి చేయవలసి ఉంది. కాంపౌండ్ వాల్ పని పూర్తి అయ్యింది. బేస్‌మెంట్ లెవల్ వరకు గదుల యొక్క నిర్మాణం, గ్యారేజ్ నిర్మాణ పనులు పూర్తయినాయి. అయితే, టిజిఎస్ఆర్టిసికి కేటాయించిన భూమికి సంబంధించి గౌరవ హైకోర్టు స్టే ఆర్డరు ఉన్నందున 05.01.2024న పనిని నిలిపివేయడమయింది. స్టే వెకేట్ చేయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్టే వెకేట్ అయిన వెంటనే పనులు పూర్తి చేయడమవుతుంది.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు శ్రీ వివేక్ వెంకటస్వామి గారూ...

శ్రీ వివేక్ వెంకటస్వామి:- థ్యాంక్యూ అధ్యక్షా. చెన్నూరు మారుమూల ప్రాంతం. చెన్నూరులో... 3 రాష్ట్రాలొస్తాయి. ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, తెలంగాణ. అందుగురించి ఈ డిపో చాలా ముఖ్యం. రోడ్ల మరమ్మతులు ఇంతకుముందు చాలా వరకు చేయలేదు. చాలా బస్సులు ఆగిపోవడం జరిగింది.

అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారికి నా విజ్ఞప్తి ఏమంటే, కోర్టులో స్టే వేకేట్ అయిన తరువాత, డిపో నిర్మాణం పూర్తి చేసిన తరువాత, ఇంతకు ముందు చెన్నూరు నుంచి సుపాకు వయా ఆల్గాం బస్ సర్వీస్ ఉండేది. దానిని ప్రారంభించాలి.

దానితోపాటు చెన్నూరు టు నక్కలపల్లి.. ఇక్కడ ఫారెస్ట్ ల్యాండ్ ఉండడం వల్ల, రోడ్డు సరిగ్గా లేకుండే. నేను ఎమ్మెల్యే అయిన తరువాత రూ.15 లక్షలు ఖర్చుపెట్టి ఆ రోడ్డుకు మరమ్మతులు చేయడం జరిగింది. ఆ బస్ సర్వీసుని కూడా రీస్టార్ట్ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

అదేవిధంగా చెన్నూరు నుండి హైదరాబాద్‌కు 5.00a.m. బస్ విషయం గౌరవ మంత్రి గారిని చాలాసార్లు కోరడం జరిగింది. ఇప్పటి వరకు ప్రారంభం చేయలేదు. ఈ బస్ సర్వీసుని కూడా తొందరగా ప్రారంభించాలని గౌరవ మంత్రివర్యులని కోరుతున్నాను.

అదేవిధంగా మంచిర్యాల టు చెన్నూరు వయా బీమారం.. ఇంకొక బస్ సర్వీసు. తరువాత ఆసిఫాబాద్ నుండి హైదరాబాద్‌కు పోయే బస్సులన్నీ కూడా మందమర్రి బస్ డిపోకి పోయి, దాని తరువాత హైదరాబాదుకు పోతే బాగుంటుంది.

అంతేగాక, జోడువాడ నేషనల్ హైవేలో అప్పట్లో రోడ్డు సరిగ్గా లేకుండె. ఆ రోడ్డుకు మరమ్మతులు చేయించడానికి నేను ఎంపీగా ఉండేప్పుడు రూ.15 కోట్లతో మరమ్మతులు చేసిన తరవాత, మళ్ళీ నేను ఎమ్మెల్యే అయిన తరువాత రూ.2 కోట్లతో ఆ రోడ్డు మరమ్మతులు కావడం జరిగింది. ఇప్పుడు ఇంకా ఎక్కువ ఆర్టీసీ బస్సులను చెన్నూరు నియోజకవర్గానికి అలాట్ చేయాలని గౌరవ మంత్రి గారిని నేను కోరుతున్నాను. థ్యాంక్యూ.

శ్రీ ఆది శ్రీనివాస్:- అధ్యక్షా, నాకు అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ప్రత్యేక ధన్యవాదాలు. రవాణా శాఖామాత్యుల వారికి మా ప్రాంత ప్రజల పక్షాన ఒక విజ్ఞప్తి.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో ఉన్నటువంటి వేములవాడ బస్ డిపోకు 20 బస్సులు కావాలనే ప్రతిపాదన ఒకటుంది. సుదూర ప్రాంతాల నుండి వచ్చేటువంటి భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని

కల్పించేందుకు కొత్తగా బస్సులను కేటాయించాలని కోరుతున్నాను.

దానితోబాటు సిరిసిల్ల డిపో, కోరుట్ల డిపో, జగిత్యాల డిపో... వేములవాడ ప్రాంతానికి అనుబంధంగా ఉన్నటువంటి ఈ నాలుగు ప్రాంతాలలో కూడా బస్సుల సంఖ్యను కొత్తగా పెంచినట్లయితే, సుదూర ప్రాంతాల నుండి వచ్చేటువంటి భక్తులకు మెరుగైన సేవలు అందించేటువంటి అవకాశముంటుంది కాబట్టి, నేను మీ ద్వారా ప్రభుత్వానికి మరియు గౌరవ మంత్రిగారికి బస్సుల సంఖ్యను పెంచవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అంతేకాకుండా, వేములవాడ నుండి కోరుట్లకు, కోరుట్ల నుండి వేములవాడకు రాత్రి 7 గంటల 40 నిమిషాలకే ఆఖరి బస్సు ఉండడం వల్ల అనేకమంది ప్రజలకి ఇబ్బందికరమైన వాతావరణం ఉందని అక్కడి ప్రజలంటున్నారు. కాబట్టి, ఆఖరి బస్సును రాత్రి 8 గంటల 30 నిమిషాలకు వేములవాడ నుండి కోరుట్లకు బయలుదేరేట్లుగా, అదేవిధంగా రాత్రి 8 గంటల 30 నిమిషాలకు ఆఖరి బస్సు కోరుట్ల నుండి బయలుదేరి వేములవాడకు వచ్చే విధంగా బస్సుల సౌకర్యాన్ని మెరుగుపరచాలని కోరుతున్నాను. అదేవిధంగా హైదరాబాదు నుండి పోయే బస్సులు కూడా ఆ ప్రాంతానికి రాత్రి తరువాత రావడం లేదు, అందుకు కూడా తగిన ప్రణాళిక ప్రకారం బస్సులను ఇవ్వాలని కోరుతున్నాను.

ఈ సందర్భంగా రెవిన్యూ శాఖామంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారికి ఒక విజ్ఞప్తి. ఇంతకుముందు ప్రశ్నలో నాకు అవకాశమివ్వాలని కోరాను. కొత్తగా మండలాలు ఏర్పాటు చేయాలనే అంశం వచ్చినప్పుడు మా నియోజకవర్గంలో మణేగూడెం అనే గ్రామాన్ని మండలంగా చేయాలనే డిమాండ్ ఉంది. దయచేసి ఆలోచన చేయవలసిందిగా, సందర్భం వచ్చినప్పుడు చూడవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. పాల్వాయి హరీశ్ బాబు:- అధ్యక్షా, సిర్పూరు నియోజకవర్గంలో కాగజ్‌నగర్ పట్టణం ఒక ఇండస్ట్రియల్ టౌన్. గతంలో మా తండ్రి గారు పాల్వాయి పురుషోత్తమ రావుగారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బస్‌స్టాండ్ నిర్మాణం జరిగింది. బస్ డిపో నిర్మాణానికి కూడా కొంత విలువైన భూమిని సేకరించి పెట్టడం జరిగింది. కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ పంప్ ఏరియాలో విలువైన భూమి అందుబాటులో ఉంది. మాది మారుమూల ప్రాంతం. వెనకబడ్డ ప్రాంతం. ఆదివాసులు, గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతం. మంత్రిగారు దయదలచి ఒక బస్‌డిపో ఏర్పాటు చేస్తే, దానికోసం సేకరించిన స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవచ్చు. ఎందుకంటే, దాని మీద వంద మంది కళ్ళున్నాయి. కాబట్టి, ఆ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవలసిన బాధ్యత మనపైన ఉన్నది. బస్‌డిపోగా డెవలప్ చేస్తే ఉభయతారకంగా ఉంటుందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. గతంలో నేను మంత్రిగారిని కలిసి విజ్ఞాపనపత్రం కూడా ఇచ్చాను. కాబట్టి, దయచేసి ఈ విజ్ఞాపనను స్వీకరించవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు, పెద్దలు చెన్నూరు శాసనసభ్యులు అడిగినట్లుగా వారి బస్‌డిపోకి సంబంధించి గతంలోనే డి.ఎం.ఎఫ్.టి. క్రింద ఫండ్స్ ఇచ్చాం. ప్రాసెస్‌లో ఉంది. కోర్టు స్టే వెకేట్ చేయడానికి కూడా వారి డిపార్ట్‌మెంట్ వారిని ఒకసారి పునఃసమీక్షించవలసిందిగా కోరుతూ, కోర్టు స్టే వెకేట్ కాగానే బస్‌డిపో నిర్మాణం చేస్తామని చెప్తున్నాను. నూతన బస్ రూట్ల గురించి వారు ప్రస్తావించారు. వారి నుండి లిఖితపూర్వకంగా తీసుకుని, వాటన్నింటినీ పరిశీలించి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తాం.

గౌరవ వేములవాడ శాసనసభ్యులు అడిగినట్లుగా, వేములవాడ రాజరాజేశ్వర స్వామి అంటే, దక్షిణ కాశీ లాంటి టెంపుల్. శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహిస్తారు. ప్రత్యేకంగా జాతరకు బస్సులను నడుపుతాం. అదేవిధంగా భక్తుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా రోజువారీ బస్సులు నడిపేటువంటి ప్రక్రియలో ఇప్పటికే వారి జిల్లా శాఖాధికారులకు సూచనలు చేయడం జరిగింది.

వేములవాడ, ధర్మపురి, కొండగట్టు... ఈ మూడు ప్రక్కప్రక్కనే ఉంటాయి. ఈ మూడు టెంపుల్స్‌కి సంబంధించి కూడా ఇంటర్నల్ బస్సులను నడపాలని... ఎందుకంటే, వేములవాడ వచ్చిన వాళ్ళు కొండగట్టు వెళ్తారు, కొండగట్టు నుండి ధర్మపురి వెళ్తారు కాబట్టి, వారికి ఆర్టీసీ పరంగా కూడా సౌకర్యం ఉండేవిధంగా చూస్తున్నాం. దీనికి సంబంధించి వారు కూడా కొన్ని కొత్త బస్సులడిగారు. అది కూడా లిఖితపూర్వకంగా తీసుకుంటామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

గౌరవ సిర్పూరు శాసనసభ్యులు అడిగినట్లుగా బస్‌డిపోకు సంబంధించి ప్రస్తుతానికి అవకాశం లేదు. ప్రస్తుతం జిల్లా కేంద్రాలైనటువంటి ములుగు, పెద్దపల్లి తీసుకున్నాం. ఇప్పటికి కూడా ఒక పాలసీగా జిల్లా కేంద్రాలు... ఎందుకంటే, దాదాపు 10, 12 ఏళ్ళ క్రిందటి డిపోలు తప్ప... మళ్ళీ రాలేదు కాబట్టి... ప్రస్తుత పరిస్థితుల్లో డిపోను ఏర్పాటు చేయలేం గానీ, పరిశీలనలో ఉంటుంది. తప్పకుండా స్థలానికి సంబంధించి మా శాఖాధికారులకు ఆదేశాలిచ్చి, మీరు ఏదైతే ఆర్టీసీకి డిపో కొరకు తీసుకున్న స్థలం ఉందో దానిని రక్షించుకుంటాం. దాంతోబాటుగా కొత్త రూట్లకు సంబంధించి కూడా పరిశీలన చేస్తామనే మాట మనవి చేస్తున్నాను.

11.20 ఉ. ఆర్.టి.సి.కి సంబంధించి 2,3 అంశాలుగా పేర్కొంటాను. ఆర్.టి.సి. 1958లో ఏర్పాటు చేసిన తరువాత, తెలంగాణలో 2014లో విభజన జరిగిన తరువాత, ఆనాడు 50 వేల మంది ఉద్యోగస్తుల సంఖ్య ఉంటే, ఇప్పుడు 2023 డిసెంబరు వచ్చే నాటికి 40 వేల మంది ఉద్యోగస్తులయ్యారు. దాని తరువాత కరోనా కారణంగా కావచ్చు, సమ్మె సందర్భంగా కావచ్చు బస్సుల సంఖ్య తగ్గించారు. ఇప్పుడు మహాలక్ష్మీ పథకం తరువాత గ్రామాలలో బస్సుల డిమాండ్ పెరిగింది. దానికనుగుణంగా ప్రభుత్వం ఆర్.టి.సి. బస్సులు కొత్తవి కొనుగోలు చేయడం తోబాటుగా ఆర్.టి.సి.కి ఒక ఖచ్చితమైన నిబంధన పెట్టుకొని, 15 సంవత్సరాలు దాటిన బస్సులన్నింటినీ స్క్రాప్ చేస్తా ఉన్నాం. అటువంటి బస్సుల రిప్లేస్‌మెంటుకు సంబంధించి కొత్తగా వెయ్యి బస్సులు ఆర్డర్ చేయడం తోబాటుగా తెలంగాణలోని అక్కాచెల్లెళ్లు, మహిళా సంఘాల దగ్గర నుంచి, మండలి సమాఖ్యల దగ్గర కూడా బస్సులు కొనుగోలు చేసి హైర్ పద్ధతిలో నడపడానికి ప్రభుత్వం పాలసీ నిర్ణయం తీసుకుంది. దాని తరువాత 2012 తరువాత నియామకాలు లేవు వాస్తవంగా. కానీ, మా ప్రభుత్వం వచ్చిన తరువాత 3,038 నియామకాలకు పర్మిషన్ ఇచ్చి పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరియు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు రాయడం జరిగింది. వాటన్నింటికీ సంబంధించిన నియామకాలు జరుగుతా ఉన్నాయి. దీనితోబాటుగా ఆర్.టి.సి. ప్రజా సంస్థ కాబట్టి, ఆర్.టి.సి.లో ప్రగతి రావాలంటే అందరి సభ్యుల సహకారం అవసరం కాబట్టి చిన్న అంశాన్ని చెబుతున్నాను. ఈ సందర్భంగా ఆర్.టి.సి.కి సంబంధించి arrears రూ.280 కోట్లు ఇచ్చాం. PRC 2015 నుండి పెండింగ్ ఉంటే 21 శాతం ఇచ్చినాం. ఉద్యోగ నియామకాలు చేపడుతా ఉన్నాం. కారుణ్య నియామకాలిచ్చాం. కొత్త బస్సులు కొంటా ఉన్నాం. ఇంకేదైనా ఆర్.టి.సి. పరంగా రూట్ల అంశం ఉంటే, గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను, కొత్త బస్సులు రాబోతా ఉన్నాయి. మహిళలకు సంబంధించి వారికొక అవకాశం వచ్చింది కాబట్టి, ఎక్కువ ఆర్.టి.సి. బస్సులను ఉపయోగించుకుంటా ఉన్నారు. గతంలో 40,50,60 శాతం ఉన్న ఆకుపెన్సీ వంద శాతం దాటిపోతున్న సందర్భంలో, ఆర్.టి.సి. ప్రగతి కొరకు మరియు పేద ప్రజలకు సంబంధించి ఒక లైఫ్ లైన్ అయినటువంటి ఆర్.టి.సి.కి మీ అందరి సహకారం ఉండాలని మీ ద్వారా కోరుతున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెం.639. .

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు

ప్రశ్న నెం.639(14)

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ)చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం హామీ ఇచ్చిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, దానిని ఎప్పటిలోగా ఏర్పాటు చేయడమవుతుంది ;

ఇ) అయితే, సదరు డివిజన్ ఏర్పాటు నిమిత్తం ఏదేని ప్రక్రియను ప్రారంభించడం జరిగిందా?

గౌరవ రెవెన్యూ మరియు గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖామాత్యులు (శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి):- (అ) అటువంటి హామీ ఏదీ ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వలేదు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) చేర్యాల డివిజన్ ఏర్పాటు నిమిత్తం సాధ్యసాధ్యాలను సిద్దిపేట జిల్లా కలెక్టరుగారు పరిశీలిస్తున్నారు.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- మంత్రిగారికి మొట్టమొదటి మీటింగ్‌లో కొత్త సభ్యునిగా నాకిక్కడ అవకాశమొచ్చినప్పుడు, నా మొట్టమొదటి రిక్వెస్ట్ కూడా రెవెన్యూ శాఖా మంత్రిగారికి ఆరోజున లెటర్ సబ్మిట్ చేశాను. చేర్యాల ప్రాంతం అనేది జనగాం నయోజకవర్గంలో ఉన్నా మొత్తం మన తెలంగాణ ప్రజల యొక్కకోట్లాదిమంది ఇలవేల్పు కొమురవెల్లి మల్లన్నకు ప్రాశస్త్యం కలిగిన స్థానం అది, వారు కొలువై ఉంటారు. ఇక్కడ అత్యంత ప్రాముఖ్యత కలిగిన నకాషి పెయింట్స్ కూడా ఇదే చేర్యాల ప్రాంతంలో ఉంటుంది, ఇక్కడ ఇప్పుడు ఐదు మండలాలున్నాయి. చేర్యాల, చేర్యాల టౌను, కొమురవెల్లి, దూల్మిట్ట, మద్దూర్. దీనికి సంబంధించినది ఇదెప్పుడో నియోజకవర్గం. చేర్యాల ప్రాంతం ఇంతకు ముందు నియోజకవర్గంగా ఉన్నది. పాత తాలుకా కేంద్రంగా ఉన్నది. అదే విధంగా ఈ ఐదు మండలాలకు సంబంధించి ఇవాళ ఒక్కొక్కరు ఒకొక్కదగ్గరకు పోవాల్సి వస్తుంది. పోలీస్ పని ఉన్నట్లయితే హుస్నాబాద్ వెళాల్సి వస్తుంది. రెవెన్యూ పని ఉన్నట్లయితే సిద్దిపేట పోవాల్సి వస్తుంది. వ్యవసాయ పని ఉన్నట్లయితే గజ్వేల్ పోవాల్సి వస్తుంది. నియోజకవర్గ పనులైతే జనగామ పోవాల్సి వస్తుంది. ఈ విధంగా అనేక పనులకు డిఫరెంట్ ప్లేసెస్‌కు పోవాల్సి వస్తుంది కాబట్టి, ఇది లాంగ్ పెండింగ్ సమస్య ఉంది కాబట్టి, ఇంతకు ముందు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిగారు ఎం.పి.గా ఉన్నప్పుడు అక్కడ జె.ఎ.సి. ఉద్యమం జరిగితే వచ్చి ఖచ్చితంగా మేము చేస్తామని, చేపిస్తామని హామీ ఇచ్చారు. మా అక్కకొండా సురేఖగారు మొన్న రెవ్యూ మీటింగ్‌లోకానీ, ఆ తరువాత కొమురవెల్లి వచ్చినప్పుడు, మిగతా చాలా సార్లు చెబితే ఖచ్చితంగా ఈ ప్రజల కోరిక తీరుస్తామని చెప్పి వారు కూడా మాటిచ్చారు.

అదే విధంగా, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ అనేది ఇదివరకే నిర్మితమై ఉన్నది, కాబట్టి కొద్దిమంది స్టాఫ్‌ను ఇచ్చినట్లయితే, ఎందుకంటే, గత నెలలోనే కోర్టుకు సంబంధించిన పర్మిషన్ కూడా వచ్చింది. కాబట్టి, మా విన్నపం ఏమిటంటే ఇప్పటికే మీరు రెవెన్యూ శాఖామాత్యులు కూడా మేమిచ్చిన లెటర్‌ను feasibility కోసం పంపించారు. వారు ఉమ్మడి వరంగల్ జిల్లాకి ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. అదే ఉమ్మడి జిల్లాలో ఇంతకంటే చిన్న ప్లేసైన ఏటూరు నాగారంని రెవెన్యూ డివిజన్‌గా చేసి ఉన్నారు. కాబట్టి feasibility అవసరముంది, ప్రజల యొక్క కోరికున్నది, ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ ఉన్నది, కోర్టు ఉన్నది, చాలా చారిత్రక ప్రదేశం, ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రతి గ్రామంలో కూడా వందలమంది... 95 మంది చనిపోయిన వీరబైరాన్‌పల్లి ఉంది, 30 మంది చనిపోయిన కూటిగల్ ఉంది. మొత్తం గ్రామాలల్లో ప్రతి గ్రామం కూడా ఒక చారిత్రక ప్రదేశం. అవసరమున్నది, ప్రజలు కోరుతున్నారు కాబట్టి, శీనన్నని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి ఏదైతే feasibility కోసం పంపించారో, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిగారు ఆనాడు ఎం.పి.గా వారికేదైతే హామీ ఇచ్చారో, ఈమధ్య సురేఖగారు కూడా ఇస్తామని చెప్పి ఒక హామీ ఏదైతే ఇచ్చినో దయచేసి వెంటనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటును ఆమోదించి, ప్రకటించవలసిందిగా, దాని ఒక్క feasibility గా వెంటనే చేయవలసిందిగా మీ ద్వారా మంత్రులను, ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

(గౌరవ రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు) శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- గతంలో గౌరవ సభ్యులు విప్‌గారు బీర్ల ఐలయ్య, శ్రీహరిగారు, ఇప్పుడు మాట్లాడిన గౌరవ సభ్యులు రాజేశ్వర్ రెడ్డిగారు చెప్పినవన్నీ కూడా ప్రాబ్లమాటిక్ రెవెన్యూ డివిజన్స్ అని నాకు తెలుసు అధ్యక్షా. ఎందుకంటే, ఆలేరులో నేను ఎం.పి.గా ఉన్నప్పుడు నా పరిధిలోకి వచ్చే మక్తల్‌లో కూడా వనపర్తి, నారాయణపేట రెండు జిల్లాలకు... చేర్యాలదైతే గత ప్రభుత్వం ఎంత అన్యాయం చేసిందంటే ఆ ప్రజలకు, చేర్యాల అంటే పోరాటాల గడ్డ, అదొక్కప్పుడు Assembly Constituency, ఆ constituency ని పోలీసు పని మీద హుస్నాబాద్ ఏసిపి దగ్గరకు పోవాలె, అగ్రకల్చర్‌కు సంబంధించి గజ్వేల్‌కు పోవాలె, రెవెన్యూ పని మీద కలెక్టర్ దగ్గరికి పోవాలంటే సిద్దిపేట పోవాలె. దానిని ముక్కలు, చెక్కలు చేసి, అసలప్పుడు రెవెన్యూ మినిస్టర్ లేకుండే, ప్రభుత్వం ఉన్నదా, లేదా తెల్వదు ఎలా చేశారో అర్థం కాలేదు. దాని మీద మేము మూడు రోజులు నిరాహారదీక్ష చేసినాం. రిలే నిరాహారదీక్షలు, ప్రజాసంఘాలు, ఈరోజు నేను మంత్రిగా..గతంలో దాని గురించి పోరాటం చేశాను, అది న్యాయమైన కోరిక, ఆలేరు గానీ చేర్యాల గానీ, మక్తల్‌గానీ, ఇలాంటివి 7,8 ఉన్నాయి. సహచర మంత్రివర్యులు గౌరవనీయులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని, వారి ద్వారా ముఖ్యమంత్రిగారిని, ఒక మంత్రిగా నేను మాట్లాడుతాను కానీ, సభ్యులు రాజేశ్వర్ రెడ్డిగారు చెప్పినట్లు కొమురవెల్లి దేవస్థానంతోబాటు, అసలు ఇబ్బందులు కాదు అధ్యక్షా, ప్రజాసమస్యలు వేరు, ఆర్.డి.ఒ. ఆఫీస్ అనేది ముఖ్యం. తర్వాత జె.సి., కలెక్టర్.. ఎక్కడ తిరగాలి సామాన్య పేదవాడు? దీని మీద గౌరవ రెవెన్యూ మినిస్టర్‌గారికి as a collegue Minister రిక్వెస్ట్ చేస్తున్నాను, జెన్యూన్ కోరికలను, మనం మన సభ్యులైనా, ఆ సభ్యులైనా, నా రిక్వెస్ట్ అయినా దానిని కన్సిడర్ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. రాష్ట్రంలో ఎక్కడెక్కడైనా ఇలాంటివి చేస్తే ప్రజలకు అందుబాటులో ఉన్నట్లుంటది. వనపర్తి నాలుగు మండలాలకు కలిపి ఒక జిల్లాగా ఉంది. ములుగు నాలుగు మండలానికి ఒక జిల్లా ఉంది, నారాయణపేట 5 మండలాలకు ఒక జిల్లా ఉంది. రెవెన్యూ డివిజన్‌ని 5 మండలాలకు ఒక మునిసిపాలిటీ చేస్తే పెద్ద నష్టం ఏమీ లేదు. గత ప్రభుత్వం తప్పు చేసింది. మన ప్రజాపాలన నుంచి ఇందిరమ్మ పాలన, మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం అనే ప్రజలు మనకు పట్టం గట్టారు. దానిని మీరు ఆలోచించాలని గౌరవ మంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్:- మా ధర్మపురి నియోజకవర్గంలోకి ప్రపంచం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు వస్తుంటారు అధ్యక్షా. పెద్దయెత్తున రైతాంగానికి రైతు ఆధారితమైనటువంటి 90 శాతం ప్రాంతం. గతంలో ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలు రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి పట్టించుకోకపోతే మా ప్రాంత ప్రజలు ఎన్నో నిరసనల రూపంలో తెలియజేశారు. గతంలో ప్రజలు రోడ్లు ఎక్కి ధర్నాలు చేస్తూ నిరసనలు తెలియజేశారు. అపోజిషన్ నుండి మేము కూడా ఆ ధర్నాలో పాల్గొన్నాం. దయచేసి కొత్తగా ఏర్పడిన రెవెన్యూ డివిజన్ కోసం feasibility కి మాకు కూడా అవకాశమివ్వాలని చెప్పి గౌరవ రెవెన్యూ శాఖా మంత్రివర్యులకు మీ ద్వారా మనవి చేస్తున్నాను అధ్యక్షా.

11.30 ఉ. శ్రీ కె.ఆర్. నాగరాజు కె. :- అధ్యక్షా, పెద్దలు మినిస్టరు కోమటి వెంకటిరెడ్డిగారు చెప్పినట్టుగా నా వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రజలు పలు రకాల ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి వాళ్ళు నాకే ఫోన్ చేసి సార్ ఎక్కడికి పోవాలి, ఏ ఆఫీసుకి పోవాలి, ఏ కలెక్టరుని కలవాలని అడుగుతున్నారు.

గత ప్రభుత్వం చేసిన పాలనను అది తుగ్లక్ పాలన అనాలో లేదా ఏమనాలో నేను చెప్పలేను. ఇష్టారాజ్యంగా .. ఇష్టారాజ్యంగా చేసి ప్రజలను ముప్పుతిప్పలు పెట్టారు. ఆర్.డి.ఓ ఆఫీసు వరంగల్‌లో ఉంటే, కలెక్టరు ఆఫీసు హన్మకొండలో ఉంది, పోలీస్‌స్టేషన్ వర్ధన్నపేటలో ఉంటే అటు పరిగెత్తాలి. ఈ విధంగా lot of confusion in the public అధ్యక్షా.

మునిసిపాలిటీలను అప్‌గ్రేడ్ చేశారు. మా తండా వాసులు, పాపం చాలా బీద ప్రజలు అధ్యక్షా. వర్ధన్నపేటను మునిసిపాలిటీ చేశారు, అందులో సుమారు ఏడెనిమిది తండాలను కలిపారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చే ఉచిత కరెంటుకు పాపం వాళ్ళు అర్హులు కాకుండా పోయారు అధ్యక్షా. తండాలను, నేను ముఖ్యమంత్రిగారికి కూడా రిక్వెస్టు చేస్తూ పత్రాలు ఇవ్వడం జరిగింది. అక్కడ వున్న వాళ్ళు మేము ఎలక్షన్లలో పాల్గొనము, బైకాట్ చేస్తాము అంటే నేను మాట ఇచ్చాను అధ్యక్షా. మీరు నా తండా వాసులు, నేను తప్పనిసరిగా సమస్యను మంత్రిగారి దృష్టికి తీసుకుపోతాను అని మాటిచ్చాను. కాబట్టి ఆ మునిసిపాలిటీ నుంచి ఆ తండాలను తొలగించి పాపం ఆ తండావాసులను అన్ని విధాలుగా ఆదుకోవాలని శ్రీనివాసరెడ్డిగారిని కోరుతున్నాను అధ్యక్షా. థాంక్యూ.

డా. భూక్యా మురళీనాయక్:- ధన్యవాదాలు అధ్యక్షా. మాది మహబూబాబాద్ నియోజకవర్గం. నూతనంగా ఏర్పడినటువంటి ఇనుగుర్తి మండలం 2014వ సంవత్సరంలో బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మండలంగా చేస్తామని మాటివ్వడం జరిగింది. కాలయాపన చేసి మళ్ళీ 2018 ఎలక్షన్‌లో కూడా మమ్మల్ని గెలిపించండి మేము మండలం చేస్తామని తిరిగి వాగ్దానం తీసుకుని మరొక్కసారి అక్కడున్న శాసన సభ్యుడు గెలవడం జరిగింది అధ్యక్షా. కానీ ఇనుగుర్తి మండలం మొండిచేయి అయింది. మళ్ళీ 2023వ సంవత్సరంలో ఓడిపోతున్నామని తెలిసి హుటా హుటిన ఒక మూడు నెలలకు ముందే ఇనుగుర్తిని మండలం చేస్తామని ప్రకటించడం జరిగింది. అదే మండలాన్ని కనుక ముందుగా ఏర్పాటు చేసి ఉంటే అక్కడున్నటువంటి ప్రభుత్వ కార్యాలయాలకు పరిపాలన సౌలభ్యం ఉండేది. అందుకే మహబూబాబాద్ ప్రజల తరఫున నేను ఒక్కటే కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు, అదేవిధంగా ముఖ్యమంత్రి సలహాదారులు నరేంద్రరెడ్డి గారి ద్వారా, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గారికి తెలియజేసేదేమిటంటే పరిపాలనా సౌలభ్యం కొరకు అక్కడ ఎం.పి.డి.ఒ, ఎం.ఆర్.ఒ ఆఫీసుతోపాటూ పోలీస్ స్టేషన్ కూడా నిర్మించాలని నేను తెలియజేస్తున్నాను. ముఖ్యంగా మన రవాణా శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ గారికి తెలియజేసేది ఒక్కటే అధ్యక్షా. గతంలో నేనొక రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది. గూడూరు మండలంలో అది కేవలం గిరిజన ప్రాంతం. అక్కడ భూపతిపేట గ్రామంలో నేషనల్ హైవే 365 రాకముందే, భూపతిపేట గ్రామంలో ఒక బస్‌స్టాండ్ ఉండేది. ఆ నేషనల్ హైవే వచ్చిన తరువాత అక్కడవున్న బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆ బస్‌స్టాండ్‌ని కబ్జా చేసుకుని, అక్కడ వాళ్ళు ఒక హోటల్ నిర్మించడం జరిగింది. భూపతిపేట నుంచే అక్కడున్న భీమునిపాదం, లైన్ తండాలు దగ్గర దగ్గర పది గ్రామాలకు వెళ్ళాల్సిన రైతు సోదరులు ఆ బస్‌స్టాండ్‌లోనే వారు సేద తీర్చుకునే క్రమంలో, ఆ బస్‌స్టాండ్‌నే ఆక్రమించుకుని బి.ఆర్.ఎస్ పార్టీ వాళ్ళు హోటల్ నిర్మించడం జరిగింది అధ్యక్షా. నేను రవాణా శాఖా మాత్యులకు ఒకటే చెపుతున్నాను. దయవుంచి తిరిగి ఆ బస్‌స్టాండ్‌ని పునరుద్ధరించాలి. అక్కడ విచారణ జరిపి హోటల్ స్థానంలో బస్‌స్టాండ్‌ని నిర్మించాలని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ రామ్‌రావ్ పవార్:- అధ్యక్షా, మా ముథోల్ నియోజకవర్గంలో 2023వ సంవత్సరం, సెప్టెంబరు నెలలో మాలెగాం, బేల్‌తోరడాలను మూడు మండలాలుగా చేస్తామని హామీ ఇచ్చారు. మొన్న ఏదైతే 30 మండలాలకు జి.ఓ ఇచ్చారో అందులో మా మండలాలు లేవు. దయచేసి మా ఈ మూడు మండలాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను.

శ్రీ అనిల్ జాదవ్:- ధన్యవాదాలు అధ్యక్షా. బోథ్‌ని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని మా నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం. నా నియోజకవర్గం విస్తీర్ణంలో 130 కిలోమీటర్లు ఉంటుంది కాబట్టి రెవెన్యూ డివిజన్ చేస్తే బాగుంటుంది. మా ప్రాంతం నుంచి ఆదిలాబాద్‌కి వెళ్ళాలన్నా దాదాపు 100 కిలోమీటర్లు వెళ్ళాలి, ఉట్నూరులో ఉన్న పోలీస్ డివిజన్ ఆఫీసుకు వెళ్ళాలన్నా 80 కిలో మీటర్లు వెళ్ళాలి. నా నియోజకవర్గం విస్తీర్ణంలో కానీ పది మండలాలు

ఉన్న నా బోథ్ నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలి. ఎన్నికల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు మాటిచ్చిన విషయం ప్రజలందరికీ తెలుసు కాబట్టి ఖచ్చితంగా బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలని మా నియోజకవర్గ ప్రజలందరూ కోరుతున్నారు. మా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క గారు కూడా మాటిచ్చారు. రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డిగారికి కూడా.. మా ప్రాంతం గిరిజన ప్రాంతం, రోడ్డు సౌకర్యాలు కూడా లేని మారుమూల ప్రాంతం. బస్సు సౌకర్యం కూడా తక్కువగా ఉంటుంది. ఆదిలాబాద్ వెళ్ళాలన్నా కానీ కష్టంగా ఉంటుంది. కాబట్టి ఖచ్చితంగా బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలని ఈ సభద్వారా కోరుతున్నాను. థాంక్యు.

శ్రీ బి.మనోహర్ రెడ్డి:- అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మా తాండూరు నియోజకవర్గంలో పెద్దదేవుని మండలంలో ఉన్న తట్టేపల్లిని మండలంగా చేయాలని చాలా రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు కూడా చేయడం జరిగింది. అక్కడ ఫీజిబిలిటీకూడా ఉంది. ఖచ్చితంగా తట్టేపల్లిని మండలంగా చేయలని మీ ద్వారా గౌరవ రెవెన్యూ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. థాంక్యు.

శ్రీ జానంపల్లి అనిరుధ్ రెడ్డి:- Sir, thank your giving me this opportunity. జడ్చర్ల రెవెన్యూ డివిజన్‌గా కావాలని ఎప్పటినుంచో అక్కడ నిరసనలు తెలుపుతున్నారు. గత ఎం.ఎల్.ఎ ఎలక్షన్లప్పుడు ఇస్తామని చెప్పి, ఎలక్షన్లు తరువాత పట్టించుకోకపోవడం జరిగింది అధ్యక్షా. Jadcherla is next happening place అధ్యక్షా తెలంగాణలో. జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా, కొల్లూరును మండలంగా చేయాలని కోరుకుంటున్నాను. థాంక్యు.

శ్రీ వెడ్మా బొజ్జు:- ధన్యవాదాలు అధ్యక్షా. ఖానాపూర్ నియోజకవర్గంలో వున్న ఖానాపూర్‌ని కూడా రెవెన్యూ డివిజన్ చేయాలని అనేక రోజుల నుంచి డిమాండ్ ఉంది. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత ఆరోజుల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు తప్పకుండా రెవెన్యూ డివిజన్ చేస్తామని మాటివ్వడం జరిగింది. అబద్ధపు మాటలతో రెండుసార్లు అక్కడ గెలవడం జరిగింది. వారు అబద్ధం చెపుతున్నారనే ఆలోచనతో పోయినసారి ఎలక్షన్లలో ఈ ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని పట్టుపట్టి ఆ ప్రాంత వాసులు కూడా అనేక సందర్భాలలో ధర్నాలు కూడా చేయడం జరిగింది. ఖానాపూర్‌ని రెవెన్యూ డివిజన్ చేయడం అవసరం కాబట్టి, నేను రెవెన్యూ మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి ఖానాపూర్ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా సిద్దిపేటనుంచి వచ్చే బస్సులను కొన్ని ప్రాంతాలలో రూట్‌ని మళ్ళించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. దాన్ని కూడా పరిగణనలోనికి తీసుకోవాలని పొన్నం ప్రభాకర్ గారిని కోరుతున్నాను. థాంక్యు.

శ్రీ పి. సంజీవ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. మా నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి మండలం చాలా పెద్ద మండలం. సుమారు 14 గ్రామపంచాయితీలతో ఒక మండలానికి ప్రపోజల్ పెట్టడం జరిగింది. గత ప్రభుత్వంలో కూడా హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టడం జరగలేదు. కాబట్టి తడ్కల్ మండలాన్ని ప్రకటించినట్లే ప్రకటించి మళ్ళీ విత్‌డ్రా చేశారు కాబట్టి తడ్కల్‌ని మండలం చేయాలని మీద్వారా రెవెన్యూ మంత్రిగారిని కోరుతున్నాను.

11.40 ఉ. **శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**:- అధ్యక్షా, గౌరవ సభ్యులు కొంతమంది డివిజన్ల గురించి, కొంతమంది మండలాల గురించి ఈ సభలో ఉన్న సహచర సభ్యులు చాలామంది అడిగారు. ముందు పల్లా రాజేశ్వర్ రెడ్డిగారి డివిజన్ గురించి, వారితో పాటు మా సహచర మంత్రివర్యులు, బావగారు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు కూడా దాన్ని ఆథరైజ్ చేశారు. అది కలెక్టర్‌గారి పరిశీలనలో ఉందని మరొక్కసారి తెలియజేసుకుంటూ, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ గారి ధర్మపురి డివిజన్ కానివ్వండి, నాగరాజుగారి వర్ధన్నపేట డివిజను, అదే రకంగా కార్పొరేషన్‌లో ఉన్న కొన్ని గ్రామాలను డిలీట్ చెయ్యమని అడిగారు. నేను కూడా అక్కడ ఒక సభకు వెళ్లినప్పుడు అక్కడున్న గిరిజనులు డీనోటిఫికేషన్ ఇవ్వమని అడగడం

జరిగింది. తప్పకుండా దానిని కూడా పరిశీలిస్తాము. అదే రకంగా మహబూబాబాద్‌కి సంబంధించి మండలం అడగడం జరిగింది. ముథోల్‌కి సంబంధించిన శాసన సభ్యులు మూడు మండలాలు అడగడం జరిగింది. బోథ్‌కి సంబంధించిన శాసన సభ్యులు రెవెన్యూ డివిజన్ గురించి అడిగారు. తాండూరుకి సంబంధించిన శాసన సభ్యులు మండలం గురించి అడగడం జరిగింది. జడ్చర్ల శాసన సభ్యులు డివిజను, మరియు కొన్ని మండలాల గురించి అడగడం జరిగింది. వేములవాడ గురించి శీనన్న చెవిలో చెప్పిపోయారు మాకు మన్నెగూడ మండలం కావాలని. దాని గురించి కూడా చెప్పడం జరిగింది. అదేరకంగా ఖానాపురంకి డివిజన్ కావాలని గౌరవ శాసన సభ్యులు అడగడం జరిగింది. నారాయణ్‌ఖేడ్‌కి మండలం కావాలని సంబంధిత శాసన సభ్యులు కోరడం జరిగింది. అక్కడ నుండి వేముల వీరేశం అన్న అక్కడి నుండి చెయ్యెత్తుతున్నాడు. మాకూ ఒక మండలం కావాలని వారు అడుగుతున్నారు. ఇంకా ఈ సభలో ఉన్న సభ్యులు చాలామంది మండలాలు కావాలని అడగడం జరుగుతున్నది. తప్పకుండా ఏవైతే మండలాలు అడుగుతున్నారో వాటిని సంబంధిత అధికారుల నుండి రిపోర్టులు తెప్పించుకుని, ఫీజిబిలిటీ చూసి, ఫీజిబిలిటీ ఉంటే ఈ ప్రభుత్వం భేషజాలకి పోకుండా, మండలాలుకాని, డివిజన్లు కాని తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా ప్రధానంగా మనం ఇక్కడ ఒక విషయాన్ని గమనించవలసి ఉంది.

గత ప్రభుత్వంలో 31 మండలాలు, రెండు డివిజన్లు ఆనాటి ప్రభుత్వం ఏర్పాటుచేసి, నాకు తెలిసి ఇప్పటికి more than two years కావస్తున్నది. ఈ 31 మండలాలకు గాని, రెండు డివిజన్లకి ఇప్పటికీ cadre strength లేదు. ఆనాటి ప్రభుత్వంలో మండలాలిచ్చారు, డివిజన్లిచ్చారు. కాని cadre strength ఆనాడు ఇవ్వలేదు. ఇప్పటికీ ప్రాసెస్‌లో ఉంది, పూర్తి కాక, పేరుకి మండలాలు, డివిజన్లు ఇచ్చామే తప్ప ప్రభుత్వపరంగా ఆనాడు, వాటిని ఈ నాటికి కూడా full-fledged గా, ఆఫీసులుగాని, టీమ్‌కాని లేని మాట ముమ్మాటికి వాస్తవం.

గౌరవ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారు అడిగినట్లు అది నిజం. నేను కూడా accept చేస్తున్నాను. ఒక నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాలు ఉంటే, రెండు మండలాలు ఒక డివిజన్‌లో, రెండు మండలాలు ఒక డివిజన్‌లో, మరొక మండలం ఇంకొక డివిజన్‌లో ఉందని చెప్పారు. గౌరవ సభ్యులకు, రాష్ట్రప్రజలకు ఇంకొక విషయం విన్నవించదలచుకున్నాను. ఒక డివిజన్‌లోనే కాదు, ఒక నియోజకవర్గం మూడు, నాలుగు డివిజన్లలోనే కాదు, మూడు, నాలుగు జిల్లాల్లో కూడా ఉన్నాయి. ఉదాహరణకి ఇల్లందు ఉంది. అది నాలుగు జిల్లాల్లో ఉంటుంది. అదే విధంగా సహచర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌గారి నియోజకవర్గం మూడు జిల్లాల్లో ఉంటుంది. ఈ రకంగా ఒకటి, రెండు, మూడు కాదు, రాష్ట్రవ్యాప్తంగా అనేక నియోజకవర్గాలు సింగిల్ జిల్లాలో ఎక్కడా లేదు, కనీసం రెండు జిల్లాల్లో కూడా లేదు.

3, 4 జిల్లాల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గం ఉంది. అదేరకంగా మూడు, నాలుగు డివిజన్లలో కూడా ఉంది, ఒక్కొక్క నియోజకవర్గం. అంటే మేము ఈనాడు అధికార పార్టీలో ఉన్నామని కాదు, గత ప్రభుత్వాన్ని విమర్శించడం కొరకు కాదు గాని, నిజంగా చాలా ఇబ్బంది ఉంటది. ఒక శాసన సభ్యుడు ఒక కలెక్టర్‌గారితోనో, ఒక ఎస్పీగారితోనో, ఒకరో, ఇద్దరో ఆర్‌డీవోలతోనో తరచుగా ప్రజల సమస్యల కోసం, ప్రజల కష్టాలు తీర్చడం కోసం, వారు అడిగే రిప్రజంటేషన్లు సార్టవుట్ చేయడానికి వీలుగా ఉండేది. కాని ఆ నాటి ప్రభుత్వం ఎందుకు ఆ ఆలోచనతో, జిల్లాలను విభజన చేసేటప్పుడుగాని, నియోజకవర్గాన్ని విడగొట్టేటప్పుడుగాని, లేకపోతే డివిజన్లు ఏర్పాటు చేసేటప్పుడు ఆ ఏరియా డివిజన్లో ఏర్పాటుచేస్తే వెసులుబాటుగా ఉండేది. అలా కాకుండా చెల్లాచెదురుగా, ఏ నియోజకవర్గ శాసన సభ్యుడు ఆ నియోజకవర్గ పరిపాలన

మీద దృష్టి పెట్టకుండా ఉండే విధంగా scatter చేశారు. ఆ రకంగా చేయడం వలన ఆ శాసన సభ్యులకు ఎంత ఇబ్బంది కలుగుతుందో ఆనాడు ప్రతిపక్షంలో ఉండి ఈనాడు అధికారంలో ఉన్న మాకే కాదు, ఆనాడు అధికారంలో ఉండి ఈనాడు ప్రతిపక్షంలో ఉన్న శాసనసభ్యులకు కూడా చాలా ఇబ్బందవుతున్న మాట వాస్తవం. ప్రధాన ప్రతిపక్షంతో పాటు మిగతా ప్రతిపక్షాలు అన్నీ మనస్ఫూర్తిగా దీని గురించి ఒకసారి re-think చేయాలని, గౌరవ ముఖ్యమంత్రిగారితో, అధికారంలో ఉన్న మా శాసన సభ్యులు, మంత్రులతో తప్పకుండా చర్చించి, పాజిటివ్‌గా ఒక కంక్లూజన్ తీసుకురావాలంటే పరిపాలనా పరంగా ఇబ్బందవుతున్న విషయం మీకు కూడా అర్థమయింది కాబట్టి ఆరోజు జరిగిన పొరపాటుని ఈ ప్రభుత్వం సరిదిద్దడానికి సిద్ధంగా ఉంది. ఆ ప్రతిపాదనలను మీరంతా తప్పకుండా అంగీకరిస్తే క్యాబినెట్లో చర్చించి, తప్పకుండా తీసుకురావడానికి, గౌరవ శాసన సభ్యులు అడిగిన వాటన్నిటిని పాజిటివ్‌గా ఈ ప్రభుత్వం ఆలోచన చే స్తుంది. ఫీజిబిలిటి రావడంతోనే వాటి మీద ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని గౌరవ అధ్యక్షులవారి ద్వారా ఈ సభకు తెలియజెస్తూ సెలవు తీసుకుంటున్నా.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న నెం. 421.

L.A.Q. No. 421(15)

19-A PACKAGE WORKS OF KALESWARAM PROJECT

Sri Patlolla Sanjeeva Reddy:- Will the Minister for Irrigation be pleased to state:

a) the stage at which 19-A package works of Kaleshwaram Project stands at present;

b) the time by which the said works will be completed;

c) the funds allocated for completion of the said package works?

HON'BLE MINISTER FOR IRRIGATION (SRI NALAMADA UTTAM KUMAR REDDY):- (a) The package-19-A works consists of two main components.

i.Feeding of Singur Reservoir: The fresh proposals for alternative economical alignment for feeding the Singur reservoir are under preparation.

ii. Creation of 39,000 Acres new ayacut: The original contemplated 39,000 Acres Ayacut under Package – 19A is now proposed under Peddareddypet Lift Scheme is under examination.

b) It is proposed to complete the works in the next two years.

c) Appropriate funds will be allocated for the works.

శ్రీ పట్లోళ్ల సంజీవరెడ్డి:- అధ్యక్షా, అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. గౌరవ మంత్రివర్యులు జవాబు చెప్పినందుకు వారికి కూడా ధన్యవాదాలు. 19–ఎ ప్యాకేజి ఏదైతే ఏర్పాటు చేయబడిందో అది కాళేశ్వరంలో ఒక భాగం. సింగూరుకి లిఫ్ట్ చేసి నీళ్లు కాళేశ్వరం ద్వారా అక్కడ సాగునీటికి ఉపయోగపడే విధంగా ప్లాన్ చేయబడింది. కాని అధ్యక్షా, తమరి ద్వారా ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్నాను అప్పటి గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు 21 ఫిబ్రవరి 2022లో ఈ ప్యాకేజి పనుల కొరకు ఫౌండెషన్ స్టోన్ వేయడం జరిగింది. దానికి అదనంగా బసవేశ్వర అనే ప్రాజెక్టు కొత్తగా కలిపారు. అది ఈ కాళేశ్వరం ప్రాజెక్టు నీటిమీదనే డిపెండ్ అయి ఉంది. కాని వారు ఆ నాడు ఫౌండెషన్ వేసిన తరువాత కూడా కొత్త ప్రభుత్వం ఏర్పడినంత వరకు, రెండు సంవత్సరాల వ్యవధి ఉన్నా కూడా ఎలాంటి చర్యలు చేపట్టలెదు. అయితే మొన్న రీసెంట్‌గా ఎంక్వైరీ చేస్తే 19–ఎ ప్యాకేజి ఏదైతే ప్రపోజ్ చెయబడిందో దానికిప్పటి వరకు ఒక్కపైసా అలాట్‌మెంటు లేదు. ఇంకా సర్వే స్టేజిలో ఉంది. మరి సర్వే జరిగి, నిధులు కెటాయించినటువంటి 17,18,19 ప్యాకేజి పనులే గత పది సంవత్సరాలుగా ఇంకా పూర్తి కాలెదు. మరి

19-ఎ ప్యాకేజి పనులు త్వరలో అవుతాయని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే సింగూర్ వాటర్ కొరకు నారాయణ్‌ఖేడ్ ప్రజలే ఎక్కువ భూములు కోల్పోవడం జరిగింది. నారాయణ్‌ఖేడ్ ప్రాంతం వ్యవసాయానికి అనుగుణంగా లేక ప్రజలు వలసలు పోతుంటారు. మా నియోజకవర్గంలో గిరిజన జనాభా second highest population in the district. అయితే వారందరూ కూడా ప్రతి సంవత్సరం 3,4 నెలల పాటు జీవనోపాధి కొరకు బయటకు పోతుంటారు.

11.50 ఉ. అట్లాంటిది మా పరివాహక ప్రాంతం మంజీరా నదికి ఎక్కువగా ఉంది. అక్కడ ఎలాంటి సదుపాయాలు లేనందున జీవనోపాధికి కూడా కష్టంగా ఉంది. కాబట్టి అక్కడ ఇరిగేషన్ ప్రాజెక్టులు టేకప్ చేయాలని చెప్పినా కూడా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. గత ప్రభుత్వం కూడా ఏదో కంటి తుడుపు చర్యగా బసవేశ్వర ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. మేము మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఆ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినటువంటి బసవేశ్వరా, సంగమేశ్వరా ప్రాజెక్టులున్నాయి. ముఖ్యంగా నారాయణఖేడ్‌కు సంబంధించి బసవేశ్వరా ప్రాజెక్టు నీటికి 19-A ప్యాకేజీకి బడ్జెట్ కేటాయించి, ఇంక ఇప్పటికీ సర్వే స్టేజ్‌లోనే ఉందంటే మీరు అర్థం చేసుకోవచ్చు. మంత్రిగారిని నేను కోరేదేమంటే ఎంత బడ్జెట్ అవసరం ఉంటుందో అంత బడ్జెట్‌ను కేటాయించి, 19-A ప్యాకేజీని అతి త్వరగా పూర్తి చేసి సింగూర్‌లో నీళ్లు వచ్చే విధంగా కృషి చేయాలని మీద్వారా కోరుతున్నాను. మరొక చిన్న విన్నపం ఏమిటంటే ఇది పూర్తి అయ్యేసరికి ఎంత సమయం పడుతుందో తెలియదు. రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. బసవేశ్వర ప్రాజెక్టు, సంగమేశ్వర ప్రాజెక్టులు క్యాన్సిల్ చేస్తారనే అపోహ ప్రజలలో ఉంది. కానీ పార్లమెంట్ ఎన్నికల సమయంలో వచ్చినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు వీటిని క్యాన్సిల్ చేయడం లేదు, ఖచ్చితంగా వీటిని పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. 19-A ప్యాకేజీని అతి త్వరగా పూర్తి చేసి సింగూర్‌లో నీళ్లు వచ్చే విధంగా కృషి చేయాలని, ఇది పూర్తి అయ్యేసరికి ఎంత సమయం పడుతుందో తెలియదు కాబట్టి, సింగూర్‌లో కేటాయించిన నీటిలో నిజాంసాగర్‌కి 8 టిఎంసి, ఘన్‌పూర్‌కి 4 టిఎంసి నీటిని ఇస్తున్నాము. మాకు నీటి లభ్యత వచ్చే విధంగా...., జంట నగరాల్లో, హైదరాబాదుకు కూడా అప్పటి నుండి ఇప్పటి వరకు 7,8 టిఎంసిల నీటిని త్రాగునీటి కోసం ఇస్తున్నాము. మేము నష్టపోయి గత ప్రభుత్వాల కాలం నుండి కూడా ట్విన్ సిటీస్‌కు ఇవ్వడం జరిగింది. దివంగత రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నప్పుడు మా గౌరవ మంత్రివర్యులు దామోదర రాజనరసింహంగారు అందరూ స్ట్రైక్ చేస్తే 40 వేల ఎకరాలకు మెదక్ జిల్లాలో సింగూర్ ద్వారా సాగునీరు ఇవ్వడానికి అప్పుడు ఒప్పుకోవడం జరిగింది. దానితోపాటే నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో 6 లిఫ్ట్ ఇరిగేషన్లు నిరూపయోగంగా ఉన్నాయి. వీటికి బడ్జెట్ కేటాయించి వెంటనే మరమ్మత్తులు చేసే విధంగా కృషిచేయాలని కోరుతున్నాను.

తరువాత కొత్త ప్రపోజల్ ఒకటి పెట్టడం జరిగింది. కారాముంగి లిఫ్ట్ ఇరిగేషన్, కారాముంగి నుండి నల్లవాగు మంజీరా పైన ఒక 1/2 టిఎంసి ఇస్తే నల్లవాగులో ఆయకట్ట అవుతుంది. కాబట్టి దీనిని కూడా తొందరగా టేకప్ చేయాలని, అప్పటి వరకూ సింగూర్ ప్రాజెక్టుకు ఏ విధంగానైతే నీటి లభ్యత చేకూరుతుందో ఆ నీటిని ఉపయోగించుకునే విధంగా, ఈ బసవేశ్వర ప్రాజెక్టుకు కూడా బడ్జెట్ కేటాయించి ఒకే సమయంలో 19-A ప్యాకేజీతోపాటు బసవేశ్వర వర్క్స్ కూడా కంటిన్యూ చేసి, ఎందుకంటే ప్రజలలో ఒక నమ్మకం కలుగుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిజంగా ప్రాజెక్టులను ముందుకు తీసుకొనిపోతున్నారని, కేవలం గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు బడ్జెట్ కేటాయించి నిరూపయోగమైన విషయం తమరందరికీ తెలుసు. 19-A ప్యాకేజీ కూడా కాళేశ్వరం ప్రాజెక్టు మీదనే డిపెండ్ అయ్యింది. ఎందుకంటే మల్లన్న సాగర్ నుండి 19-A ప్యాకేజీకి నీళ్లు రావాలి. ఆ డ్యామ్స్ అన్ని అన్నారం, మేడిగడ్డ నుండి.., అవి రిపేరు జరిగి నీళ్లు వచ్చేటప్పటికీ లేటు అవుతుంది కాబట్టి, గౌరవ మంత్రిగారిని రిక్వెస్ట్ చేసేదేమంటే సింగూర్‌కు నీటి లభ్యత

చేకూర్చి అతి త్వరలో బసవేశ్వర ప్రాజెక్టును కూడా టేకప్ చేసి, నారాయణఖేడ్‌లో మంజీరా నదిపైన ఉన్న ఇతర లిఫ్ట్స్ కూడా పని చేసే విధంగా కృషిచేసి మా వలసల్ని నివారించే విధంగా మా నారాయణఖేడ్ ప్రజలను ఆదుకోవాలని, వ్యవసాయానికి 1లక్ష 65 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పడం జరిగింది. కాబట్టి, ...,

మిస్టర్ స్పీకర్:- ఆదినారాయణ

శ్రీ జారె ఆదినారాయణ:- ధన్యవాదాలు అధ్యక్షా. నా నియోజకవర్గ ప్రజలు నన్ను గెలిపించి నన్ను అసెంబ్లీకి పంపినటువంటి ప్రతి ఒక్క కార్యకర్తకు కూడా ఈ సభ సాక్షిగా ప్రతి ఒక్కరికీ పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. నాకు మొట్టమొదటిసారిగా మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మరియు ఈరోజు నా నియోజకవర్గంలో ఉన్నటువంటి ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నా నియోజకవర్గంలో మూడు ప్రధానమైన ప్రాజెక్టులున్నాయి. 1. చెండ్రుగొండ మండలం జలగం వెంగళరావు ప్రాజెక్ట్, 2. ముల్కాలపల్లి మండలం మూకమామిడి ప్రాజెక్టు, 3. అశ్వరావు పేట మండలంలో పెద్దవాగు ప్రాజెక్టులున్నాయి. చెండ్రుగొండ మండలం జలగం వెంగళరావు ప్రాజెక్ట్ పూర్తిగా 5 సంవత్సరాల పాటు ధ్వంసం అయి ఉన్నది. దానికి అప్రోచ్ కెనాల్స్ కూడా పూర్తిగా ధ్వంసం అయి ఉన్నాయి. నేను ఎన్నికల కంటే ముందు ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు ఆ ప్రాంత రైతులందరూ నన్ను ఒక అభ్యర్థన కోరారు. మిమ్మల్ని ఎంఎల్ఏ గా గెలిపించే బాధ్యత మేము తీసుకుంటాము, కానీ, ఈ ప్రాంత రైతులకు అనువుగా ఎక్కువగా ఆయకట్టు ఉన్న ప్రాంతం జలగం వెంగళరావు ప్రాజెక్ట్‌కు పూర్తిగా మరమ్మత్తులు చేపించి రైతులకు నీటిని అందించే ప్రక్రియను చేయాలని వారు కోరారు. మీ ద్వారా ఇరిగేషన్ మంత్రిగారికి తెలియజేసేది ఏమనగా నేను మీకు దరఖాస్తు ఇచ్చినప్పుడు దాని ప్రతిపాదనను ఇరిగేషన్ శాఖకు పంపి ఉన్నారు. ఇప్పటివరకూ మూడుసార్లు దానికి ఎస్టిమేట్ వేసినప్పటికీ అది తిరస్కరించబడినదని తెలియజేస్తున్నాను. తక్షణమే దానికి బడ్జెట్‌ను కేటాయించి ఈ వర్షాకాలంలోపే ఆ ప్రాజెక్టుకు మరమత్తులు చేపిస్తారని ఆశిస్తున్నాను. అదే విధంగా అశ్వారావుపేట మండలంలో ఉన్నటువంటి పెద్దవాగు ప్రాజెక్టు 3 నెలల క్రితం వర్షానికి గురై సుమారు 13 వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లనందించే ఆ ప్రాజెక్టు నేటికి త్వరితగతిన ఆనాడు పెద్దలు, మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, తుమ్మల నాగేశ్వర రావు గారు కూడా ఆ ప్రాంతానికి విచ్చేసి సత్వరమే ఈ ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేయించాలనే ఒక ఆలోచనతో ఒక రింగ్‌బండ్ ఏర్పాటు చేయడం జరిగింది. కానీ అది తాత్కాలికమే. దానికి పూర్తిగా మరమ్మత్తులు చేయించి ఆ ప్రాంత రైతులకు నీటిని అందించే అవకాశాన్ని కల్పించాలని మీ ద్వారా ఇరిగేషన్ శాఖ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఇంకొక చిన్న మనవి సార్. నాకు మొదటిసారి మాట్లాడే అవకాశం వచ్చింది. ఇందాక కూడా మిమ్మల్ని అప్పిలు కోరాను.

రవాణా మంత్రి వర్యులకు కూడా చిన్న మనవి సార్. నా ప్రాంతంలో సుదూర ప్రాంతంలో ఉన్నటువంటి అశ్వారావుపేటకు సుమారు 45 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి అటవిక గిరిజన ప్రాంతంలో ఉన్న కావడి గుండ్లకు ఇప్పటికీ కూడా బస్సు సౌకర్యం లేని గిరిజన ప్రాంతం. ఆ సౌకర్యాన్ని కలుగజేయాలని కోరుతూ, మొదటిసారి మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. థ్యాంక్యూ.

మిస్టర్ స్పీకర్:- సంజీవ రెడ్డి గారు కంప్లీట్ చేయండి.

శ్రీ పట్లోళ్ల సంజీవ రెడ్డి:- అధ్యక్షా, ఇరిగేషన్‌కే కాకుండా సింగూర్ మీద ఉన్న త్రాగునీటి ప్రాజెక్టులు ఉన్నప్పటికీ ప్రతి సంవత్సరం ఎండాకాలంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నాము. మాది పరివాహక ప్రాంతం, మేము కూడా భూములు కోల్పోయాము. మాకు త్రాగునీళ్లు కూడా దొరకడం లేదు. గత ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ కార్యక్రమం విఫలమయ్యింది. కాబట్టి, దానికి కూడా సత్వరమే చర్యలు తీసుకొని మినిమమ్ లెవల్ ఉండేలా చూడాలని, సింగూర్‌లో ఎండాకాలంలో కూడా

సింగూర్‌ను డ్రైన్ చేయకుండా, మినిమమ్ లెవల్ మెయిన్‌టైన్ చేసి ఎండాకాలంలో అన్ని ప్రాజెక్టులు డ్రింకింగ్ వాటర్‌తో పని చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ కె.మాణిక్‌రావు:- ధన్యవాదాలు అధ్యక్షా. అన్ని ప్రభుత్వాలు రైతుల గురించి మాట్లాడుతున్నందుకు చాలా సంతోషం. ఎందుకంటే రైతుకు కావలసింది ముఖ్యంగా నీరు. కాబట్టి ఈ నీరు ఎలా సాధించాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రిగారు వృధాగా పోతున్న వర్షపు నీటిని, సముద్రంలో వెళ్లే నీళ్లను కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి, దాని వల్ల లిఫ్ట్ ఇరిగేషన్‌ను చేపట్టి మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ అనే రిజర్వాయర్లు కట్టి అక్కడ నుండి నీళ్లను సింగూర్ నుంచి, మా జహీరాబాద్ ఏరియా, రేయిన్‌ఫోర్ట్ ఏరియా మాకు నదులు, పెద్ద చెరువులు లేవు కాబట్టి, వాటికి ఇంచుమించు మా జహీరాబాద్‌కు 622 మీటర్ల హైట్‌లో ఉంది. కాబట్టి, అక్కడ నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో సంగమేశ్వరా, బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ సింగూర్ నుండి జహీరాబాద్‌కు ఇవ్వాలనే ప్రతిపాదనను, ఆ ప్రతిపాదనలో భాగంగా మాజీ మంత్రి హరీష్‌రావు గారు మన అంథోల్ నియోజక వర్గంలోని చిన్న చెలిమడ గ్రామంలో పంప్‌హౌజ్‌కు భూమి పూజ చేయడం జరిగింది. దానిని త్వరగా పూర్తి చేసి మా ప్రాంతానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా జహీరాబాద్‌కు 1 లక్ష 6 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే ప్రయత్నంలో మీరు తొందరగా దానిని పూర్తి చేసి మా రైతులను ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

12.00 మ. శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి:- అధ్యక్షా, నారాయణ్‌ఖేడ్ గౌరవశాసన సభ్యులు సంజీవరెడ్డి గారు మాట్లాడిన విషయాలు.. తప్పని సరిగా ప్యాకేజ్ 19-A వాస్తవంగా గత ప్రభుత్వంలో నెగ్లెట్‌కు గురైన మాట వాస్తవం. ఈ ప్యాకేజీల్లో 17,18,19, పూర్తి చేస్తామని చెప్పి నేను ఈ సభాముఖంగా హామీ ఇస్తున్నాను. అదేవిధంగా వారు కోరినట్లు నల్లవాగు కాలవ మాడ్రనైజేషన్ గాని, కారముంగి లిఫ్ట్ గాని, వంటి వాటి గురించి గతంలో కూడా రిప్రజంట్ చేశారు. ఇవన్నీ ఎస్టిమేట్ చేసే స్టేజ్‌లో ఉన్నాయి. నీళ్ళు అందుబాటులో ఉండి కాస్ట్ బెనిఫిట్ రేషియో ఒక రీజనబుల్‌గా ఉంటే తప్పనిసరిగా టేకప్ చేస్తామని మనవిచేస్తున్నాను.

అదేవిధంగా వారు అడిగిన ఈ పెద్దరెడ్డిపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద సర్వే ఎస్టిమేట్ వేస్తున్నాము. అవి వచ్చిన తరువాత తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. సింగూర్ ప్రాజెక్ట్‌లో వారి భూములు పోయినవి, వారికి నీళ్ళు వస్తలేవనే వారి ఆవేదన అర్థం చేసుకుంటున్నాము. తప్పనిసరిగా ఆ మ్యాటర్‌ను పూర్తిగా ఎగ్జామిన్ చేసి వారికి ఏ విధంగా న్యాయం చేయాలో సింగూర్ నీటి విషయంలో తప్పనిసరిగా న్యాయం చేస్తామని హామీ ఇస్తున్నాను. ఈరోజు శాసనసభలో మాట్లాడే అన్ని అంశాలపై వారితో ప్రత్యేకంగా సమావేశమై సాధ్యాసాధ్యాలను చర్చించి ఎంత వీలైతే అంత చేస్తామని హామీ ఇస్తున్నాను.

అశ్వరావుపేట శాసన సభ్యులు ఆదినారాయణ గారు మాట్లాడిన విషయంలో జలగం వెంగళరావు ప్రాజెక్టు గురించి వారు గతంలో కూడా రిప్రజంట్ చేశారు. ఎగ్జామిన్ చేసి ఏ విధంగా టేకప్ చేయాలో చేస్తామని కూడా వారికి హామీ ఇస్తున్నాను. వారు పెద్దవాగు ప్రాజెక్టు వరదల కారణంగా డ్యామేజ్ అయ్యింది. టెంపరరీగా రింగ్‌బండ్ వేశారని చెప్పారు. దానిని పూర్తి స్థాయిలో మరమత్తులు కూడా టేకప్ చేస్తామని మనవి చేస్తున్నాను. జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్యరావు గారు మాట్లాడుతూ, నారాయణఖేడ్, జహీరాబాద్ రెండు నియోజకవర్గాలకు సంబంధించిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టులు గత ప్రభుత్వంలో ఏ కారణంగానో మేజర్ ఎఫర్ట్ పెట్టలేదు, పనులు కాలేదు. ఆ రెండు లింకులు, ప్రాజెక్టులు ఇప్పుడు చేపడతామని మనవిచేస్తున్నాను.

MR.SPEAKER:- All the remaining Questions are deemed to have been answered. జీరోఅవర్ తీసుకుంటున్నాము. సభ్యులు మాట్లాడేటప్పుడు ఒక్క క్వశ్చన్‌కు పరిమితమై, నియోజకవర్గానికి పరిమితమై మాట్లాడవలసిందిగా, ఈ జీరో అవర్‌ను 15 నిమిషాల్లో ముగిస్తామని తెలియజేస్తున్నాను.

LAQ No.529 (16)

ALLOTMENT OF CONSTITUENCY DEVELOPMENT FUNDS TO NIZAMABAD DISTRICT

Sri Dhanpal Suryanaryana:-Will the Deputy Chief Minister (Finance & Planning) be pleased to state:

a) Whether it is a fact that the Government has not allocated Constituency Development Fund (CDF) for (119) Assembly Constituencies;

b) If so, the reasons thereof;

c) If not, the quantum of funds allocated to the Nizamabad Urban Constituency since December, 2023;

d) Whether it is a fact that the Government is favouring only a few Constituencies by allocating huge funds: if so, the reasons there for?

HON'BLE DEPUTY CHIEF MINISTER (FINANCE & PLANNING) (SRI MALLU BATTI VIKRAMARKA) :- No. (a) Not applicable.

b) Under the scheme Constituency Development Programme an amount of Rs.800.00 crore has been allocated in the B.E., 2024-25 i.e. Rs.5.00 crore per each MLA/MLC Constituency.

c) No, the Government is not favouring to any Constituency in the State. The allocation under the scheme Constituency Development Programme is equal to all MLA and MLC Constituencies.

LAQ No.591(17)

PENDING WORKS OF MINI LIFT IRRIGATION PROJECTS INDEVARAKADRA CONSTITUENCTY

Sri Gavinolla Madhusudan Reddy:-Will the Minister for Irrigation be pleased to state:

a) Whether the Government is contemplating to take up Mini Lift Irrigation Schemes in Devarakadra Constituency;

b) If so, the time by which the repair works to the existing Mini Lift Irrigation Project works will be taken up and completed; and

c) The time which the pending works of lifts and canals under the Koil Sagar Project will be completed;

d) The details thereof?

HON'BLE MINISTER FOR IRRIGATION (SRI N. UTTAM KUMAR REDDY):- (a) Yes sir.

b) Repairs and Renovation works to the existing Mini Lift Irrigation Project works will be completed by next Kharif Season (June 2025)

c) The pending works of Koil Sagar Project will be completed by June-2026.

d) The Government have issued orders for termination and closure of existing EPC agreements of Stage I of Koil Sagar Lift irrigation scheme. The Government have also issued administrative approval for an amount of Rs.75.68 Crores for balance civil works and also an amount of Rs.16.90 Crores for balance Electro-Mechanical & Hydro-Mechanical works for Koil Sagar Lift Irrigation Scheme Stage I & II.

The closing of agreements and calling of fresh tenders to the balance Civil and EM & HM works are under process.

L.A.Q.No.470(18)

INDIRAMMA HOUSING SCHEME

Sri Kumbam Anil Kumar Reddy,Sri Balu Naik Nenavath,Dr. T. Ram Mohan Reddy,Sri Chikkudu Vamshi Krishna, Sri Yennam Srinivas Reddy, Sri K. Shankaraiah:- Will the Minister for Housing be pleased to state:

a) Whether it is a fact that the Government is contemplating to construct 4.50 lakh houses under Indiramma Housing Scheme for the poor people in the state;

b) Whether it is also a fact that the Government is contemplating to allot land to landless poor people and financial aid of Rs.5.00 Lakh for the construction of the houses;

c) If so, the modalities thereon?

Hon'ble Minister for Housing (Sri Ponguleti Srinivas Reddy):- (a) Yes.

b) 4,50,000 houses were allocated in the state for sanction to the beneficiaries who have own house sites under Indiramma Indlu in the 1st phase at the rate of 3,500 houses per each constituency with a project cost of Rs.22,500 crores with a financial assistance of Rs.5.00 lakh per each house with 100% subsidy.

Allotment of land to landless poor is not contemplated during the 1st year of the programme.

c) It is proposed to consider the applications received during Praja Palana for requesting houses.

Indiramma Indlu Mobile App is developed for conducting survey for verification of the family and house details of the applications.

Panchayat secretaries/ward officers and other Government officers are being appointed as surveyors by the District collectors for conducting the survey of Praja Palana applications through Indiramma Mobile App.

The survey is started from 10.12.2024 in the Villages/ municipal wards:

Indiramma committees are formed to take up awareness of building activities regarding the Indiramma programme on continuous basis. The committees will accompany with surveyor while conducting survey and do concurrent social audit.

After Completion of survey the list will be placed before the Gram/ward sabha for eligibility of beneficiaries. Accordingly sanction orders will be issued to the beneficiaries by Collectors and construction process will be started.

While sanctioning the houses priority will be given to the PTGs, Tribes in ITDAs, disabled, widows, landless agriculture poor, transgenders and safai karamcharis.

LA.Q.No.516(19)

IRREGULARITIES IN SUPPLY OF ESSENTIAL GOODS IN TEMPLES

Sri Devireddy Sudhir Reddy:- Will the Minister for Endowments be pleased to state:

a) Whether it has been brought to the notice of the Government that irregularities in the tenders of essential (Grocery) goods in the main temples of Telangana; if so, the details thereof;

b) The reasons for not making any changes so far in this regard;

c) Whether any enquiry has been initiated by the Government on the allegations that three or four companies belonging to the same family are changing the tender rules in a favorable way and getting the tenders unfairly;

d) Whether the Government has taken any action on the supply of inferior quality of such items;

e) The measures being taken by the Government to ensure equal participation in the tenders while saving the temples' income and properties?

Hon'ble Minister for Endowments (Smt. Konda Surekha):- (a) Yes Sir, through adverse news items.

b) Does not arise.

c) No, Sir.

d) Does not arise.

e) Circular instructions vide F3/11173/2024 Dated 02.09.2024 with guidelines enabling participation of all qualified agencies in e-tender / tender temples wise e-tenders/tenders being floated to provide opportunity to all bidders.

L.A.Q.No.431(20)

ELECTRIC BUSES IN HYDERABAD CITY

Sri K. Shankaraiah:- Will the Minister for Transport be pleased to state:

a) Whether it is a fact that the Government has announced that electric buses will be introduced in view of rapid increase of pollution and passengers needs in the state, especially in Hyderabad;

b) If so, the number of electric buses has been purchased by R.T.C. till now;

c) The number of electric buses further required for Hyderabad City; and

d) The time by which R.T.C will purchase the required number of electric buses?

Hon'ble Minister for Transport (Sri Ponnam Prabhakar):- (a) Yes Sir. The Government of Telangana has planned to introduce Electric Buses in the State, especially in Hyderabad, to mitigate the air pollution.

b) TGSRTC is operating Electric Buses on Gross Cost Contract (GCC) Model. Till now 251 Electric Buses are in operation:

197 Electric Buses in Hyderabad for city operation,

41 Electric Buses in Karimnagar for Inter-city operation and

13 Electric Buses in Nizamabad for Inter-city operation.

c) Another 3153 Electric Buses are required for Hyderabad city.

d) Of the above 3153 Electric Buses, 353 Electric Buses are going to be inducted by March-2025 and it is proposed to induct 2800 eBuses by March-2027 through GCC Model.

జీరో అవర్

శ్రీ గండ్ర సత్యనారాయణ రావు:- అధ్యక్షా, మా భూపాలపల్లి నియోజకవర్గానికి తలాపున ఉన్నటువంటి కాళేశ్వరం ప్రాజెక్టును కట్టినప్పటికీ, ఒక చుక్క నీరు కూడా మా నియోజకవర్గానికి రాలేదు. వాటిలో మూడు పిల్లర్లు క్రుంగిపోయాయి. ఇప్పుడున్న దేవాదుల ప్రాజెక్టు 1989లో ప్రారంభించిన గోరుకొత్తపల్లి, రేగొండ, టేకుమట్ల మరియు చిట్యాలతో కలిపి నాలుగు మండలాలకు 44 వేల 7 వందల ఎకరాలకు ఆ కెనాల్ ద్వారా అప్పటి నుండి ఇప్పటివరకు ఏనాడు కూడా ఒక చుక్క నీళ్ళు రాలేదు. దయచేసి ఆ డీబీఎం-38 దేవాదుల ద్వారా ఘనపురం రిజర్వాయర్‌కు మూడు టీఎంసీల నీటిని ఇస్తున్నారు. అందులో నుండి రామప్ప చెరువులోకి డీబీఎం-38కి కనుక లైన్ కలిపినట్లైతే 44 వేల 7వందల ఎకరాలకు పంటలు పండే అవకాశం ఉంటుందని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. 35 వేల ఎకరాల గ్యాప్ ఆయకట్టు కూడా మా నియోజకవర్గంలోని 25 ఎకరాలు, అదేవిధంగా ములుగు నియోజకవర్గం వెంకటాపురం మండలంలోని 8 వేల ఎకరాలకు, మంథని నియోజకవర్గంలోని తాడిచెర్ల మండలంలో 8 వందల ఎకరాల గ్యాప్ ఆయకట్టుకు ఇఎన్‌సి దగ్గర పెండింగ్ ఉంది. ఈ రెండు పథకాలు మంజూరు చేస్తే నియోజకవర్గాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగదని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా గత ప్రభుత్వంలో 63 సెంటీమీటర్ల వర్షం పడి వరదల వల్ల గొర్లవీడు నియోజకవర్గంలోని ఇందిరా సాగర్ ప్రాజెక్టు నాలుగు దిక్కుల బ్రీచ్ అయినా ఇంతవరకు కూడా మంజూరు కాలేదు. వాటిని మంజూరు చేయాలని, అదేవిధంగా కొట్టుకొనిపోయిన లిఫ్టులను, తెగిపోయిన పీఆర్ రోడ్లను కూడా మంజూరు చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. గతంలో వరదల వల్ల చనిపోయిన వారి శవాలు దొరకలేదు. వారి సంబంధీకులకు నష్టపరిహారం ఇప్పించవలసినదిగా మీ ద్వారా గౌరవ మంత్రి వర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

12.10 మ. SRI AKBAR UDDIN OWAISI:- Hon'ble Speaker Sir, through you, I would like to draw the attention of the Government on a very important issue which pertains not only to Minorities but SC, ST and BC students also and this issue is with regard to the Fees Reimbursement, MTF, RTF, Pre Matric and Post Matric Scholarships. Since last 4 years fees of

the students have not been received as a result of which not only students are facing hardship but the managements of the colleges are also facing hardship. If we have to see, every year almost seven lakh students get enrolled for the fees reimbursement under MTF,RTF, pre-matric and post-matric. For the last four years the scholarship has not been released due to which the students are facing hardship and their certificates are not being getting released and the Government had instructed to release the certificates. Sir, if the certificates of the students are released, the question which arises is that how the managements will run the colleges?

The Colleges function and run through the fee which is being collected from the students. If the fee is not received in time... In fact, there are lakhs of students... If I am wrong, I might be wrong... If I am wrong you please correct me Sir. As of now, twenty lakh students are suffering. Not only 20 lakh students belonging to SCs, STs, BCs and minorities are suffering, but almost four lakh teaching staff are not getting the salary for months together. As such, it is an important issue and the Government should not forget that today we are here in the State of Telangana only because of the sacrifices of the Students. With the agitations of the students the State of Telangana had formed. Now, the hardship is being faced by the Students. They are not getting certificates and they cannot go for the jobs. The managements are also not getting money and they are unable to pay the salaries to the College Staff. So many Colleges are shutting down and they are availing the loans and it is more than one year not a single pie has been released.

With regard to the Chief Minister's Overseas scholarships, I am coming on record and saying that there should be an enquiry conducted that Rs.20,00,000 is being given to the students who want to go abroad for studying Masters. Sir, a bribe of Rs.5.00 lakhs each is being taken from the students for releasing the amount of Rs.20.00 lakhs. Sir, scholarships of the students are not being received in time. The students are suffering and the officials are taking a bribe of Rs.5.00 lakhs each, thus depriving the meritorious students. This is such an important and burning issue that it is being played with the future of the students. Their future is being put into darkness.

I request through you Sir, kindly release some amount. Kindly, give at least some money. You are giving money to the farmers and spending on developmental activities and on Telangana Talli etc. It is very good, you give them, but kindly do something for the students, colleges and the teaching staff. This is such a burning issue. I hope that the Government would just not say that we have noted down. No Sir. Please, note it down as an important issue which needs to be addressed immediately. The students are suffering and the colleges are suffering and the teaching staff is also suffering. Please, do not forget that this initiative was initiated by the Congress Government, the then Hon'ble Chief Minister, Dr.Y.S.Rajasekhara Reddy Saheb. It was continued by the TRS and the BRS Government. Now, you are in power you have to do it. Please, do not come with an answer that these are backlogs. TRS Government has left it for 4 years.

When Telangana came into existence, at that time, Andhra Pradesh had also left thousand crores of rupees towards fees reimbursement and the TRS Government had cleared that amount. It is the responsibility of the Government to clear the fees reimbursement. The students are suffering. If not, I want to come on record and say that MIM Party is going to launch an agitation and we are going to come on the streets. We are going to ask all the political parties to come and support the students so that the students do not suffer Sir. Thank you Sir.

SRI JUPALLI KRISHNA RAO:- Hon'ble Speaker Sir, the seriousness of the subject is a genuine one and it is being noted down. I will speak with the Minister concerned. Whatever is the cause and the reason for the delay therein, definitely..... Whatever he has said is right.

SRI AKBAR UDDIN OWAISI:- Honble Speaker Sir, last year it was six thousand Croes and it has been increased to eight thousand Crore. How will the colleges survive Sir?

SRI JUPALLI KRISHNA RAO:- Hon'ble Speaker Sir, it is a genuine demand and it has been noted down and will be taken to the notice of the Minister concerned. Thank you Sir.

SRI AKBAR UDDIN OWAISI:- If it is not implemented, how will it be Sir? Students are suffering and the issue is simply replied as noted down. If no one wants to take interest in the issue, where will the students go? Sir, you would be surprised Sir. The suicide of the students in Telangana is three times more than that of the farmers of Telangana. This is the fate of the students of Telangana. It is not my record. National Bureau of Crime Records is saying this. Now, we are just pushing the students to commit suicide. I have the figures Sir. Rs.5,020 crores are due, and if we calculate this years, it will come to almost Rs.8,000 crores.

Sir, kindly release at least Rs.1,000 crores. You please do something. Kindly call the managements of the colleges and the students. Sir, you are not doing anything. It is not known how you are running the Government?

SRI JUPALLI KRISHNA RAO:- Sir, as I told, the seriousness of the issue is being understood. I will talk to the concerned Minister as it is a genuine demand. Everyone is suffering on account of it. Definitely, I will take the issue to the notice of the concerned Minister, who is the Finance Minister and the Deputy Chief Minister. Thank you Sir.

SRI AKBARUDDIN OWIAISI:- What can the concerned Minister do Sir? The Chief Minister and the Government should come to our rescue as almost 20 lakh students are suffering. Sir, I have these papers. The papers say that in Telangana, the suicide of students is three times higher than that of the farmers.

Sir, you kindly look at the future of the students and take the issue seriously. Kindly try to understand the issue. This is for the future of the students. These were the students who had laid down their lives for a separate Telangana State, but injustice is being done to the students today. These were the students due to which we got a separate Telangana. The students dreamt of a Golden Telangana, but this is the fate of the students. Sir, I request you kindly release something for them. The students, teachers and colleges are suffering Sir. They are shutting down the colleges Sir. This is such an important issue Sir. I request all the political parties also to cut across their ideology, come, rise and support MIM in this demand as it is a genuine issue.

I would like to tell my BRS Party, BJP, Communist Party and Congress party colleagues to please let us come together in support of the students as they are suffering.

(SRI T. RAJA SINGH HAS SPOKEN IN HINDI LANGUAGE AND THE SAME HAS BEEN TRANSLATED INTO ENGLISH AS FOLLOWS)

SRI T.RAJA SINGH:- Speaker Sir, the discussion on shifting of Osmania Hospital is going on through the Print Media. Government has proposed to shift the existing Osmania Hospital to Goshamahal Police Ground. This is being known through the Media. So, through you, I would like to bring it to the knowledge of the Hon'ble Minister that there is a very large open space behind the existing Osmania Hospital. Earlier during the BRS regime, KCR had sanctioned Rs.200.00 crores for carrying out developmental works as it was proposed to construct the new Osmania Hospital at the same place, but the intention of the Government changed after change in the Government. So, I would like to tell something about the Goshamahal Police Ground. There is only one Police Ground at Goshmahal where a large number of walkers come there for walking. Many kids play cricket tournaments and get their training. In my entire constituency, Bhagwad Kathas are also organized only there on a large scale. In addition to this, many sportsmen and Police Officers flourished from the same Ground. Today, in normal days too, frequent traffic jams

are witnessed for 2-3 hours in the surrounding localities of that Ground viz. Begum Bazar etc. Hence, if the existing Osmania Hospital is shifted to Goshamahal Police Ground, first of all there will be the issue of traffic. Moreover, we pray to the Almighty that no such disease like Corona comes again. If any such disease comes again, towards the back side, residents of Chandanwadi and Chaknawadi localities are fearful and are daily protesting stating that the new Osmania Hospital should be constructed at the same place and Goshamahal Police Ground should not be disturbed. If any disease such as Corona comes, the virus of that disease may also affect us. So, these are the major issues coming up. So, through you, I would request our Hon'ble Chief Minister to kindly take up modernization and construction work of Osmania Hospital at the same place. We along with the local residents are raising our voice for the protection of Goshamahal Police Ground. Whatever decision the Government has taken, I request the Government to kindly change their decision.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకున్నాము.

శ్రీ కాలేరు వెంకటేష్:- అధ్యక్షా, మా అంబర్‌పేట్ నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాల నుంచి ఛే-నెంబర్ ఫ్లైఓవర్ కడుతున్నారు. ఒక పది శాతం వర్క్ మిగిలిపోయింది. అది తొందరగా పూర్తి చేసి ఓపెన్ చేస్తే చాలా లక్షల మందికి ఉపయోగపడుతుంది. అది తొందరగా పూర్తి చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి అప్పీల్ చేస్తున్నాను. అదే విధంగా మా ప్రభుత్వం 52 కోట్ల రూపాయలను శాంక్షన్ చేసి మూసారంబాగ్ హైలెవల్ బ్రిడ్జ్ కట్టించడం మొదలుపెట్టింది. అది నత్త నడకన నడుస్తోంది. అక్కడ పని పూర్తిగా ఆగిపోయింది. కాబట్టి తమరి ద్వారా సంబంధిత మంత్రిగారికి చెప్పి ఆ మూసారంబాగ్ బ్రిడ్జ్ కూడా త్వరగా పూర్తి చేస్తే ఎల్.బి నగర్, దిల్‌షుక్‌నగర్, అంబర్‌పేట్ వాసులందరికీ కూడా ఉపయోగపడుతుంది. దాన్ని తమరు సభా ముఖంగా సంబంధిత మంత్రిగారికి తెలపవల్సిందిగా కోరుతున్నాను.

అదే విధంగా, అక్బరుద్దీన్ ఓవైసీ గారు లేవనెత్తిన అంశం తెలంగాణలోని 20లక్షల మంది విద్యార్థులకు సంబంధించినది. మా పార్టీ తరఫున మేము పూర్తిగా వారు లేవనెత్తిన అంశాన్ని సపోర్టు చేస్తూ, తొందరగా విద్యార్థుల కోసం ఆ 5వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రిలీజ్ చేయాలని కోరుతున్నాము.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్తాము. థ్యాంక్ యూ.

12.20 మ. **శ్రీ. మర్రి రాజశేఖర్ రెడ్డి**:- అధ్యక్షా, మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నాయొక్క ప్రశ్న స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ గురించి. ఇన్‌చార్జ్ మినిష్టరును పెట్టారు, దానికేమైనా చట్టబద్ధత ఉందా? ఎప్పుడైనా అసెంబ్లీ తీర్మానం చేసి ఒక ఇన్‌చార్జ్ మినిష్టర్‌ను పెట్టాలా, దీని ద్వారానే ఫండ్‌ను నియోజకవర్గంలో డిస్ట్రిబ్యూట్ చేయాలనే చట్టం ఏమైనా చేశారా? ఎందుకు చెబుతున్నానంటే.. SDF గురించి ఒక ఇన్‌చార్జ్ మినిస్టరు ఒక పర్టిక్యులర్ నియోజకవర్గంలో ఏవిధంగా డెవలప్‌మెంట్ చేస్తారు? ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10 కోట్ల రూపాయలను కేటాయించింది. ఎందుకు చెబుతున్నానంటే ఉదాహరణకు మా దగ్గర రాజీవ్ గృహకల్ప అనే సముదాయం ఉంది. ఇక్కడ ఒక 1800 ఫ్లాట్స్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించారు. ఇప్పటివరకు కూడా అక్కడ నీళ్లు ఇవ్వని పరిస్థితి ఉంది. ఆ గృహాలకు నీళ్లు ఇవ్వాలంటే SDF ఫండ్ ద్వారా మేము ఏవిధంగా అమలు చేయాలో చెప్పడం లేదు.

అదేవిధంగా అనేక రైల్వే R.U.Bలు, R.O.B లతో మా ప్రాంతం ఇబ్బంది పడుతోంది, దానికి కూడా ఏవిధంగా ఇన్‌చార్జ్ మంత్రి స్పందించి వాటికి ఎట్లా చేస్తారో చెప్పాలి. ఇక్కడ ఉద్దేశ్యం ఏంటంటే ఎట్లా ఫండ్ శాంక్షన్ చేస్తారు, ఒక నియోజకవర్గ ఎమ్మెల్యేను సంప్రదించకుండా ఏవిధంగా ఈ ఫండ్‌ను ఆ ప్రాంతంలో ఖర్చు పెడుతారనే విషయంపై నాకు అనేక అనుమానాలున్నాయి.

అదేవిధంగా మా నియోజకవర్గంలో గవర్నమెంట్ కళాశాల ఉంది. అందులో 1500 మంది విద్యార్థులు డిగ్రీ చదువుతున్నారు, 1200 మంది విద్యార్థులు ఇంటర్‌మీడియట్ చదువుతున్నారు అక్కడ బిల్డింగ్ లేని కారణంగా షిఫ్ట్ పద్ధతిలో కళాశాల నడపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దయచేసి నా నియోజకవర్గానికి ఈ ఫండ్‌ను.... ఎందుకంటే మేము అక్కడ ఎన్నుకోబడ్డాము కాబట్టి గౌరవ మంత్రివర్యులకు మేము విన్నవించుకోగల్గుతాము. ఆయన మా యొక్కవిన్నపాన్ని మన్నించి వారు మాకు పని చేసి పెడితే బాగుంటుంది. ఎందుకంటే ఎవరో ఇచ్చిన దానికి ఎలాంటి డిస్టిక్ట్ రివ్యూ పెట్టకుండా ఈ ఫండ్‌ను శాంక్షన్ చేసి వాటిని ఉట్టిగనే పాడుచేయడం కంటే కన్సల్టేషన్ చేసి ఇస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- నోట్ చేసుకోవడం జరిగింది అధ్యక్షా.

శ్రీ బండారి లక్ష్మారెడ్డి:- సికింద్రాబాద్ నుంచి చర్లపల్లికి తరలించిన రైల్వే స్టేషన్ దగ్గర రోడ్లు, డ్రైనేజీ వంటి ఏ వసతులు లేవు. ముఖ్యంగా ఒక సంవత్సరం నుంచి వీధి దీపాలు లేవు, వీధి దీపాలు లేవని జిహెచ్ఎంసి సిబ్బంది చెబుతున్నారు. చర్లపల్లిలో మూడు చెరువులు ఉన్నాయి. వాటిలో పూడిక తీయాలని అడుతున్నాము, ఎందుకంటే నగరం నుంచి పెద్ద ఎత్తున జనాభా చర్లపల్లికి వస్తున్నారు కాబట్టి మా యొక్క విన్నపం ఏమిటంటే ఆ మూడు చెరువులలో పూడిక తీయాలని, చెరువుల నుండి గుర్రపుడెక్కను తొలగించాలని కోరుకుంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, నోట్ చేసుకున్నాము.

శ్రీ పాయల్ శంకర్:- ధన్యవాదాలు అధ్యక్షా, మా ఆదిలాబాద్ నియోజకవర్గంలో చనాకా- కొరాట అనే ప్రాజెక్టును దాదాపు 15 వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 90 శాతం పనులు పూర్తి చేశారు. నేను సంవత్సరం క్రితం మొట్టమొదటిసారి శాసన సభలో మాట్లాడే అవకాశం ఇచ్చినప్పుడు నా ఆదిలాబాద్ నియోజకవర్గంలో కేవలం 5 శాతం నిధులు ఖర్చు పెడితే 50 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని గౌరవ మంత్రిగారికి చెప్పడం జరిగింది. తప్పకుండా టాప్ ప్రయారిటీలో ఆ ప్రాజెక్టును తీసుకొని ఆరు నెలలలోపు అక్కడి రైతులకు సాగు నీరు ఇచ్చే ప్రయత్నం చేస్తామని మంత్రిగారు చెప్పారు. ఒక్క ఎకరాకు కూడా ఇంకా సాగునీరు అందలేదు, కానీ 25 కోట్ల రూపాయల కరెంటు బిల్లును ఆ ప్రాజెక్టు కోసం ఖర్చు పెట్టే పరిస్థితి వచ్చింది. ఒక పక్క రైతుకు ఒక్క ఎకరం కూడా సాగులోకి రాలేదు, మరోవైపు 25 కోట్ల రూపాయలు ఆ ప్రాజెక్టుకు కరెంటుకు ఖర్చు అయ్యింది. మీ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో 90 నుంచి 95 శాతం నిధులు వెచ్చించి పూర్తయ్యే దశలో ఉన్న ప్రాజెక్టుకు వెంటనే నిధులు ఖర్చు చేసి 50 వేల ఎకరాల భూమి సాగయ్యే చనాకా-కొరాట ప్రాజెక్టు పనులు తర్వగా పూర్తి చేయాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆదిలాబాద్ ఆర్ఓబి-ఆర్‌యుబి అని 2017వ సంవత్సరంలో మంజూరు అయ్యింది. దీనికి అప్పటి కేంద్ర ప్రభుత్వం తన వాటా నిధులిచ్చింది కానీ అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తన వాటా నిధులు విడుదల చేయని కారణంగా ఆ ఆర్ఓబి-ఆర్‌యుబి పెండింగ్‌లో ఉంది. దయచేసి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేసి దాన్ని పూర్తి చేయాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పిన రెండు అంశాలను సంబంధిత శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్తాము.

శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి:- అధ్యక్షా, మొట్టమొదటిసారిగా నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. గౌరవ ఇరిగేషన్ శాఖ మంత్రిగారు సభలో ఉన్నప్పుడు మాట్లాడదామని అనుకున్నాను. కల్వకుర్తి నియోజకవర్గంలో గోకారం అనే గ్రామం ఉంది. ఆరు సంవత్సరాల క్రితం దిండి లిఫ్ట్ ఇరిగేషన్ కోసమని చెరువు

కట్టను తెంచేసారు. అందులో రిజర్వాయర్ నిర్మిస్తామని చెప్పారు. కానీ రిజర్వాయర్ గురించి పట్టించుకోలేదు. అయిదారు సంవత్సరాలు గడిచిపోయింది. ఆ చెరువు క్రింద 1,500 ఎకరాలు సాగు చేసుకోడానికి అవకాశం ఉండేది. దానిని అతీగతీ లేకుండా వదిలేసారు. అందులో గోకోరం, ఎర్రవెల్లి తండా అనే రెండు గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. ఆ గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్రాజెక్టు కింద ప్రత్యేకంగా ఇండ్లు కట్టిస్తామని చెప్పారు కానీ అది జరగలేదు. ఆ గ్రామాలను ఆర్ అండ్ ఆర్ ప్రాజెక్టు కింద సెపరేట్ చేస్తారా, చేయరా? ఆ చెరువు కింద ఉన్న పొలాలకు నీరు వెళ్లాలంటే ఆ చెరువును మళ్లీ పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. రిజర్వాయర్ కెపాసిటీ పెంచితే ఆ గ్రామాలు ముంపుకు గురవుతాయి, ఒకవేళ రిజర్వాయర్ కెపాసిటీ తగ్గించినట్లైతే రెండు గ్రామాలు ముంపుకు గురవడానికి అవకాశం లేదు. ఆ గ్రామానికి ఉన్న రోడ్డు సౌకర్యం పూర్తిగా దెబ్బతిన్నది. ఎస్డిఎఫ్ నుంచి కానీ ఏదైనా ఫండ్స్ ద్వారా ఆ గ్రామాలకు రోడ్డు నిర్మించాలంటే ఆ గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి, అక్కడ ఏవిధమైన అభివృద్ధి పనులు చేయకూడదని నిబంధనలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఆ గ్రామస్తులకు ఇండ్లు కట్టిస్తారా లేకపోతే చెరువు యొక్క కెపాసిటీ తగ్గించి ఆ గ్రామాలు ముంపుకు గురికాకుండా చూస్తారా అని గౌరవ మంత్రిగారిని మీ ద్వారా నేను అడుగుతున్నాను. కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలతోపాటు ఆ గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలి. ఆ రెండు గ్రామాలు పూర్తిగా నిర్వీర్యం అవుతున్నాయి. గౌరవ మంత్రిగారి దృష్టికి తమరి ద్వారా ఈ సమస్యను తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాను.

దిండి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము రిజర్వాయర్ వల్ల ఇర్వేను గ్రామంలో దాదాపు 1,500 ఎకరాల భూమి ముంపు గురవతుంది. దానిపై కూడా స్పష్టమైన నిర్ణయాన్ని ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని ఇరిగేషన్ శాఖను, ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అన్ని అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకెళ్తాము.

12.30 మ. **శ్రీ మందుల సామేలు**:- అధ్యక్షా, నా నియోజకవర్గం తుంగతుర్తి నియోజకవర్గం, వెనుకబడేసిన నియోజకవర్గం. కాబట్టి, దానిని ముందుకు తీసుకుపోవాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. గౌరవ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మోత్కూర్‌లో బస్ డిపో కావాలని అప్పీల్ చేయడం జరిగింది, వారు కూడా అంగీకరించారు. దానిని కొంత తొందరగా చేయాలని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా మోత్కూరును డివిజన్ చేయాలని గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి వర్యులకు అందరికంటే ముందుగా నేనే విజ్ఞప్తి చేయడం జరిగింది. కానీ, వారు చదివిన లిస్ట్‌లో అది లేదు. కాబట్టి, దానిని కూడా డివిజన్ చేయాలని మంత్రిగారికి మరోసారి అప్పీల్ చేస్తున్నాను.

ఇంతకుముందు మున్సిపాలిటీలను ఆగమాగం, గందరగోళంగా చేశారు. ఏడు కిలోమీటర్లు, ఎనిమిది కిలోమీటర్లు ఉన్న గ్రామాన్ని తీసుకువచ్చి మున్సిపాలిటీలు చేశారు. ఆ మున్సిపాలిటీల్లో మురికే మిగిలింది కానీ, అభివృద్ధి లేదు. మన్ను లేదు, మశానం లేదు. నెత్తిలేదు, కత్తిలేదు. కనుక, నాదగ్గర రెండు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆ మున్సిపాలిటీల్లో పని చేస్తున్న కార్మికులకు జీతాలు లేవు. డెవలప్‌మెంట్ లేదు, రూపాయి లేదు, ఆందాని వచ్చే అవకాశం లేదు. ఈవిధమైన దుస్థితికి ఎందుకు తెచ్చారో తెలియదు. అప్పులు తెచ్చి లైట్స్ వేశారు. రోడ్లు వేయకుండా డివైడర్లు వేశారు. ఆ రోడ్లల్లో బస్‌లు తిరిగే పరిస్థితి లేదు. మా దగ్గర ఉన్నటువంటి మున్సిపాలిటీల్లో పని చేస్తున్న కార్మికులు మొత్తం శ్రమజీవులు. అందులో ఎస్సీ కులానికి చెందినవారే 90శాతం మంది ఉన్నారు, వారికి జీతాలు లేవు. ఆ మున్సిపాలిటీలను గత ప్రభుత్వం ఆగమేఘాల మీద ఏర్పాటు చేసి పాడు చేసి కూర్చున్నారు.

అక్కడున్నటువంటి గ్రామాలను మున్సిపాలిటీల్లో కలపడం వల్ల అక్కడి ఉపాధి హామీ కూలీలకు కూడా ఈరోజు బ్రతుకుదెరువు లేకుండా అయింది. దానిని చక్కబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను.

తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి, మోత్కూరులో 30 పడకల ఆసుపత్రి ఉంది. వీటిని అప్‌గ్రేడ్ చేయాలని 30 పడకల ఆసుపత్రిని కూలగొట్టారు, వంద పడకల ఆసుపత్రికి పిల్లర్లు వేశారు. వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను. తుంగతుర్తి ఎస్సీ నియోజకవర్గం. దానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించే ధర్మం, బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది.

మోత్కూరికి ఎటు చూసినా 70కిలోమీటర్ల దూరంలో కూడా బస్సు ప్రయాణం లేదు. కాబట్టి, తొందరగా బస్సు డిపోను మంజూరు చేయాలని మీద్వారా రవాణా శాఖా మాత్యులను కోరుతున్నాను.

శ్రీ పాన్నం ప్రభాకర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు:- అధ్యక్షా, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలనే అంశంపై మాట్లాడుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి వ్యాప్తంగా పర్మనెంట్ కార్మికులు 42వేల మంది ఉంటే, అదే సింగరేణిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు 30వేల మంది ఉన్నారు. నా నియోజకవర్గం పినపాకలోని మణుగూరు ఏరియా సింగరేణి ప్రాంతం. ఆ ఏరియాలో 2వేల మంది సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారు. ఈ కాంట్రాక్ట్ కార్మికులకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, మినిమం వేజెస్ ఇవ్వాలని చెప్పి గత పది సంవత్సరాల క్రితం కోల్ ఇండియాలో జరిగిన సమావేశంలో కనీస వేతనం అమలు చేయాలని అగ్రిమెంట్ చేయడం జరిగింది. కొన్ని రాష్ట్రాల్లో కొన్నిచోట్ల కనీస వేతనం అమలు చేస్తున్నారు. కానీ, మన రాష్ట్రంలోని సింగరేణిలో అమలు కావడం లేదు. మన దగ్గర ఉన్నటువంటి 30వేల కార్మికులు పర్మనెంట్ కార్మికులకు ఏమాత్రం తీసిపోకుండా పని చేస్తున్నారు, కానీ కనీస వేతనం మాత్రం అమలు కావడం లేదు.

ఈరోజు పెరిగినటువంటి నిత్యావసర వస్తువుల ధరలు కారణంగా కుటుంబాలను పోషించుకునే పరిస్థితి లేదు వారికి. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పిల్లలకు అనారోగ్యం చేస్తే వారికి వైద్యం చేసుకోవాలంటే, చాలీచాలని వేతనాలతో వారి కుటుంబాల పోషణ చాలా గందరగోళంగా జరుగుతోంది. కనీస వేతనాలు కోల్ ఇండియాలో ఏదైతే అమలు చేశారో అదేవిధంగా తెలంగాణలోని సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కూడా కనీస వేతనం అమలు చేసి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కూనంనేని సాంబశివ రావు:- అధ్యక్షా, నా నియోజకవర్గం కొత్తగూడెం. కొత్తగూడెం–పాల్వంచ జంట నగరాలుగా ఉంటాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత వరంగల్ పట్టణం ఉంటుంది. వరంగల్ తరువాత మా నియోజకవర్గమే పారిశ్రామికంగా ముందు ఉంటుంది. ఒకవిధంగా చూస్తే రెండవ స్థానంలో ఉంటుంది. కానీ, దురదృష్టవశాత్తు మన పాలకుల అశ్రద్ధో, నిర్లక్ష్యమో, ఈ జీఓలు సరిగ్గా చదవకపోవడమో, ఏ కారణం అయినా గానీ. గత ఇరవై సంవత్సరాల నుండి పాల్వంచలో ఎన్నికలు జరగడం లేదు. దానికి సంబంధించి 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్ మీ దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను.

దానిని మీద్వారా ప్రభుత్వం గమనంలోకి తీసుకొని దాని ప్రకారం వెంటనే అక్కడ ఎన్నికలు జరపాలని కోరుతున్నాను. ఎన్నికలు జరపడం కొరకు నేను, మా తుమ్మల గారు, భట్టి గారు, శ్రీనివాస్ రెడ్డి గారి సహకారంతో ముఖ్యమంత్రి గారిని కోరాం. అలాగే ఈ జంట నగరాలకి

కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరాం. ఈ ప్రాంతాలు ట్రైబల్ ఏరియాలో ఉన్నాయనే ప్రాబ్లం చెబుతున్నారు. కానీ, వాస్తవంగా జీఓ ప్రకారంగా లేదు. 1/70 యాక్టు వర్తించని ఏరియాలకు కూడా వాళ్లు రాంగ్‌గా అప్లై చేయడం మూలంగా వచ్చిన ప్రాబ్లం అది. అందువలన మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లోని at page 4, point no.12, "All the villages of Yellandu Taluka of Warangal District excluding the Yellandu, Singareni and Sirpur villages and the town of Kottagudem. ఈ నాలుగు మినహా మిగిలినవన్నీ ట్రైబల్ ఏరియా. All the villages of Palvancha Taluka of Warangal District excluding Palavancha, Burgampahad, Ashwaraopet, Dammapeta, Kuntulur and Pinapaka village and some parts of Palavancha. ఇవి తప్పితే మిగిలినవన్నీ. వీటన్నింటినీ ఇప్పటివరకు ఎట్లా చూస్తున్నారంటే, జీఓలో లేదని వచ్చింది. The Presidential Order is prime to all the tribal areas. That G.O. is applicable to everywhere but whereas it is not being followed scrupulously. I think the Officers concerned have not gone through that G.O. That is why I request you to advise the Government to consider this G.O. మీద్వారా నేను కోరేది ఏమిటంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ శాఖ చూస్తున్నారు. వారు మాకు హామీ ఇచ్చారు కూడా. దీనిని చూసి మాకు మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

మా పాయం వెంకటేశ్వర్లు చెప్పినట్లుగా, సింగరేణి అనేది మేజర్ ఇష్యూ. అక్కడ జి.ఓ.నెం.22 ఉంది. దానిని అప్లై చేస్తే కనీస వేతనం వస్తుంది. దానిని చేయాలని కోరుతున్నాను. పాల్వంచలో 800మెగావాట్ల యూనిట్ ఒకటి ఉంది. అది ప్రస్తుతం క్లోజ్ అయి ఉంది. దానిని రీఓపెన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

جناب محمد مبین(JANAB MOHAMMED MUBEEN): بہت بہت شکریہ اسپیکر صاحب! حلقہ اسمبلی بہادر پورہ میں بہادر پورہ سے زو پارک تک ایک برج کی تعمیر کی گئی ہے اور زو پارک سے لے کر آرام گھر تک ایک اور برج کی تعمیر کی گئی ہے۔ زو پارک کو دیکھنے کے لئے ہزاروں سیاح آتے ہیں، لیکن وہاں پر فوٹ اوور برج کے نہ ہونے کی وجہ سے حادثہ ہونے کا اندیشہ ہے کیونکہ دونوں برج کے درمیان آر او پلانٹ سے لے کر زو پارک کے سامنے تک کوئی فوٹ اوور برج نہیں ہے۔ لہذا میں حکومت سے گزارش کرتا ہوں کہ وہاں پر ایک فوٹ اوور برج کی تعمیر کی جائے تاکہ جو بھی سیاح آتے ہیں، ان کو سہولت ہو سکے۔

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ:- అధ్యక్షా, మాది ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయినా గానీ నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఇప్పటివరకు సిడిఎఫ్ నిధులు ఒక్క పైసా విడుదల కాలేదు. రాష్ట్ర ఆదాయం రూ.2,20,000కోట్లు. దాంతోపాటు సుమారు 55వేల కోట్లు అంటారు, లక్ష కోట్లు అంటారు. ఆ అప్పు చేసి కూడా నియోజకవర్గాలకు ఒక్క రూపాయి కూడ ఇప్పటివరకు మంజూరు చేయకపోవడం అనేది చాలా బాధాకరమైన విషయం.

12.40 మ. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరం విడుదల చేయవలసినటువంటి సి.డి.పి. నిధులు ఎప్పటి వరకు విడుదల చేస్తారో తెలపవలసిందిగా మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆర్థిక సంవత్సరం చివరలో నామ మాత్రపు సి.డి.పి. నిధులు విడుదల చేస్తే, సమయం లేకపోవడంతో మళ్ళీ ఆ నిధులు వాపస్ పోయే అవకాశముంటుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధమైన ఆలోచన చేస్తున్నట్లు అర్థమవుతోంది. అలాగే, నియోజకవర్గ అభివృద్ధికి సి.డి.ఎఫ్. నిధులు విడుదల చేయడం మంచిదే గానీ, ప్రజాప్రతినిధులైన ఎమ్మెలల దృష్టికి తేకుండా చేయడమనేది, నిధుల దుర్వినియోగానికి అవకాశం కల్పిస్తుందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ప్రజలతో ఎన్నుకోబడ్డ ఎమ్మెల్యేలకు తెలవకుండా రూ.10 కోట్లు స్పెషల్ ఫండ్స్‌ని

విడుదల చేసి.., ఇప్పటి వరకు కూడా అవి ఎక్కడికి పోయాయనే అసలు విషయం తెలవడం లేదు.

అధ్యక్షా, ప్రత్యేక నిధుల పేరుతో వేలాది కోట్ల రూపాయలు కొన్ని నియోజకవర్గాలకే అలాట్ చేస్తున్నారు. గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి కొడంగల్ నియోజకవర్గానికి రూ.4000 కోట్లు విడుదల చేయడం, అదేవిధంగా కొంత మంది మంత్రుల నియోజకవర్గాలకు వందల కోట్ల నిధులను విడుదల చేయడం.. ఇది చాలా బాధాకరమైన విషయం. ఆ నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలి, మరి మా నియోజకవర్గాలు అభివృద్ధి చెందవద్దా అని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు ప్రమాణస్వీకారం చేస్తున్నప్పుడు 'అంతఃకరణ శుద్ధితో మరియు ఎలాంటి పక్షపాతం లేకుండా' అని ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. మరి కొడంగల్ నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసి, మా నియోజకవర్గాలపై మీకు ఎందుకు అంత కక్షనో తెలియజేయవలసిందిగా మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. (మైకు కట్ చేయబడింది).

మిస్టర్ స్పీకర్:- మంత్రి గారు...

శ్రీ పొన్నం ప్రభాకర్:- నోట్ చేసుకున్నాను అధ్యక్షా, నేను తప్పకుండా ఫార్వార్డ్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు లక్ష్మీకాంతరావు గారు.

శ్రీ తోట లక్ష్మీకాంతా రావు:- ధన్యవాదాలు అధ్యక్షా, నా నియోజకవర్గం జుక్కల్‌లో ఉన్నటువంటి అతి పురాతనమైనటువంటి కట్టడాల గురించి మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, నిజాం సాగర్ ప్రాజెక్టు గురించి తెలియని వారు ఎవ్వరూ ఉండరు. నిజాం సాగర్ ప్రాజెక్టును 1923వ సంవత్సరంలో ప్రారంభించి 1931వ సంవత్సరంలో పూర్తి చేయడం జరిగింది. ఆ ప్రాజెక్టుని ఉస్మాన్ అలీఖాన్ కట్టించడం, నవాజ్ జంగ్ బహదూర్ గారు ఇంజనీరింగ్ చీఫ్‌గా ఈ ప్రాజెక్టుని నిర్మించడం జరిగింది. అయితే, ఈ ప్రాజెక్టు యొక్క ఇంజనీరింగ్ మార్వెల్ అని చెప్పొచ్చు. స్థానికంగా స్టోర్ చేసినటువంటి గ్రానైట్ మరియు సున్నంతో కేవలం మాన్యువల్‌గా మ్యాసనరీ వర్క్‌తో కట్టడం జరిగింది.

అయితే, గత ప్రభుత్వాలు ఈ నిజాం సాగర్ ప్రాజెక్టుని ఒక టూరిజం హబ్‌గా తయారు చేస్తామని చాలాసార్లు చెప్పడం జరిగింది. అయినప్పటికీ, దురదృష్టవశాత్తూ ఆ ప్రాజెక్టుని పర్యాటకకేంద్రంగా తీర్చిదిద్దడంలో విఫలం చెందడం జరిగింది. అయితే, అక్కడున్నటువంటి వసతులను కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో, అక్కడున్నటువంటి అద్భుతమైనటువంటి గోల్ బంగ్లా పూర్తిగా... అది ఇప్పుడు డిలాపిడేటెడ్ కండిషన్‌లోకి వచ్చింది. నిజాంసాగర్‌ని ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, జుక్కల్ నియోజకవర్గంలో 9వ శతాబ్దంలో రాష్ట్రకూటులు నిర్మించినటువంటి కౌలాస్‌కోట 350 ఎకరాలలో విస్తరించి ఉన్నది. 52 బురుజులతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించినటువంటి ఆ కోట అది. ఆ కోట ప్రత్యేకతేమంటే, ఆ కోటలో 9 మీటర్ల పెద్ద తోపు ఉన్నది. 3 డిఫరెంట్ పార్ట్స్‌గా దాన్ని ఉపయోగిస్తారు. అది ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద తోపు అని చరిత్ర చెప్తుంది. కాశిగుండం అని ఒక నేచురల్ పాండ్ ఉంది.

మిస్టర్ స్పీకర్:- ఒక సభ్యుడు నియోజకవర్గానికి సంబంధించి ఒక్క ప్రశ్ననే అడగాలి.

శ్రీ తోట లక్ష్మీకాంతా రావు:- అలాగే అధ్యక్షా, అదేవిధంగా వివిధ పుణ్యక్షేత్రాలు కూడా అక్కడున్నాయి. అక్కడ త్రేతాయుగంలో నిర్మించబడినటువంటి రామేశ్వరం మందిరం ఉంది. అయితే, ఈరోజు మన స్టేట్ టూరిజం పాలసీలో 9 స్పెషల్ టూరిజం ఏరియాలనీ, 20 ఇతర టూరిజం ఏరియాలనీ చెప్పడం జరిగింది గానీ, అందులో మా నియోజకవర్గానికి సంబంధించినటువంటి ప్రస్తావన లేకపోవడం కొంచెం బాధాకరంగా ఉంది. కాబట్టి, నేను

మంత్రి గారిని కోరేదేమంటే, జుక్కల్ నియోజకవర్గంలోని ప్రాముఖ్యత కలిగినటువంటి టూరిజం ప్లేస్‌లను దృష్టిలోకి తీసుకుని ఒక ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని నేను మనవి చేస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ పొన్నం ప్రభాకర్:- నోట్ చేసుకున్నాను అధ్యక్షా. మీ ద్వారా సభ్యులు మాట్లాడుతుంటే మాకు మైకు కట్ చేసే ఉద్దేశం లేదు. మీరంతా బి.ఎ.సి. సభ్యులు. మీ సూచనల మేరకు, సభాధ్యక్షులు తీసుకున్న నిర్ణయం ప్రకారంగా ఒక ప్రశ్న అడిగి...

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి (మైకు లేకుండా):- మా సభ్యులు మాట్లాడడం పూర్తి కాలేదు సార్, మైక్ కట్ చేయడం ఎందుకు సార్? పూర్తి చేసేందుకు మా సభ్యుడికి ఒక్క నిమిషం మైకివ్వండి సార్.

శ్రీ పొన్నం ప్రభాకర్:- ...మరొక ప్రశ్నకు మళ్ళీ సందర్భం వస్తుంటుంది కాబట్టి, సమయాన్ని దృష్టిలో ఉంచుకుని, ఒకేసారి మూడు నాలుగు ప్రశ్నలు అడగకుండా సభ్యులకు సూచనలు... మీ (బీజెపి సభ్యులనుద్దేశిస్తూ) ముందే చర్చ జరిగింది, నిర్ణయం జరిగింది కదా!

మిస్టర్ స్పీకర్:- మహేశ్వర్ రెడ్డి గారూ, నిన్న బి.ఎ.సి.లో తీసుకున్న నిర్ణయం ప్రకారం గంట సమయం ప్రశ్నోత్తరాలుంటే, ఈరోజు మనం రెండు గంటలు తీసుకున్నాం. నిన్న బి.ఎ.సి.లో జీరో అవర్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నాం కాబట్టి, ఒక 15 నిమిషాలు జీరో అవర్ తీసుకుందామని, ఈరోజు జీరో అవర్‌ని తీసుకున్నాము. ధన్‌పాల్ గారూ...

శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ:- మీరు ఈ విధంగా స్పెషల్ ఫండ్స్ నిధులు విడుదల చేయకుండా నియోజకవర్గంలో అభివృద్ధి ఏవిధంగా జరుగుతుందో తెలియజేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా ఇందూరు నియోజకవర్గంలో కనీస అవసరాల కోసం..., రోడ్లు, డ్రైనేజీల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. తెలంగాణలోనే రెండవ, వరంగల్ తరువాత అతిపెద్ద జిల్లా కేంద్రం నిజామాబాద్. అటువంటి జిల్లా కేంద్రంలో ఎటువంటి అభివృద్ధి లేదు. రోడ్లు, డ్రైనేజ్‌లు లేవు. బ్యూటిఫికేషన్ అసలే లేదు. కార్పొరేషన్ ద్వారా రూ.100 కోట్ల ఎస్టిమేషన్‌ను మీద్వారా నేను ముఖ్యమంత్రి గారికి పంపిస్తున్నాను. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, 33 జిల్లాలలో సుమారు రూ.35 వేల కోట్ల స్పెషల్ ఫండ్ క్యాన్సిల్ చేయబడింది. ఇప్పటి వరకు ఒక్కరూపాయి కూడా మరలా విడుదల చేయడం జరగలేదు. కనుక, ఆ స్పెషల్ ఫండ్స్‌ని విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యంగా నిజామాబాద్ నియోజవర్గానికి రూ.100 కోట్లు తప్పనిసరిగా విడుదల చేయవలసిందిగా మీద్వారా ముఖ్యమంత్రి గారిని నేను కోరుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- నోట్ చేసుకున్నాం అధ్యక్షా. తప్పకుండా.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులు, మధుసూదన్ రెడ్డి గారు.

శ్రీ జి. మధుసూదన్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. వాస్తవానికి ఇరిగేషన్‌కి సంబంధించిన ప్రశ్న క్వశ్చన్ అవర్‌లో ఉంది. కానీ, సమయాభావం వల్ల నా ప్రశ్న రీచ్ కాలేదు.

అధ్యక్షా, ముఖ్యంగా నా నియోజకవర్గంలో కోయిల్‌సాగర్ ప్రాజెక్టు ఉంది. ఇది 1956లో నిర్మించబడింది. ఇది మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు. దీని ఆయకట్టు 12,500 ఎకరాలు. 1956 నుంచి ఇప్పటి వరకు కూడా ఒక్క ఎకరాకు కూడా అదనంగా ఆయకట్టు పెంచడం జరగలేదు. గతంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీష్ రావుగారు 2017లో కోయిల్‌సాగర్‌కు వచ్చినప్పుడు ఖచ్చితంగా కోయిల్‌సాగర్ ప్రాజెక్టు క్రింద 50 వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు నీళ్ళందిస్తామని చెప్పడం జరిగింది. కానీ, ఆ ప్రతిపాదనలు గానీ, మాట్లాడినటువంటి విషయాలు ఎక్కడా కూడా ఆచరణలోకి రాలేదు. ఇప్పటికి కూడా పాత ఆయకట్టే ఉంది. ముఖ్యంగా ఈరోజు కోయిల్ సాగర్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి కేవలం

ఇరిగేషన్ కోసమే కాదు, డ్రింకింగ్ వాటర్ క్రింద కూడా మహబూబ్‌నగర్‌కూ, కొడంగల్‌కూ నీళ్ళు తీసుకుపోతున్నారు. దానివల్ల, దాదాపు ఒక హాఫ్ టి.ఎం.సి. వాటర్ మొత్తం డ్రింకింగ్ వాటర్‌గా ఉపయోగపడుతుంటే, మిగిలిన 2.5 టి.ఎం.సి. వాటర్ మాత్రమే ఇరిగేషన్‌కు ఉపయోగపడుతున్నాయి. కాబట్టి, ఈ విషయంలో రెండు లిఫ్ట్‌లను ప్రతిపాదించడం జరిగింది.

అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్ళేదేమంటే, కోయిల్‌సాగర్ ప్రాజెక్టు క్రింద అజిలాపురం అనే ఒక గ్రామముంది. అది కోయిల్ సాగర్ నుంచి కేవలం 3 కిలోమీటర్ల దూరంలోనే ఉందిగానీ, ఆ గ్రామానికి చుక్క నీళ్ళు కూడా వస్తలేవు. కాబట్టి, ఈ అజిలాపురం లిఫ్ట్‌ని రూ.39 కోట్లతో నిర్మిస్తే, దాదాపు అజిలాపురం, గద్దెగూడెం, వెంకటాయపల్లి గ్రామాలకు నీళ్ళు వచ్చే అవకాశముంది. కాబట్టి, గౌరవ ఇరిగేషన్ శాఖ మంత్రి గారిని ఈ లిఫ్ట్‌కు అప్రూవల్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, అదేవిధంగా చౌదర్‌పల్లి లిఫ్ట్ కూడా ఉంది. దీని ద్వారా దాదాపు 8000 ఎకరాల ఆయకట్టుకు అదనంగా నీళ్ళిచ్చేందుకు అవకాశముంది. ఈ చౌదర్‌పల్లి లిఫ్ట్‌కు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గరున్నాయి. ఆల్‌రెడీ ఈ.ఎన్.సి. నుండి ప్రభుత్వానికి పంపడం జరిగింది. కాబట్టి, మీద్వారా గౌరవ ఇరిగేషన్ మంత్రిగారిని కోరేదేమంటే, ఈ చౌదర్‌పల్లి లిఫ్ట్‌కు కూడా త్వరితగతిన అనుమతులిచ్చి పనులు ప్రారంభించాలని గౌరవ ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.

అదేవిధంగా మా దగ్గర శంకరసముద్రం అనే ప్రాజెక్టు ఒకటి కొత్తకోట దగ్గర ఉంది. ఒక చిన్న గ్రామానికి సంబంధించి ఆర్ అండ్ ఆర్ ఇష్యూ ఉండడం వల్ల 2014 నుంచి ఆ ప్రాజెక్టు రైట్ కెనాల్ క్రింద ఉన్నటువంటి 8 గ్రామాలకు నీళ్ళు రావడం లేదు. ఈమధ్య కాలంలో గౌరవ ఇరిగేషన్ శాఖమంత్రి గారు అక్కడికి విజిట్ చేసినప్పుడు వారు చూడడం జరిగింది. దానికి సంబంధించిన ప్రతిపాదనలని కలెక్టరు గారు పంపడం కూడా జరిగింది. దానికి రూ.32 కోట్లు మంజూరు చేస్తే, ఆ ఆర్ అండ్ ఆర్ ఇష్యూ సాల్వ్ అవుతుంది. ఆ ప్రాజెక్టు రైట్ కెనాల్ క్రింద ఉన్నటువంటి 8 గ్రామాలకు నీళ్ళు అందేటువంటి అవకాశముంటుందని మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

12.50 మ. అదే విధంగా, మా దగ్గర కొన్ని మినీ లిఫ్ట్‌లున్నాయి. గతంలో 2000లో జలయజ్ఞంలో మినీ లిఫ్ట్‌లు ప్రారంభించడం జరిగింది. గత పది సంవత్సరాలుగా ఈ మినీ లిఫ్ట్‌లు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైనాయి. ఒకటి, దుప్పల్లి లిఫ్ట్, వంద ఎకరాల ఆయకట్టుకు దాదాపు 25 లక్షలు ఖర్చు చేసి ఆ మినీ లిఫ్ట్ రిపేర్ అయితే, వంద ఎక్కరాల ఆయకట్టుకు నీళ్ళందించవచ్చు. అదే విధంగా, కురుమూర్తిరాయ లిఫ్ట్ 4,400 ఎకరాల ఆయకట్‌కు నీళ్ళొస్తాయి. రూ.6.9 కోట్లు ఖర్చుచేస్తే మళ్ళీ రిపేర్లయి ఈ లిఫ్ట్‌ల ద్వారా నీరిచ్చే అవకాశముంది. అదే విధంగా, నెలివీడు లిఫ్ట్, రామన్‌పాడు లిఫ్ట్ 1, లిఫ్ట్ 2, సరళాసాగర్ లిఫ్ట్, ఇవన్నీ కూడా పూర్తిగా పాడైనాయి, ఈ లిఫ్ట్‌లన్నీ రిపేర్ చేస్తే దాదాపు 6-7 వేల ఎకరాలకు అదనంగా ఆయకట్టుకు నీరిచ్చే అవకాశముంది. దీనికి సంబంధించిన అమౌంట్స్ కూడా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. ఈ లిఫ్ట్‌లకు సంబంధించినవన్నీ కూడా త్వరితగతిన అనుమతిలివ్వాల్సిందిగా మీ ద్వారా మరొక్కసారి గౌరవ ఇరిగేషన్ శాఖా మంత్రిగారిని కోరుతున్నాను, ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ పొన్నం ప్రభాకర్:- నోట్ చేసుకున్నాం అధ్యక్షా.

(అంతరాయం)

శ్రీ మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్:- ధన్యవాదాలు అధ్యక్షా. రామగుండం ఒక కార్మిక క్షేత్రం సార్. అనేక సార్లు దీనిపై అడిగాం. మా దగ్గర సింగరేణిలో దాదాపు రామగుండం ప్రాంతంలోనే 15 వేల మంది NTPCలో ఉంటారు, కేశోరామ్‌తో కలిసి 20000 మంది కాంట్రాక్ట్ కార్మికులున్నారు. G.O.No. 22 ను ఇంప్లిమెంట్ చేస్తే స్కిల్డ్, అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్ క్రింద వారికి జీతాలు పెరిగే అవకాశముంది సార్. పర్మనెంట్ కార్మికులకు ఒకొక్కరికీ

లక్ష రూపాయలు జీతం వస్తుంది. వారితో సమానంగా పని చేస్తున్న వారికి జీతాలు రావు. అనేకసార్లు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళాం. దయచేసి దీనిని త్వరితగతిన ఇంప్లిమెంట్ చేసేట్లు చూడాలి సార్. అలాగే, మున్సిపల్ కార్మికులు... మా దగ్గర కార్పొరేషన్ సార్, కార్మికుల వ్యవస్థ తక్కువగా ఉన్నది. వాళ్ళను కూడా రెగ్యులరైజ్ చేస్తారా, లేదా వాళ్ళకు జీతాలు పెంచే కార్యక్రమం చేయాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ పొన్నం ప్రభాకర్:- నోట్ చేసుకున్నాం అధ్యక్షా.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ سات، آٹھ مہینے پہلے نئی حکومت کے آنے کے بعد پرجا پالنا کی درخواستوں کو قبول کیا گیا تھا۔ اس میں کثیر تعداد میں وائٹ راشن کارڈس کی درخواستیں بھی قبول کی گئی تھیں۔ آج عوام بہت پریشان ہے۔ وائٹ راشن کارڈ کے ذریعہ آروگیہ شری کا ہیلتھ کارڈ بنایا جاتا ہے۔ میں آپ کے ذریعہ حکومت سے یہ پوچھنا چاہتا ہوں کہ آپ وائٹ راشن کارڈس کب جاری کریں گے۔ اگر کوئی میڈیکل بلز لے کر بی پی ایل سرٹیفکیٹ حاصل کرنے کے لئے منڈل آفیس جاتا ہے تو وہاں پر بھی کثیر تعداد میں عوام کی لائن ہے۔ اگر آپ وائٹ راشن کارڈس کو جلد سے جلد جاری کریں گے تو میں سمجھتا ہوں کہ عوام راحت کی نیند سوئے گی اور ان کو بہت سہولت ہوگی۔ میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں۔ شکریہ۔

శ్రీ పొన్నం ప్రభాకర్:- నోట్ చేసుకున్నాం అధ్యక్షా.

శ్రీ పాడి కౌశిక్‌రెడ్డి:- ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. మా హుజూరాబాద్ నియోజకవర్గంలో 'దళిత బంధు' అనే పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని saturation modeలో దాదాపు 18500 కుటుంబాలకి ఇవ్వడం జరిగింది. దానితోబాటు ఇవాళ రెండవ విడత 'దళిత బంధు' క్రింద దాదాపు హుజూరాబాద్ నియోజకవర్గంలో ఇంకొక్క 5000 కుటుంబాలకు ఇవ్వాల్సిన అవసరముంది. దీని మీదేమీ ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ లేదు. Already డబ్బులన్నీ కూడా beneficiary అకౌంట్‌లో ఉన్నాయి. కానీ, ఆ అకౌంట్స్ అన్నీ కూడా ఫ్రీజ్ చేసి పెట్టారు. ప్రతిసారి గౌరవ జిల్లా మంత్రివర్యులకీ అనేకసార్లు పిటిషన్ కూడా ఇవ్వడం జరిగింది. కానీ, అది ఇప్పటిదాకా రిలీజ్ చేస్తలేరు. దయచేసి అది వెంటనే రిలీజ్ చేయాలని కోరుతూ ఉన్నాను. అదే విధంగా మొన్న దళిత కుటుంబాలందరూ కూడా నిరసన తెలిపితే దళిత కుటుంబాల మీద, దళిత మహిళల మీద కేసులు పెట్టారు. దయచేసి ఆ కేసులు withdraw చేసుకొని ఆ డబ్బు రిలీజ్ చేయాలని కోరుతూ ఉన్నాను.

గౌరవ ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారిక్కడున్నారు కాబట్టి, నేను తనను కలిసి representation ఇవ్వడం జరిగింది. కమ్లాపూర్ మండలంలో మా కేసీఆర్ గారు ఆనాడు రెండు కోట్ల రూపాయలతో అద్భుతమైన బస్ స్టాండ్ నిర్మాణం చేపట్టారు. ఆ బస్టాండ్‌ను పూర్తి చేయడానికి ఇంకొక కోటి రూపాయలు అవసరం. గౌరవ మంత్రిగారికి ఈ సబ్జెక్ట్ ఐడియా ఉంది, దయచేసి అది కూడా ఇవ్వాలని కోరుతూ ఉన్నాను.

ఇవాళ దళితులు ప్రగతి భవన్ ముంగిట రెండవ విడత 'దళిత బంధు' విడుదల చేయాలని అడగడానికి వస్తే వారిని కూడా అరెస్టు చేశారు. దయచేసి వెంటనే అది కూడా విడుదల చేసి, అరెస్టు చేసిన వారిని రిలీజ్ చేయవలసిందిగా కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ పొన్నం ప్రభాకర్:- నోట్ చేసుకున్నాం అధ్యక్షా. కమ్లాపూర్ బస్టాండ్‌కు సంబంధించిన అంశం పరిశీలనలో ఉంది. దాని పురోగతి తెలియజేస్తాం.

మిస్టర్ స్పీకర్:- Zero Hour is over. Adjournment Motions...

1.శ్రీ కె.తారక రామారావుగారు మరియు ఇతరులు.. రాష్ట్రంలో పరిశ్రమల పేరిట సాగు భూముల సేకరణ వ్యతిరేకిస్తున్న రైతులను నిర్బంధించడం గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా తీర్మాన ప్రతిపాదనలు తిరస్కరించడమైనది.

(బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

2. శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డిగారు.. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

3. శ్రీ కూనంనేని సాంబశివరావుగారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీతారామచంద్ర స్వామి ఆలయాలకు

చెందిన భూములు సాగు చేసుకుంటున్న రైతులకు 'రైతు బంధు' పథకం, పంట ఋణాలు మరియు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

(రైతులకు కరెంటు షాకా...సిగ్గు సిగ్గు, రైతులకు బేడీలా..సిగ్గు సిగ్గు.. గిరిజన రైతులను వెంటనే విడుదల చేయాలి... అంటూ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ సభ్యుల నుండి అంతరాయం)

The House is adjourned for 15 minutes.

(Then, the House adjourned at 12.58 p.m.)

3.00 & 3.10 సా.

(విరామం తరువాత సభ తిరిగి సాయంత్రం 3.00 గంటలకు ప్రారంభమైంది)

(సభ ప్రారంభం కాగానే బీ.ఆర్.ఎస్, బీ.జే.పి సభ్యులు వెల్ దగ్గరకు వచ్చి 'సిఎం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి, గిరిజన రైతుల చేతులకు బేడీలా– సిగ్గు సిగ్గు, సభలో సి.ఎం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీ ఏమైంది' అంటూ ప్లకార్డులు ప్రదర్శించసాగారు. కొద్ది సేపటి తరువాత బీజేపి సభ్యులు వెల్ ముందు క్రింద కూర్చుని సి.ఎం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయంటూ స్లోగన్లు చేయసాగారు. ఆ సమయంలో బి.ఆర్.ఎస్ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి ప్లకార్డులు చూపిస్తూ స్లోగన్లు చేయసాగారు)

శ్రీ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్:- ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని తీసుకొచ్చినటువంటి ఈ రాష్ట్రముఖ్యమంత్రిగారికి, కేబినెట్ మంత్రులకు నిజంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో క్రీడలను జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్ళడానికి ఇదొక ప్రధానమైన అంశం కాబడుతుందని నేను భావిస్తున్నాను.

గతంలో రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక క్రీడా కార్యక్రమాలు జరిగాయి. పల్లె ప్రాంతాల నుంచి మొదలుపెట్టుకుని టాలెంట్ హబ్‌గా క్రీడల్లో అందరినీ కూడా గుర్తించి, వారికి సరైన తర్ఫీదునిచ్చి దాదాపు 36 అకాడమీలతో ఈ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకురావడానికి ఆరోజుల్లో మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే జరిగింది. ఆరోజు కేంద్రమంత్రిగా ఉన్న సునీల్‌దత్ గారు కూడా దేశాన్ని అంతా వదిలి హైదరాబాదులో మకాం వేసి, ఈ రాష్ట్రంలో ఇంత పెద్ద కార్యక్రమం జరిగిందంటే ఈ రాష్ట్రంలో క్రీడలకు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్నటువంటి ప్రోత్సాహం అనే సంఘటనను గుర్తుచేసుకోవాలి.

అయితే గత పది సంవత్సరాలు బీ.ఆర్.ఎస్ పాలనలో క్రీడలు పూర్తిగా సమసిపోయి, క్రీడలకు గుర్తింపులేక అణగారిపోయాయి. క్రీడా వ్యవస్థ అంతా కూడా దెబ్బతిన్నది అధ్యక్షా. ఈరోజు మేము గర్వంగా చెపుతున్నాము. రేవంత్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రపథమంగా క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ పల్లెప్రాంతాలతో సహా ఎక్కడైతే నిజమైన క్రీడాకారులుంటారో వారందరినీ వెలికితీసే కార్యక్రమాన్ని చేస్తూ ఈ రాష్ట్రాన్ని భారతదేశంలో అత్యున్నతమైన స్థాయిలో పెట్టాలని, ఆ స్థాయిలో గుర్తింపు రావాలంటే ఇక్కడ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందనే విషయాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు గుర్తించి..

(సార్, మోషన్ ఎలా చేయండి అంటూ బీ.ఆర్.సభ్యుల స్లోగన్లతో అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- గవర్నమెంట్ బిల్లులకు సహకరించండి ప్లీజ్.

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు (గౌరవ సాంకేతిక సమాచార, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం మరియు శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు):- అధ్యక్షా, నేను మీద్వారా బీ.ఆర్.ఎస్., బీ.జే.పి సభ్యులను కోరుతున్నాను. చర్చ విషయంలో మీరు నిన్న, ఇవాళ టేబుల్ చేసిన బీ.ఏ.సిలో జరిగిన అంశాలను మరొక్కసారి వీరి దృష్టికి తీసుకువస్తున్నాను. దాదాపు 15,16

ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలను ఒకటి తరువాత ఒకటి తీసుకోవాలని బిఏసీలో వారు చెప్పారు. వారు చెప్పిన సబ్జెక్టు పై డిస్కషన్ చేస్తామని మేము నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. వారికి డిస్కషన్ చేయాలని ఏమాత్రం ఉద్ధేశ్యం లేదు. కేవలం సభను అడ్డుకోవాలని, ఏ విధంగా పేపర్లో కనపడాలి, ప్రెస్ పరంగా ఏరకంగా ముందుండాలనే తప్ప మరొకటి లేదు.

వారి నియోజకవర్గాలలో ఈ ఆరు గ్యారెంటీలలో భాగంగా మేము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వారి వారి గ్రామాల్లో ప్రజలందరూ పొందుతున్నారు. ఈరోజు కేవలం సభను అడ్డుకోవాలి, గవర్నమెంటు బిజినెస్ అడ్డుకోవాలి... ఈరోజు మేము అడుగుతున్నాము..

లగచర్లకు సంబంధించి, రెసిడెన్షియల్ స్కూల్స్‌కి సంబంధించి వారు లేవనెత్తిన ప్రతి అంశాన్ని సభాపతిగారు అనుమతిస్తే మాకు కూడా వాటిపై తప్పకుండా చర్చ చేయాలని ఉంది. అధ్యక్షా, వారి ప్రభుత్వ హయాంలో జరిగిన ల్యాండ్ అక్విజిషన్‌లో వివిధ ప్రాజెక్టుల ద్వారా భూనిర్వాసితులు కాబడ్డ అనేక మంది పేదవాళ్లు, రైతుల విషయంలో ఏవిధంగా వారు వ్యవహరించడం జరిగిందో.. ఈరోజు లగచర్ల సంఘటనకు సంబంధించి 17 మంది బీ.ఆర్.ఎస్ పార్టీకి కార్యకర్తలు క్రియాశీలకంగా వ్యవహరించి అక్కడ భూమిలేకున్నా అడ్డుకోవాలని చేసిన చర్చ వల్ల.. అమాయకులైన గిరిజన వాసులని అడ్డుపెట్టుకుని వారు రాజకీయ ఉద్ధేశ్యంతో చేస్తున్న ప్రయత్నం ఇది.. ఇప్పటికీ కూడా మేము అడుగుతున్నాము, కోరుతున్నాము. తిరిగి వారిని వారి వారి సీట్లల్లో కొర్చోమని చెప్పండి అధ్యక్షా.

ప్రధానంగా రాష్ట్రానికి సంబంధించిన టూరిజం పాలసీ.. రాష్ట్రానికి సంబంధించిన స్పోర్ట్స్ పాలసీ.. ఈ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత పది సంవత్సరాలుగా బీ.ఆర్.ఎస్ ప్రభుత్వానికి క్రీడల పట్ల యువత పట్ల ఏమాత్రం శ్రద్ధ లేకుండేది. ఈరోజు మేము క్రీడా పాలసీని తీసుకొద్దామంటే దాన్ని అడ్డుకునే కార్యక్రమం చేస్తున్నారు. టూరిజం పాలసీని కూడా అడ్డుకోడమే.

రైతులకు సంబంధించి తుమ్మల నాగేశ్వరరావు గారు, ముఖ్యమంత్రిగారు, ఉప ముఖ్యమంత్రిగారు.. మేమిచ్చిన మాట ప్రకారంగా రెండులక్షల రూపాయలను రైతు రుణమాఫీ చేశాము. వాళ్ళా రైతుల గురించి మాట్లాడేది? లక్ష రూపాయలు రుణమాఫీ అని పది సంవత్సరాలు తీసుకున్నారు. మేము పది నెలల కాలంలో రైతులకు సంబంధించి 2 లక్షల రూపాయల వరకున్న రుణాలను మాఫీ చేసి ముందుకు పోతావుంటే, రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు వీరికి ఉందా అధ్యక్షా?

ఈరోజు మనందరం కలిసి కూర్చుని రేపు ప్రపంచ దేశాల్లో రాబోయే కాలంలో ఐదు సంవత్సరాలకో, పది సంవత్సరాలకో, పదిహేను సంవత్సరాలకో మన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఒలింపిక్, ఏషియన్ గేమ్స్‌లో మెడల్స్ సాధించాలని ఒక ప్రత్యేకమైన ఉద్ధేశ్యంతో ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి ఈరోజు స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తే దానిపై కూడా వాళ్ళకి ఇంట్రెస్టు లేదు. వారికి ఈ రాష్ట్రానికి సంబంధించిన యువత పైన ఇంట్రెస్టు లేదు, రాష్ట్రానికి సంబంధించిన క్రీడలపైన ఇంట్రెస్టు లేదు, రాష్ట్రానికి సంబంధించిన రైతులపైన కూడా ఇంట్రెస్టు లేదు.

దేనిగురించి అధ్యక్షా ఇది? దేని గురించి చేస్తున్నారు? నేను బీ.జే.పి వాళ్లని కోరుతున్నాను. ప్రివిలేజ్ మోషన్ ఎవరికి ఇవ్వాలి? స్పీకరు గారికి అందజేయాలి. ప్రివిలేజ్ కమిటీ ఏర్పడ్డ తరువాత ప్రివిలేజ్ కమిటీకి వారు ఇవ్వాలి. ఇవేమీ కూడా చేయకుండా.. .. ప్రివిలేజ్‌కి సంబంధించిన అంశంలో, శాసనసభాపతి గారికి కూడా సమయం ఇవ్వాలి. ప్రభుత్వ పరంగా వారు రిప్లై అడిగినపుడు దానికి సంబంధించిన అంశాలన్నిటినీ బేరీజు చేసుకుని ముందుకు వెళతారు. ఇప్పుడు నేను మీద్వారా కోరుతున్నాను అధ్యక్షా. సభ సజావుగా జరగడానికి అందరి సభ్యుల సహకారం చైర్‌కు అవసరం. ప్రభుత్వ పరంగా మేము వారందరినీ కోరుతున్నాం, సహకరించండి. రాష్ట్ర యువతకు సంబంధించిన అంశం, రాష్ట్రానికి సంబంధించిన టూరిజం అంశం. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, ఈ రాష్ట్ర ప్రగతికి

సంబంధించిన అంశాలను దృష్టిలో పెట్టుకుని వారు సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

(సభలో ప్రతిపక్ష బీఆర్ఎస్మరియు బీజేపి పార్టీల సభ్యుల నుండి తీవ్ర అంతరాయం కొనసాగుతూనే ఉంది)

శ్రీ వుక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్:- అధ్యక్షా, గతంలో 36 అకాడమీలుండేవి. గత పది సంవత్సరాల కాలంలో కొత్తగా ఏర్పాటుచేయకపోగా, అసలు క్రీడలు అనే వాటికి గుర్తింపు లేకుండా ఉన్నటువంటి క్రీడా ప్రాంగణాలను కూడా మరుగున పడేసిన చరిత్ర వారిది.

(ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుండి నిరసనలు కొనసాగింపు)

శ్రీమతి డి. అనసూయ (గౌరవ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖామాత్యులు):-:- అధ్యక్షా, వాళ్ల ప్రభుత్వం వచ్చిన తరువాత అనేక నిబంధనలు తీసుకొచ్చారు. రూల్స్ బుక్ తయారుచేసి, వాళ్లే తుంగలో తొక్కుతున్నారు. అదేకాకుండా వాళ్ల హయాంలో ఖమ్మంలో గిరిజన రైతులకు, ఆదిలాబాద్లో మహిళలకు, జగిత్యాల, గౌరారంలో, భువనగిరిలో నిరసన తెలియజేసిన అనేకమంది రైతులకు బేడీలు వేసింది వాళ్లు. మొన్న లగచర్లలో జరిగిన విషయం తన దృష్టికి రాగానే సి.ఎం. గారు సంబంధిత అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది. కాని వాళ్లు మేము ఆరోజు బేడీలు వేసి, తప్పు చేశామని ఒప్పుకునే ధైర్యము, నైతికత వాళ్లకు ఉన్నదా అని నేను అడుగుతా ఉన్నా. కాబట్టి మీ ప్రభుత్వం ఉన్నప్పుడేమో రూల్స్ బుక్కులు తీసుకొచ్చి ఎవరూ వెల్ లోకి రావద్దు, ప్లకార్డులు ప్రదర్శించొద్దు అని నిబంధనలు పెట్టిన్రు. ప్రతిపక్షంలోకి రాగానే ఇంత దారుణంగా వ్యవహరించడం కరెక్టు కాదు. సభ్యులకు నిబంధనలు అన్నప్పుడు సమానంగా వర్తిస్తాయి. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఒక నిబంధనలు, మేము అధికారంలో ఉంటే మరొక నిబంధన అనడం కరెక్టు కాదు. కాబట్టి సభ్యులు ప్రాపర్ వే లో వచ్చి, డిస్కస్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

(ప్రతిపక్ష పార్టీల నిరసనపూర్వక నినాదాలు కొనసాగుతూనే ఉన్నాయి)

ప్రభుత్వబిల్లులు

MR.SPEAKER:- I request the Minister for Endowments on behalf of the Chief Minister to move the motion for taking into consideration of the Young India Physical Education and Sports University of Telangana Bill, 2024.

SMT. KONDA SUREKHA (MINISTER FOR ENVIRONMENT & FOREST, ENDOWMENTS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Sir, I beg to move:

"That the Young India Physical Education and Sports University of Telangana Bill, 2024 be taken into Consideration.

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Young India Physical Education and Sports University of Telangana Bill, 2024 be taken into consideration."

Those who are for the Motion, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is considered.

CLAUSES 2 TO 10

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 10 and they are before the House. The question is:

"That Clauses 2 to 10 do stand part of the Bill".

Those who are for Clauses 2 to 10, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and Clauses 2 to 10 were added to the Bill.

CLAUSE 11

MR.SPEAKER:- There is 1 Non-Official amendment to Clause 11 given notice by Dr. Palvai Harish Babu.

Clause -11

DR.PALVAI HARISH BABU:- Speaker Sir, I beg to move:

Substitute the following as Sub Clause (1) of Clause 11:

"(1) The Hon'ble Governor of Telangana shall be the Chancellor of the University."

MR.SPEAKER:- Non Official Amendment moved. The question is:

"That **Substitute** the following as Sub Clause (1) of Clause 11:

"(1) The Hon'ble Governor of Telangana shall be the Chancellor of the University."

"Those who are for the Non-official amendment, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Noes' have it, 'Noes' have it,

The Motion is negatived and the Non-Official Amendment is lost.

MR.SPEAKER:- The question is:

"That Clause 11 do stand part of the Bill",

Those who are for Clause 11, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is adopted and Clause 11 was added to t he Bill.

CLAUSES 12 TO 59, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:- There are no amendments to Clauses 12 to 59, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 12 to 59, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

Those who are for the Motion, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"That Clauses 12 to 59, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER:- I shall now request the Minister for Endowments to move the motion for passing the Bill.

SMT.KONDA SUREKHA (MINISTER FOR ENVIRONMENT & FOREST, ENDOWMENTS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Sir, I beg to move:

"That the Young India Physical Education and Sports University of Telangana Bill, 2024 be passed."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Young India Physical Education and Sports University of Telangana Bill, 2024 be passed."

Those who are for the Motion, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is passed.

MR.SPEAKER:- I request the Minister for Health and Medical on behalf of the Chief Minister to move the motion for taking into consideration of the Telangana Universities (Amendment) Bill, 2024.

SRI C.DAMODAR RAJANARSIMHA (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE AND SCIENCE & TECHNOLOGY) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Universities (Amendment) Bill, 2024 be taken into consideration".

MR. SPEAKER:- Motion moved. Now Discussion on consideration of the Bill.

The question is:

"That the Telangana Universities (Amendment) Bill, 2024, be taken into Consideration".

Those who are for the Motion, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is Considered.

CLAUSES 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That the for Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

Those who are for the Motion, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Health and Medical to move the Motion for passing the Bill.

SRI C.DAMODAR RAJANARSIMHA (MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE AND SCIENCE & TECHNOLOGY) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Universities (Amendment) Bill, 2024, be passed".

Those who are for the Motion, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is passed.

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the Motion.

SRI D.SRIDHAR BABU:- (MINISTER FOR INORMATIONI TECHNOLOGY, ELECTRONIC & COMMUNICATIONS, INDUSTRIES & COMMERCE AND LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move :

"That the sub-rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to":

The Telangana Goods and Services Tax (Amendment) Bill, 2024.

Listed in the Agenda for today, the 17th December, 2024 for its Introduction, Consideration, and Passing.

MR. SPEAKER:- Motion moved. The question is :

"That the sub-rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to."

The Telangana Goods and Services Tax (Amendment) Bill, 2024.

Listed in the Agenda for today, the 17th December, 2024 for its Introduction, Consideration, and Passing.

Those who are for the motion, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the sub-rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly were suspended.

MR.SPEAKER:- I request the Minister for Prohibition and Excise on behalf of the Chief Minister to introduce the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2024.

SRI JUPALLY KRISHNA RAO (MINISTER FOR PROHIBITION AND EXCISE) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to introduce

"That leave be granted to introduce the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2024".

MR.SPEAKER:- Motion moved. The question is :

"That leave be granted to introduce the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2024".

Those who are for the Motion, please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it.

The Motion is carried and the Bill is introduced.

MR.SPEKAER:- I request the Minister for Prohibition and Excise to move the Motion for taking into consideration of the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2024.

SRI JUPALLY KRISHNA RAO (MINISTER FOR PROHIBITION AND EXCISE) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2024 be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. The question is :

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2024 be taken into consideration."

Those who are for the motion, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is Considered.

CLAUSES 2 AND 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER:- I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

Those who are for the Motion, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and Clause 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Prohibition and Excise to move the Motion for passing the Bill.

SRI JUPALLY KRISHNA RAO (MINISTER FOR PROHIBITION AND EXCISE) (DEPUTIZING THE CHIEF MINISTER):- Hon'ble Speaker Sir, I beg to move:

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2024 be passed."

MR.SPEAKER:- Motion moved. The question is :

"That the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2024 be passed."

Those who are for the Motion, Please say 'Ayes'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The Motion is carried and the Bill is passed.

3.20 సా. **మిస్టర్ స్పీకర్**:- తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక విధానం పై స్వల్పకాలిక చర్చ...

తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక విధానం - స్వల్పకాలిక చర్చ

శ్రీ జూపల్లి కృష్ణారావు(గౌరవ మద్యపాన నిషేధం మరియు ఆబ్కారీ శాఖ, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖామాత్యులు):- అధ్యక్షా, "The world is a book, and those who do not travel read only one page" by Saint Augustine. "We travel not to escape life, but for life not to escape us." "Tourism is a driver for peace, prosperity and mutual understanding."

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు 'రైతులకు బేడీలా.. సిగ్గు సిగ్గు', రైతు సంఘాలకు బేడీలు సిగ్గు సిగ్గు', లగచర్ల గిరిజన రైతులకు బేడీలు' అనే స్లోగన్స్‌తో ఉన్న ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలుపుతూ నినదించసాగారు.)

అధ్యక్షా, పర్యటన అంటే సాంస్కృతిక అన్వేషణ. సంపూర్ణ జీవన అనుభవ వీక్షణ. అదే విధంగా పర్యాటకం అంటే సృష్టిలోని అందాలతో మమేకం, మనిషిలోని అంతర్గత ప్రపంచంలోకి ప్రయాణించడం.

అధ్యక్షా, పర్యాటకం అంటే వినోదం కోసం ప్రయాణించడం అని క్లుప్తంగా చెప్పవచ్చు. పర్యాటక రంగం కేవలం ఆదాయ వనరు మాత్రమే కాదు. మన వారసత్వం, ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలు తిరిగి మన కండ్ల ముందు ఆవిష్కృతం చేస్తుంది. చరిత్ర, సంస్కృతి తెలుసుకోవాలంటే పఠనాభిరుచే కాదు, పర్యాటక ఆసక్తి కూడా కావాలి. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో పర్యాటక రంగం ఒకటి. ఇది ఉద్యోగ ఉపాధిని సృష్టిస్తుంది. ఎగుమతులను ప్రోత్సహిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా సంపదను సృష్టిస్తుంది. World Travel and Tourism Council ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సృష్టించేటటువంటి కొత్త ఉద్యోగాలలో నాల్గింటిలో ఒకటి. మొత్తం ఉద్యోగాలలో పది శాతం ట్రావెలింగ్ టూరిజం రంగం నుండి వస్తుంది. దుబాయ్, సింగపూర్ సహా ప్రపంచంలోని కొన్ని దేశాలు పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా తమ ఆర్థిక వ్యవస్థలను తీర్చిదిద్దవచ్చని, అత్యంత శక్తివంతమైన దేశాలుగా ఎదిగాయి. ఉదాహరణకు థాయ్‌లాండ్, మాల్దీవులు, భూటాన్, కర్వీన్, దుబాయ్,సింగపూర్ వంటి చాలా దేశాల్లో ఇసుక తప్ప ఏమీ లేదు అధ్యక్షా. అయినా కూడా ప్రపంచంలోని అతి పెద్ద టూరిజం దేశాలుగా ఎదిగి ఎన్నో లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తూ, ప్రపంచ పర్యాటక కేంద్రాలుగా ఆదర్శంగా నిలిచాయి. అద్భుతమైన పర్యాటక వనరులు ఉన్నప్పటికీ భారతదేశం యొక్క జీడీపీలో పర్యాటక రంగ భాగస్వామ్యం 2023 నాటికి సుమారు 6.2 శాతంగా ఉంది. అనగా తెలంగాణ రాష్ట్రం దేశీయ రాకపోకల విషయంలో 9వ స్థానంలో అంతర్జాతీయ రాకపోకల విషయంలో 12వ స్థానంలో ఉంది. కేరళ, రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడు, గోవా వంటి రాష్ట్రాలు పర్యాటకులను ఎక్కువగా ఆకర్షిస్తుంది.

అధ్యక్షా, "Tourism is our passport to peace. It brings people together and helps bridge cultural divides," ఈ రంగం ద్వారానే పలు దేశాలకు విదేశీ మారక ద్రవ్యం కూడా సమకూరుతుంది. అయితే గత కొన్నేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా పర్యాటకం తన స్థాయిని మార్చుకుంటుంది. ఒకప్పుడు పర్యాటకం అంటే విలాసం. కానీ నేడు అది నిత్యావసరంగా మారింది. ప్రజల జీవన స్థాయిలో వచ్చిన మార్పులే దీనికి ప్రధాన కారణం.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు.. ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం అంటూ వారు ఇంకనూ నిరసనలు కొనసాగిస్తూనే ఉన్నారు.)

నేటి సమాజంలో మనిషి నిత్యం ఎన్నో సమస్యలతో, ఆలోచనలతో, ఒత్తిళ్లతో కూడిన జీవనాన్ని గడుపుతున్నాడు. అట్లాగే ఇప్పుడు కూడా చాలా ఒత్తిళ్లతో ఉన్నారు. అందుకని ట్రావెల్ చేస్తే వాళ్లకు కూడా కొంచెం రిలీఫ్‌గా ఉంటుంది. ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్స్, బీమా, ఐటి, పాలిటిక్స్ వంటి రంగాల్లో పనిచేసే వారి జీవితం ఎంతో ఒత్తిళ్లతో కూడుకున్నది. అందుకే అలాంటి వారు ఒత్తిడి సమస్యలకు దూరంగా ఉండాలంటే ఏదో ఒక ప్రదేశానికి వెళ్లి సేద తీర్చుకోవాలి. గత కొన్నేళ్లుగా పర్యాటకరంగంలో వృద్ధే దీనికి నిదర్శనం. తెలంగాణకు ఘనమైన చారిత్రక సంపద ఉంది. విభిన్న నిర్మాణ శైలి, శిల్పాలు, ఆయుధాలు, అభరణాలు, గృహ చిత్రాలు, బొమ్మలు, భవనాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, భాష, మాండలికం, సాహిత్యం, కళలు అన్ని తెలంగాణ వారసత్వంలో గొప్ప భాగము. గొల్కొండ కోట, వరంగల్ కోట, రామప్ప దేవాలయం, వెయ్యి స్తంభాల గుడి, చార్మినార్, కులికుతుబ్‌షాహీ టూంబ్స్, మెదక్ చర్చి, మక్కామసీద్, జైన్ ఆరామాలు వంటి చాలా గొప్ప చారిత్రక కట్టడాలున్నాయి. ప్రసిద్ధి చెందిన రామప్ప ఆలయం యునెస్కో సంస్థచే ప్రపంచ గుర్తింపు పొందింది. ఇది తెలంగాణ ప్రజలకే కాకుండా యావద్దేశం కూడా గర్వించదగిన విషయం. తెలంగాణ పూర్వ వైభవాన్ని, వారసత్వాన్ని పునరుజ్జీవింప చేసి భావితరాలకు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. తెలంగాణలో ప్రకృతి రమణీయమైన ప్రదేశాలకు కొదవ లేదు. అదే విధంగా ఆహ్లాదపరిచే అభయారణ్యాలు, పులకరింపచేసేటటువంటి ప్రకృతి సోయగాలు, ముగ్ధమనోహరంగా కట్టిపడేసే జలాశయాలు, జలపాతాలు, వెయ్యి ఏండ్ల నాటి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను వారసత్వ వైభవ ప్రాభవాన్ని మహోన్నత మహోజ్వలంగా ప్రకాశింపజేసే పర్యాటక ప్రదేశాలున్నాయి.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు 'గిరిజన రైతులకు బేడీలా', 'ఇదేమీ రాజ్యం ఇదేమీ రాజ్యం, దోపిడి రాజ్యం దొంగల రాజ్యం' అని నినదిస్తూ, 'భరించలేక, సహించలేక' అని రకరకాలుగా బీఆర్ఎస్ సభ్యులు వారి వారి సీట్ల నుండి లేచి నిలబడి నిరసనలు తెలిపారు.)

అధ్యక్షా, ఇన్ని ప్రత్యేకతలున్న తెలంగాణ పర్యాటక రంగం ఇప్పుడు ఏదైతే ఇక్కడ గొడవ చేస్తున్నారో గడచిన పది సంవత్సరాల కాలంలో అసలు పర్యాటక రంగాన్నే మర్చిపోయారు, ప్రజలను మర్చిపోయారు, ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలనే కనీస ఇంగిత జ్ఞానం లేకుండా వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి, ఇవాళ చిప్ప చేతికిచ్చి, గొప్పగా మాట్లాడుతుంటే, ఈ సభలో ఏ మాత్రం కూడా మాట్లాడేటటువంటి నైతిక అర్హత లేకుండా కోల్పోయారు. వందలాది మంది బిడ్డలు ప్రాణత్యాగాలు చేసిన అమరుల యొక్క ఆకాంక్ష నెరవేరలేదు. వీరిలో చాలా మంది వారి ఆకాంక్షలు నెరవేరినాయి. కనీసం ఇప్పటికైనా, అలాంటి అమరవీరుల ఆకాంక్షలు నెరవేర్చడం కోసం ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలంటే వారు సహకరించాలి అధ్యక్షా. టూరిజం పాలసీ గురించి పది సంవత్సరాలుగా వారు చేయని పనిని మేము చేస్తూ ఉంటే వారు సహకరించాలని కోరుకుంటున్నాము అధ్యక్షా.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో వచ్చే నాలుగేండ్లలో తెలంగాణను Global Tourism destination గా తీర్చిదిద్దాలనే కృతనిశ్చయంతో పని చేస్తున్నాము. సహజవనరులు అంతగా లేని అనేక దేశాలు టూరిజం ఆదాయంతో మనుగడ సాగిస్తుంటే అన్ని ఉన్న మన రాష్ట్రంలో, అన్ని రకాల అవకాశాలు ఉన్నా కూడా మనం వెనుకబడే ఉన్నాము.

(ఈ సందర్భంలో బీజేపి సభ్యులు 6 గ్యారెంటీలకు చట్ట బద్ధత ఏమైంది? 6 గ్యారెంటీలకు చట్ట బద్ధత ఎప్పుడు? సిఎం మాటకు విలువేది అనే ప్లకార్డులతో తమ తమ సీట్ల నుండి లేచి నినాదాలు చేశారు.)

అందుకే రాష్ట్రంలో ఎన్నో అద్భుతాలు ఉన్న ఈ రంగాన్ని ఆదాయ మార్గంగా అన్వేశించే కార్యక్రమాన్ని చేస్తూ,

చారిత్రక, ఆధ్యాత్మిక, పురావస్తు, ఎకో హెల్త్ మరియు అన్ని రకాల పర్యటనలపై దృష్టిసారిస్తున్నాము. అంతేకాకుండా అడ్వంచర్, రిక్రియేషన్, అధ్యాత్మిక, వారసత్వ, సినీ, వెడ్డింగ్, నేచర్ మరియు వైల్డ్ లైఫ్, హెరిటేజ్ అండ్ కల్చర్ వంటి తదితర అంశాల ఆధారంగా మరిన్ని ప్రాంతాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నాము. టూరిజం అంటే టూరిజంలో కల్చర్ కూడా ఒక భాగము. కల్చర్ అంటే కేవలం ఆట, పాటలే కాదు అధ్యక్షా. కల్చర్ అంటే సంస్కృతి. సంస్కృతి అంటే జీవన విధానం. ఈ జీవన విధానం అన్ని రంగాలకు వర్తిస్తుంది. ఈరోజు కల్చర్ ధ్వంసమైనది కాబట్టే, ఈనాడు ఇక్కడ గొడవ చేస్తున్నారు . అర్థం పర్థం లేకుండా గొడవ చేస్తున్నారంటే ఆ కల్చర్ అనేది పోయింది కాబట్టే, ధ్వంసమైంది. మళ్లీ మనం దానిని పునరుద్ధరించుకునే కార్యక్రమం చేపట్టాము. ఇప్పటికైనా గౌరవ సభ్యులు అర్థం చేసుకొని సహకరించాలని కోరుకుంటున్నాను అధ్యక్షా.

3.30 సా. అదే విధంగా ప్రభుత్వం వ్యాపారం చేయదు. ప్రభుత్వానికి వ్యాపార ధోరణీ ఉండదు. అందుకే ఈనాడు కేవలం పబ్లిసిటీ అండ్ ఫెసిలిటీ మాత్రమే చేస్తుంది. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెంచడానికి పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌లు ఈనాడు ఉన్నటువంటి ఎన్నో నిరర్థక ఆస్తులు అన్నింటిని కూడా పిపిపి మోడల్ ద్వారా రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో ఉన్నటువంటి పర్యాటకులను రప్పించడమే కాకుండా, ఇన్వెస్టర్లను కూడా రప్పించే కార్యక్రమం చేసి సరిచేయడం జరుగుతుంది. అంతేకాకుండా, పర్యాటక శాఖకు ఎంతో విలువైనటువంటి స్థలాలున్నాయి. నేను చిన్న ఉదాహరణ చెప్తాను. గడిచిన పది సంవత్సరాల పరిపాలనలో మీ అందరికీ తెలిసిన పేరే తారమతి బారాదరి రోడ్డు ఉంది. వందల కోట్ల ఆస్తి, దానిపై వచ్చిన ఆదాయం కేవలం నెలకు దాదాపు రూ.5,6 లక్షలు. అదే ప్రైవేట్ రంగంలో వందలాది కోట్ల రూపాయలు సంపాదిస్తుంటే, వీరు పది సంవత్సరాల పాటు మొద్దు నిద్రపోయి పట్టించుకున్న పాపాన పోలేదు. వాటిని మనం సరిచేసి వందల, వేల కోట్లకు ఉన్న ఆస్తులన్నీ నిరర్థక ఆస్తులుగా పడి ఉన్నాయి. ఈరోజు వాటిని ప్రభుత్వం ఆదాయం పెంచే కార్యక్రమంగా చేసి, వాటికి ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే విధంగా కొన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాము. ఇతర రాష్ట్రాలు చేస్తున్న మాదిరిగా మనం కూడా చేస్తున్నాము.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం', ' రైతులకు బేడీలా.. సిగ్గు సిగు' అంటూ నినదిస్తూనే ఉన్నారు.)

అంతేకాకుండా ఈనాడు పర్యాటకులను పర్యాటక ప్రదేశానికి రప్పించేందుకు మౌలిక వసతులు కల్పించడం జరుగుతుంది. హరిత హోటల్స్‌ను జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునికతతోపాటు అదనపు సౌకర్యం కల్పించే విధంగా రూపొందిస్తున్నాము.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం', ' రైతులకు బేడీలా.. సిగ్గు సిగు' అంటూ వారి నినాదాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు.)

అధ్యక్షా, గడచిన పది సంవత్సరాల కాలంలో సుమారుగా 30, 40 హరిత హోటళ్ళు టోటల్‌గా డిఫంక్ట్ అయ్యాయి. వాటన్నింటిని కూడా సరిదిద్దే ఏర్పాట్లు చేస్తున్నాము. పర్యాటక రంగం అభివృద్ధికి ఉన్నటువంటి అవకాశాన్ని పరిశీలించడం, ఆదాయ మార్గాలను అన్వేషించే కార్యక్రమం చేస్తున్నాము.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'రైతులకు బేడీలు వేస్తారా.. సిగ్గు సిగు' అంటూ ఇంకనూ నినదిస్తూనే ఉన్నారు.)

ఈ మధ్య కాలంలో పర్యాటక రంగంలో ప్రాంతాల అభివృద్ధికి సుమారుగా రూ.100 కోట్లు పరిపాలనా అనుమతులు కూడా ఇవ్వడం జరిగింది. Special assistance for capital investments పథకంలో భాగంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి సపోర్ట్ తీసుకొని ఈనాడు రామప్ప సర్క్యూట్ ఒకటి, నల్లమల

సర్క్యూట్‌ను ఏర్పాటు చేసి మరో రూ.150 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఈనాడు నలుమూలల ఉన్న పర్యాటక ప్రాంతాలను వెడ్డింగ్ డెస్టినేషన్ కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా శ్రీశైలం, సోమశిల, నాగార్జునసాగర్‌లో 160 కిలోమీటర్లలో ఉన్నటువంటి నల్లమల అడవుల గుండా ప్రవహిస్తున్న కృష్ణా నది కావచ్చు, నాగార్జునసాగర్ కావచ్చు రకరకాల దట్టమైన అడవులు, ప్రాంతాలన్నింటిని కూడా మనం సరిచేయడం జరుగుతోంది.

نہیں چلے گا نہیں چلے گا، تاناشاہی نہیں چلے گا۔

అలాగే, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బౌద్ధ క్షేత్రంగా బాసిల్లుతున్న నాగార్జున కొండకు దక్షిణాసియా ఖండం నుండి ఈ పర్యాటక రంగానికి రప్పించే ప్రయత్నం చేయడంతోపాటు పెద్దఎత్తున తీర్చిదిద్దే కార్యక్రమం చేస్తున్నాము. ఈ రోజున నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ, టూరిజం ప్రమోషన్లలో భాగంగా అనేక వినూత్నమైన కార్యక్రమం చేస్తున్నాము. ఇందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రాంతాలను, చారిత్రక కట్టడాలను గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశానుసారం సుమారుగా లక్షమంది విద్యార్థుల్ని రాష్ట్రంలో ఉన్న వివిధ పర్యాటక ప్రాంతాలకు రప్పించి, ఒక అవగాహన కల్పించి వారిలో స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేస్తున్నాము.

అధ్యక్షా, టూరిజంతో పాటు రకరకాల జానపద కళలు చాలా ఉన్నాయి. ఇందులో భాగంగా ఈరోజున పెట్టుబడులను ఆకర్షించడం కోసం 2025-2030 టూరిజం పాలసీని తీసుకొస్తున్నావు ఇందులో బహుళార్ధక భాగస్వామ్యం ఉండి ఇన్‌పుట్‌లను పరిగిణనలోకి తీసుకొని టూరిజం శాఖ ముసాయిదా తెలంగాణ టూరిజం పాలసీని 2025-2030ని రూపొందించే కార్యక్రమం చేశాము. ఈ పాలసీకి విజన్, లక్ష్యాలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా పర్యాటక రంగం పెట్టుబడులను ఆకర్షించడానికి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ప్రపంచస్థాయి సర్వీస్ ద్వారా ఆధ్యాత్మిక, వారసత్వ, సాంస్కృతిక, అడ్వంచర్, పర్యావరణ టూరిజం యొక్క అనుకూలమైన కలయికను పోల్చడం ద్వారా భారతదేశం యొక్క అత్యంత ప్రాచీనమైన గమ్య స్థానంగా తెలంగాణను నిలపడమే ఈ 2025-2030 పాలసీ విజన్. అలాగే, రాబోయే 5 సంవత్సరాల కాలంలో కనీసం రూ.15వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే కార్యక్రమం చేస్తూ, పెట్టుబడులను తెప్పిస్తూ, రాబోయే సంవత్సరాల్లో 3 లక్షల మంది కోసం అదనపు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే ఏర్పాటు చేయడం జరుగుతోంది. దేశీయ అంతర్జాతీయ పర్యాటకుల తాకిడితో మొదటి 5 రాష్ట్రాల్లో తెలంగాణను ఒకటిగా నిలపడమే ఈ రాష్ట్ర ప్రగతి యొక్క ముఖ్య ఉద్దేశం. అలాగే డిజిటల్ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్, సోషల్ మీడియా ఉనికి, లిటరరీ డాక్యుమెంటేషన్ పరిరక్షణపై సమష్టి ద్వారా వీటన్నింటిని చేసే ఏర్పాటు చేస్తున్నాము.

(ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు 'ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం', 'రైతులకు బేడీలా.. సిగ్గు సిగ్గు' అంటూ నినదిస్తూనే ఉన్నారు.)

మౌలిక సదుపాయాల కోసం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాద్‌లో ఒక కీలకమైన ప్రాంతంగా పరిగణించి, దీని పరిసరాల్లో ఉండేటువంటి ఒకటి నుండి రెండు గంటల ప్రయాణ దూరంలో ఐకాన్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయబోతున్నాము. ట్రిపుల్ ఆర్ గుండా డ్రై పోర్టులను ఏర్పాటు చేసి, గ్రీన్ ఫీల్డ్ హైవే నుండి మచిలీపట్నం పేరుతో అనుసంధానం చేయడం ద్వారా భవన నిర్మాణ సామాగ్రి, షాపింగ్, వ్యాపార పర్యటన గాని, అభివృద్ధి చేయడానికి హబ్‌గా వీలు కల్పించే ఏర్పాటు చేస్తున్నాము. వెడ్డింగ్ షాపింగ్, గోల్డ్ షాప్స్, గృహస్తు షాపింగ్, అవుట్‌లెట్ మాల్స్, నిర్మాణ సామాగ్రి మాల్స్, ఫర్నిచర్ మాల్స్, వీటి కోసం ప్రత్యేకమైన మాల్స్ ట్రిపుల్ ఆర్ చుట్టు ప్రపంచస్థాయి షాపింగ్ అనుభవం కలిగే విధంగా చేస్తాము. పిపిపి విధానంపై మా భూ లభ్యత ఆధారంగా ఓఆర్ఆర్

ఎగ్జిట్ పాయింట్స్ గుండా మెగా రిటైల్ మాల్స్‌ను కూడా ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము. జట్టీలు గాని, లాంచ్‌లు గాని, వాటర్ స్పోర్ట్స్ గాని, ఈ విధంగా రకరకాల కార్యక్రమాలు చేస్తున్నాము. రాష్ట్రంలో ఉన్న వివిధ టూరిజం ప్లేసులు కావచ్చు, దేవాలయం వంటి వాటిల్లో కూడా లైట్ అండ్ మ్యూజిక్ షోలు, లైట్ అండ్ సౌండ్ షోలు, కల్చరల్ షోలు, రకరకాల కళలున్నాయి. వారికి కూడా ఉపాధి ఉండాలి. గత ప్రభుత్వం కేవలం 500 మందికి ఉద్యోగాలిచ్చి మిగతా వారిని గాలికి వదిలేశారు. రాష్ట్రంలో ఉన్న వివిధ కళలను, కళా రూపాలను, కళాకారులకు, రచయితలు వీరందరికీ కూడా టూరిస్ట్ ప్లేస్‌ని కల్చరల్ స్టేజ్ నిర్మాణం చేసి పార్టిసిపేట్ అయ్యే విధంగా చేస్తాము. పెద్ద ఎత్తున వాటర్ స్పోర్ట్స్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నాము. స్కైవాక్స్, దుబాయ్‌లో లండన్-ఐ కేవలం 150 మీటర్లు మాత్రమే ఉంది. మేము ప్రపోజ్ చేసేది 250 మీటర్ల కంటే ఎక్కువ. దుబాయ్ కంటె పెద్దది తెచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నాము. ఇంకా గౌరవ ముఖ్యమంత్రి గారు మూసీ రివర్ ఫ్రంట్ వంటి రకరకాల అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున అభివృద్ధి చేసే ఏర్పాటు చేస్తున్నాము. అంటే ఒక్క మాటలో చెప్పాలంటే, రాష్ట్రంలో పర్యాటకాన్ని అన్ని విధాలా పెద్ద ఎత్తున ప్రమోట్ చేసే కార్యక్రమం చేస్తున్నాము.

(ఈ సందర్భంగా బీజేపీ సభ్యులు మాట్లాడేందుకు అవకాశామివ్వాలని కోరగా, మంత్రి గారు మాట్లాడిన తరువాత ఇస్తానని గౌరవ స్పీకర్ గారు చెప్పడం జరిగింది.)

దీనిలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, వివిధ రకాల ఇండియాస్ మోస్ట్ ప్రిఫర్డ్ డెస్టినేషన్లు ఏర్పాటు చేసే విధంగా చూస్తున్నాము. దీనికోసం వివిధ రాష్ట్రాల నుండి పెట్టుబడులు తెప్పించడం కోసం పెద్ద ఎత్తున కార్యక్రమం చేస్తున్నాము. వారికి వివిధ రకాల ఇన్‌సెంటీవ్స్ ఇచ్చే విధంగా చేస్తున్నాము. ఐకానిక్ ప్రాజెక్టులని వివిధ రకాల గ్రేడింగ్ చేసి మెగా, మైనర్ ప్రాజెక్ట్ అని రకరకాల ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తూ, మొత్తంగా తెలంగాణ రాష్ట్రంలో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమం చేస్తూ, టూరిజంతోపాటు కల్చర్ కూడా ధ్వంసమైంది.

3.40 సా. ఇంతకు ముందు చెప్పినట్టు టూరిజంతోపాటు కల్చర్ కూడా ధ్వంసం అయింది. ఈ రోజు కల్చర్ అనేది జీవన విధానం. ఆ జీవన విధానాన్ని, మన కల్చర్‌ను పునరుద్ధరింప చేసే ఏర్పాటు చేస్తే ఈ రోజు చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. ఆ కల్చర్‌ను ధ్వంసం చేసిండు కాబట్టే ఇటువంటి అనవసరమైన కార్యక్రమం చేస్తూ ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చే కార్యక్రమాన్ని చేస్తున్నారు కాబట్టి, దయచేసి ఈ యొక్క టూరిజం ప్రమోషన్‌లో భాగంగా మీ అందరూ కూడా సహకరించాలని ఈ వేదిక ద్వారా మా మిత్రులకు విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో బీజేపి సభ్యులు 'ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి', 'సభలో సియం ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై హామీ ఏమైంది', ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఏమైంది? సియం మాటకు విలువేది అనే ప్లకార్డులను పట్టుకొని నిరసన వ్యక్తం చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ ఆది శ్రీనివాస్ (వేములవాడ):- అధ్యక్షా, పర్యాటక రంగంపై పర్యాటక శాఖామాత్యులు ఈ రోజు ఒక పాలసీ పైన అసెంబ్లీలో మాట్లాడినటువంటి తీరు బాగుంది. అసలు గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఏ రంగానికి కూడా పాలసీ తీసుకురాని సందర్భంలో టూరిజానికి పాలసీ తీసుకురావాలని ఆలోచన చేసిన ఈ ప్రభుత్వానికి సహకరించాల్సింది పోయి రైతు పైన మొసలి కన్నీరు కారుస్తునట్లు మాట్లాడుతున్న మాటలను..., ప్లకార్డులతో సభలోకి ప్రవేశించడం తప్పనే మాట అన్నాము. కానీ ఇది చూడండి అధ్యక్షా ఖమ్మంలో రైతులకు బేడీలు వేసిన సందర్భాన్ని ఒక సారి గుర్తు చేస్తున్నాను.

(ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు కొన్ని ప్లకార్డులను సభకు చూపించారు.)

ఇది తప్పేనేమో, మేము మొదటిసారి సభకు వచ్చాము. ఒకసారి ఇవి చూడండి అధ్యక్షా. ఆనాడు ఖమ్మం, అదే విధంగా పోడు భూముల కేసులో జైలుకు వెళ్ళిన మహిళలకు

సంబంధించిన అంశం కానీ..., ఈ రోజు ఒకటి చెప్పదలచుకున్నాను.

(ప్లకార్డులను పట్టుకొని బీఆర్ఎస్ పార్టీ సభ్యులు తమ నిరసన కొనసాగించారు.)

ఇది వారు లగచర్ల ఘటనకు సంబంధించి ఏదైతే తప్పు పడుతున్నారో.. ఆనాటి మీ ప్రభుత్వ హయాంలో ఇది చూడండని చెప్పి ఒక మాటను చెప్పడం కోసం ప్రయత్నం చేస్తూ, ఒక సారి దయచేసి గమనించాలి. ఈ రోజు రైతుల పైన ఎనలేని మొసలి కన్నీరు కారుస్తున్న బీఆర్ఎస్పార్టీని సూటిగా అడుగుతున్నాము. ఆనాడు రైతును రాజు చేయాలని చెప్పి ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉచిత కరెంట్ను ఇచ్చింది అధ్యక్షా. ఉచిత విద్యుత్తును మొదలు పెట్టిందే కాంగ్రెస్ పార్టీ. రైతులను రాజు చేయడానికి ప్రాజెక్టులను ప్రారంభం చేసింది కాంగ్రెస్ పార్టీనే. ఆనాడు ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి గారున్నారు. భట్టి విక్రమార్క గారు, శ్రీధర్ బాబు గారు వంటి సభలో ఉన్న మంత్రులందరూ కూడా ఈ కార్యక్రమంలో రైతును రాజు చేయడం కోసం రైతు పండించిన పంటకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షా. వీరు బీఆర్ఎస్ పార్టీ హయాంలో జైళ్ళలో మహిళలను కూడా పెట్టారు. వీళ్ళ హయాంలో ఎంతమందికి సంకెళ్ళు వేశారు, ఎంత మందిని జైలుకు పంపించారు అధ్యక్షా. ఈ రోజు నేను ఒకటి చెప్పదలచుకున్నాను. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కోత పెట్టి రైతుకు తీవ్రంగా నష్టం చేసిన బీఆర్ఎస్ పార్టీనా రైతుల గురించి మాట్లాడేది అధ్యక్షా.

('ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం' అని బీఆర్ఎస్ పార్టీ సభ్యులు నినదిస్తూ సభకు అంతరాయం కలిగించసాగరు)

40కిలోల సంచికి దాదాపు నాలుగు కిలోలు దోపిడి చేసి రైతులను నట్టేట ముంచిన వీళ్ళా రైతుల గురించి మాట్లాడేది అని అంటున్నాను. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైస్ మిల్లర్లతో కలిసిపోయి బీఆర్ఎస్పార్టీ ఎంత దోపిడి చేసిందనేది మనం చూశాము అధ్యక్షా. ఈ రోజు ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ సంవత్సరం రెండు మార్లు కొనడం జరిగింది. రైతులకు తప్పా తాలు పేరిట అదనంగా కొనుగోలు చేయకుండా చేసే కార్యక్రమాన్ని రైతు కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో చేస్తుంటే చూస్తూ ఓర్వలేక, గోడౌన్లలో జరిగిన ఘటన పెట్టుకొని నిన్న ఈ రోజు మీ ఛైర్ను బెదిరిస్తూ, మిమ్మల్ని అవమానించే విధంగా మాట్లాడుతూ ముందు ముందుకు వస్తున్నారు. అక్కడ సీనియర్ నాయకులు ఉన్నారు అధ్యక్షా. 20 Years industry అని చెప్పి చెప్పుకునే సీనియర్ నాయకులు కూడా ఈ విధంగా సభ నడవకుండా ఒకరిని ఎత్తుకుంటున్నారు, ఒక ఎమ్మెల్యే మరో ఎమ్మెల్యేను ఎత్తుకుంటూ, ఈ రోజు ఏదో పార్కుకు పోయినట్లు భావిస్తున్నారు. అసెంబ్లీకి వచ్చినట్లు భావించడం లేదు. ఏదో పార్కుకు పోయినట్లుగా అసెంబ్లీ నుంచి ఎప్పుడూ వెళ్ళిపోదామా అని ఆలోచనతో ఉన్నారు.

భారతీయ జనతా పార్టీ కూడా ఆరు గ్యారెంటీల గురించి ప్లకార్డులు పట్టుకున్నారు. ఆ రోజు జన్ధన్ ఖాతా తెరవండి, ప్రతి పేద వాడి ఖాతాలో 15లక్షల 30వేల రూపాయలు వేస్తామని అన్నారు. వేశారా అధ్యక్షా. భారతీయ జనతా పార్టీ కూడా ప్రజలను నట్టేట ముంచింది. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇచ్చారా అధ్యక్షా. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలంటే ఇంచుమించు 20 కోట్ల ఉద్యోగాలు కావాలి. ఈ రోజు దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేసిన దాన్ని కూడా చూశారా అధ్యక్షా. ఈ రోజు మా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు చక్కటి పాలసీని తీసుకొచ్చారు.

نہیں چلے گا نہیں چلے گا، تانا شاہی نہیں چلے گا۔

ఈ రోజు మీరందరూ కూడా బలపరిచే ...,

అధ్యక్షా, పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఏ పథకానికి కూడా స్కీమ్ లేదు. గల్ఫ్లో చనిపోయిన వారికి 5లక్షల రూపాయలు ఇచ్చే పాలసీని తీసుకొచ్చాము. అంతకు ముందు కాంగ్రెస్ పాలనలో గల్ఫ్లో మరణిస్తే లక్ష

రూపాయలు ఇచ్చాము. ఇప్పుడు 5లక్షలు ఇచ్చే ఒక పాలసీని కూడా తీసుకొచ్చాము. అసలు బీఆర్ఎస్ పాలనలో ఏ పథకానికి పాలసీ లేదు. ఒక్కొక్క పథకానికి పాలసీ తీసుకొచ్చే కార్యక్రమాన్ని మేము చేస్తుంటే మద్ధతూ ఇవ్వవలసింది పోయి ..., ఈ రోజు చక్కటి భారత వ్యాయామ విద్య, మరియు క్రీడా విద్యకు సంబంధించిన బిల్లు పెట్టడం జరిగింది. నేను ఈ సందర్భంగా ఒకమాట చెప్పిన తరువాత ముందుకు పోతా అధ్యక్షా.

అధ్యక్షా, మా ప్రభుత్వమేమో ఒక వైపు స్పోర్ట్స్ యూనివర్శిటి తీసుకురావాలని చూస్తోంది. ఒక వైపు గంజాయి రహిత రాష్ట్రంగా మార్చాలని చూస్తోంది. ఒక వైపు స్కిల్స్ యూనివర్శిటి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాము. బీఆర్ఎస్ పార్టీ విద్వేషపు వాట్సప్ యూనివర్శిటీని తెరిచి, విద్వేషపు వాట్సప్ యూనివర్సిటీ ద్వారా ప్రజలందరిని తప్పు దోవ పట్టిస్తున్న సందర్భం ఇది అధ్యక్షా.

نہیں چلے گا نہیں چلے گا، تاناشاہی نہیں چلے گا۔

ఈ రోజు మీరు చేసే ప్రతి పనిని వుందుకు తీసుకుపోకుండా చేస్తున్న వీరికి ప్రజలే తగిన బుద్ధి చెప్పినప్పటికీ ఇంకా మారని సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. అసలు ఈ రాష్ట్రంలో 2004వ సంవత్సరం నుండి టూరిజం మీద పాలసీనే లేదు. ఈ రోజు జూపల్లి కృష్ణారావు గారు 2025-30వ సంవత్సరానికి తెలంగాణ టూరిజం పాలసీ ఆవశ్యకత పైన ఒక కార్యక్రమాన్ని రూపొందించి ఈ సభ ద్వారా ప్రజలకు చెప్పడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాబోయే రోజుల్లో టూరిజం ద్వారా దేశ విదేశాల నుంచి భారత దేశానికి వచ్చిన పర్యాటకులు ప్రతి ఒక్కరు తెలంగాణకు వచ్చే విధంగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని తొమ్మిది ప్రాంతాల్లో ఉన్నటువంటి వాటిని అభివృద్ధి చేయాలని చూస్తున్నాము. వికారాబాద్, సోమశిల, రామప్ప, కాళేశ్వరం, నాగార్జునసాగర్, భద్రాచలం, వరంగల్, చార్మినార్‌లతో పాటు మూసీని కూడా అభివృద్ధి చేయాలని తీసుకునే కార్యక్రమంతో పాటు నేను కొన్ని సూచనలు కూడా ఈ సందర్భంగా చేస్తున్నాను.

అధ్యక్షా, వేములవాడ రాజన్న ఆలయం హైదరాబాద్ మరియు శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కూడా 150 కిమిలు ఉంది. ఈ రోజు వేములవాడను కూడా పర్యాటకంగా చేసే చక్కని అవకాశాలున్నాయి కాబట్టి, మా దగ్గర మిడ్‌మానేర్ డ్యామ్, లోయర్ మానేర్ డ్యామ్ కరీంనగర్‌లో ఉన్న సందర్భంలో సీ-ప్లేన్‌లను కూడా మనం చేసే అవకాశం ఉంది అధ్యక్షా. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ నుంచి శ్రీశైలం వరకు సీ-ప్లేన్‌లకు అవకాశమిచ్చి పర్యటక రంగం ముందుకు పోవడానికి అవకాశమిస్తున్నారు. ఇక్కడ కూడా మా వేములవాడ రాజన్న ఆలయానికి పోటెత్తుతున్న భక్తులకు సీ-ప్లేన్ ద్వారా మిడ్ మానేర్ డ్యామ్ గానీ, లోయర్ మానేర్ డ్యామ్ గానీ, దిగడానికి అవకాశమున్న ఎమ్.ఎమ్.డి.లో సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో సీ-ప్లేన్‌ల సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లైతే చక్కటి అవకాశాలు ఉంటాయి. దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి కూడా రాజన్నను దర్శించుకునే అవకాశం ఉంటుంది. మిడ్ మానేర్ డ్యామ్‌లో బోటింగ్‌కు కూడా ఒక అవకాశం ఉంది. బోటింగ్ సౌకర్యం పెంచుకోవడానికి వీలున్నదని ఈ సందర్భంగా మీ అందరికీ గుర్తు చేస్తున్నాను. ఈ రోజు హెలిప్యాడ్‌లను కూడా విస్తృత పరచాలని టూరిజం శాఖ చూస్తుంది. వేములవాడ ఆలయం చుట్టూ హెలిప్యాడ్‌లు ఉన్నాయి అధ్యక్షా. ఇప్పటికీ మహా శివరాత్రి సందర్భంగా భక్తుల రాకపోకలకు అవకాశమిస్తున్నారు. నిరంతరం ప్రతి నిత్యం కూడా ఒక హెలిప్యాడ్ సౌకర్యం కల్పిస్తే వేములవాడలో టూరిజం పెరగడానికి అవకాశముంటుంది. హరిత హోటల్‌ను కూడా పెంపొందించే అవకాశముంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నాంపల్లిలో మాదిరిగా రోప్‌వేను కూడా గత ప్రభుత్వం వేస్తానని అన్నది కానీ వేయలేదు. గత ప్రభుత్వం ఏటా వంద కోట్లు కూడా గుళ్ళకు ఇవ్వని సందర్భం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మా ఏడుగురు గౌరవ మంత్రులు మా దేవాదాయ మంత్రితో సహా గత నెల 20వ తేదీనే ఇంచుమించు 120 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముందుకు పోతున్నాము. ఈ టూరిజంకు వేములవాడను ఒక హబ్‌గా చేసుకొని

సీ-ప్లేన్‌లను తీసుకొచ్చే కార్యక్రమం కానీ, బోటింగ్ సౌకర్యం గానీ తీసుకొచ్చి మన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోవాలని, తెలంగాణ టూరిజానికి అన్ని సౌకర్యాల కల్పనను పెంపొందించడానికి ప్రభుత్వం తీసుకొచ్చే ఈ కార్యక్రమాలు బాగున్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

3.50 సా. **శ్రీ జూపల్లి కృష్ణారావు**:- అధ్యక్షా, నేను ఈసభకు సవినయంగా రెండు చేతులు జోడించి నమస్కరిస్తున్నాను. ముఖ్యంగా గౌరవ ప్రతిపక్ష సభ్యులైన బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులకు, మరియు బీజేపి శాసనసభ్యులకు నాకోసమో, కాంగ్రేస్‌పార్టీ కోసమో, ఇంకెవరికోసమో కాదు, వందలాది మంది బిడ్డలు, అమరవీరులు త్యాగాల వల్ల ప్రాణాలర్పించారు. వారి ఆశ, ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత యువకులందరికీ కూడా ఉద్యోగ అవకాశాలు పెరగాలనే సంకల్పంతో, ప్రజల సమస్యలు తీరాలనే గొప్ప సంకల్పంతో వారు ప్రాణ త్యాగాలు చేశారు. అందుకే ఈ రోజు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటుగా, ధ్వంసమైనటువంటి సంస్కృతిని పునరుద్ధరించే కార్యక్రమం చేసి రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించే విధంగా ఆలోచన చేస్తున్నాము. కనుక దయచేసి ఈ అంశాన్ని ఆమోదించవలసిందిగా మీ ద్వారా గౌరవ సభ్యులందరినీ సవినయంగా ప్రార్థిస్తున్నాను.

(బీఆర్ఎస్ పార్టీ మరియు బీజేపి సభ్యుల నుండి అంతరాయం)

MR.SPEAKER:- Short Discussion on Telangana Tourism policy is completed.

Now, the House is adjourned to meet again tomorrow at 10-00 A.M. i.e. on Wednesday, the 18th December, 2024.

(Then, the House adjourned at 3-51 P.M. to meet again at 10-00 A.M. on Wednesday, the 18th December, 2024)

* * *

" Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."